Pubilshed from Tirupathi
PRGI NO : APTEL/25/A2316

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com




తిరుపతి TIRUPATHI | సంపుటి : 01 Vol.No : 01 | సంచిక : 183 Issue No : 183 | మంగళవారం Tuesday | మార్చి 17, 2026 17 MARCH 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 12 Pages 12 | వెల : 3 రూ Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana

- మీరేనా ప్రజాప్రతినిధులు అంటే...!
- సిగ్గు పడాల్సింది ప్రజాలా..
- లేక ప్రజా స్వామ్యమే సిగ్గుపడాలా..
- ఇంత చెండాలం చేస్తూ చట్టసభల్లో ఉంటారా..
- తప్పు మీది కాదు...ప్రజలది
- చేసేది తప్పుడు పనులు చెప్పేది శ్రీరంగ నీతులా..
- మత్తెక్కి కొట్టుకుని కాల్పులు చేస్తారా..
- మిమ్మల్ని చూసి భరత మాత సిగ్గు పడుతోంది..
- మీ బరితెగింపుకు అధికారం అండగా ఉంటుంది గా..
- ముఖ్యమంత్రి గారు ఇదేనా వారు మీకిచ్చే గౌరవం..
- ఉప ముఖ్యమంత్రి గారు వీరినేమి చేస్తారు..
- చదువుకున్న ఆజ్ఞానులకు శిక్ష వేస్తారా..
- పరాయి రాష్ట్రం కాబట్టి పోనీలేనని వదిలేస్తారా..
- గాంజా,మత్తుమందుపై ఏ పాదం మోపుతారు..
- అన్ని చట్టాలు పెడవాడికేనా
- బలిసినోడికి అన్ని రంగాలు బానిసలు అవ్వాల్సిందేనా..
- కూటమి పార్టీకి ఏమి కాలమొచ్చేనో కదా..
- చంద్రన్న చూడన్నా ఈ పాడు పనులను..
- లోకేషన్న వీరి లోకమే వేరన్నా..
- ఇది కదా మన ప్రజాస్వామ్యమంటే..
- ఏలూరు ఎంపీ గారు ఏమిటండి ఇది..



# తూ..మీ బ్రతుకులు చెడ..?

2 పేజీలో..

(రామమోహన్ రెడ్డి)

ఈ దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన పిదప రాజకీయాలు, అధికారులు,వ్యవస్థల తీరుతో విసిగి వేసారిపోయిన ప్రజలు ఒక నాటి ఆంగ్లేయుల పాలనను గుర్తు తెచ్చుకుంటారని ఈ భారతావని కి ఆంగ్లేయుల నుండి విముక్తి కలగముందే రాజాజీగా పేరొంది స్వాతంత్ర్య సమరయోధుడు, రాజకీయవేత్త. స్వతంత్ర భారతదేశపు మొదటి, చివరి గవర్నర్ జనరల్, సంయుక్త మద్రాసు రాష్ట్ర ముఖ్యమంత్రిగా 1937లో పనిచేసి భారతదేశపు అత్యున్నత పౌర పురస్కారమైన భారతరత్నను పొందిన తొలివ్యక్తులలో ఒకరైన చక్రవర్తుల రాజగోపాలాచారి చెప్పిన మాటలు నేడు నిజమవుతాయేమోనన్న పరిస్థితి వస్తుందన్న భయం ఈ రాష్ట్ర ప్రజల్లో ఒకింత కలుగుతోందన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అందుకు గల కారణాలు లేక పోలేదు. నేటి మన రాజకీయ నాయకుల తీరు తెన్నులు చూస్తుంటే ఔను నిజము కదా అన్న భావన వ్యక్తం చేస్తున్నారు మేధావులు.



## గ్యాస్ సంక్షోభాన్ని అరికట్టడానికి ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకోవడం లేదు

**కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే**

న్యూఢిల్లీ : దేశంలో నెలకొన్న గ్యాస్ కొరతపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లి కార్జున ఖర్గే సోమవారం ఆందోళన వ్యక్తం చేశారు. గ్యాస్ కొరత వల్ల ప్రజలు వంట గ్యాస్ కోసం బ్లాక్ మార్కెట్‌లో బుక్ చేసుకుం టున్నారు. ఇలా బ్లాక్ మార్కెటింగ్‌లో బుక్ చేసుకోవడాన్ని, గ్యాస్ సంక్షోభాన్ని అరికట్టడానికి కేంద్ర ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకోవడం లేదని రాజ్యసభలో ఖర్గే తీవ్రంగా ఆరోపించారు. ఖర్గే వ్యాఖ్యలపై బిజెపి నేత జెపి నడ్డా స్పందించారు. సంక్షోభ సమయంలో ప్రతిపక్షం ప్రభుత్వానికి మద్దతుగా నిలబడటానికి బదులుగా దేశంలో అరాచకం సృష్టించడానికి ప్రయత్నిస్తోందని మండిపడ్డారు. కాగా, నేడు రాజ్యసభలో జీరో అవర్‌లో రాజ్యసభ ప్రతిపక్షనేత మల్లికార్జున ఖర్గే గ్యాస్ సంక్షోభం అంశంపై లేవనెత్తారు.




ప్రజాభూమి ప్రతినిధి, కాకినాడ : కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలో 17 రోజులుగా పెద్దపులి సంచారం అక్కడి ప్రజలను భయాందోళనకు గురిచేస్తోంది. పులిని పట్టుకునేందుకు అటవీశాఖ ప్రత్యేక బృందాల ప్రయత్నాలు కొనసాగుతున్నా ఇప్పటివరకు ఫలితం లేదు.

- మిగతా 2లో..

## రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధితోనే అమరజీవికి నిజమైన నివాళి

### శ్రీరాములు త్యాగాన్ని నిరంతరం గుర్తుంచుకునేలా స్టాట్యూ ఆఫ్ శాక్రిఫైస్

- శ్రీరాములు త్యాగంతో రాష్ట్రం..రైతుల త్యాగంతో రాజధాని
- వైశ్యులను వేర్వేరు పేర్లతో కాకుండా..ఆర్యవైశ్యులుగా పరిగణించేలా జీవో తెస్తాం
- ఇబ్బందుల్లేకుండా వ్యాపారాలు చేసుకునేలా ఆర్యవైశ్యులకు సహకరిస్తున్నాం
- పొట్టి శ్రీరాములు భారీ కాంస్య విగ్రహావిష్కరణ సభలో ముఖ్యమంత్రి
- అమరావతిలో తొలి భారీ శిల్పంగా అమరజీవి విగ్రహం
- రికార్డు స్థాయిలో పొట్టి శ్రీరాములు మెమోరియల్ పార్క్ మొదటి దశ పనులు



ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి:

రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకోగలిగినప్పుడే అమరజీవి పొట్టి శ్రీరాములుకు నిజమైన నివాళి అర్పించినట్టు అవుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. పొట్టి శ్రీరాములు స్ఫూర్తిని నిరంతరం గుర్తుపెట్టుకుని రాష్ట్రాభి వృద్ధి కోసం పని చేయాలని సూచించారు. దీనికి అనుగుణంగానే అమరావతిలో 58 అడు గుల పొట్టి శ్రీరాములు భారీ కాంస్య విగ్రహం ఏర్పాటైందని.. అమరజీవి త్యాగానికి గుర్తుగా ఆయన విగ్రహానికి స్టాట్యూ ఆఫ్ శాక్రిఫైస్ పేరు సముచితమని సీఎం అభిప్రాయపడ్డారు.

వివరాలు 2లో..



## అంతరాయం లేకుండా ప్రజలకు గ్యాస్ సరఫరా

### గ్యాస్ సిలిండర్లను బ్లాక్ మార్కెట్టుకు తరలిస్తే కఠిన చర్యలు

- ఇండక్షన్ స్టవ్స్ వంటి ప్రత్యామ్నాయాలను అన్వేషించండి
- ఆస్పత్రులు, స్కూళ్లు, దేవాలయాలకు ఇబ్బంది ఉండకూడదు
- గ్యాస్ నిల్వలు, సరఫరాపై ఆర్టీజీఎస్ నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి : గృహ వినియోగానికి సంబంధించిన వంట గ్యాస్ సిలిండర్ల సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ఆస్పత్రులు, స్కూళ్లు, దేవాలయాలకు ఇబ్బంది రాకుండా నిరంతర సరఫరా ఉండాలని సీఎం సూచించారు. సోమవారం ఆర్టీజీఎస్ నుంచి రాష్ట్రంలోని ఎల్పీజీ నిల్వలు, బుకింగ్, సరఫరా వంటి అంశాలపై సీఎం చంద్రబాబు సమీక్షించారు. ఈ సమావేశానికి ఓఎన్జీసీతోపాటు భారత్ పెట్రోలియం, హిందుస్తాన్ పెట్రోలియం, ఇండియన్ ఆయిల్ సహా గ్యాస్ సరఫరా కంపెనీల ప్రతినిధులు హాజరయ్యారు.

2 పేజీలో..

## వైఎస్సార్‌సీపీని గ్రామ స్థాయి నుంచి మరింత బలోపేతం చేయాలి



**పరిశీలకుల సమావేశంలో సజ్జల రామకృష్ణారెడ్డి**

ప్రజాభూమి ప్రతినిధి,తాడేపల్లి : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి అధ్యక్షతన అసెంబ్లీ నియోజకవర్గ పరిశీలకుల కీలక సమావేశం జరిగింది. పార్టీని సంస్థాగతంగా గ్రాస్ రూట్ లెవల్ నుంచి మరింత బలోపేతం చేయడం, భవిష్యత్ ఎన్నికలకు సిద్ధం కావడం వంటి అంశాలపై ఈ సమావేశంలో విస్తృతంగా చర్చించారు.

2 పేజీలో..

ఈ సమావేశంలో ప్రసంగించిన ఆయన... వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 15 సంవత్సరాల విజయవంతమైన ప్రయాణాన్ని పూర్తి చేసుకుని 16వ ఆవిర్భావ దినోత్సవంలోకి అడుగుపెట్టిందని పేర్కొన్నారు. పార్టీ ప్రారంభం నుంచి ప్రజలతో కలిసి, ప్రజల కొరకే పనిచేస్తూ విలువలు మరియు విశ్వసనీయతను కాపాడుకుంటూ ముందుకు సాగిందన్నారు.

## ప్రతి నియోజకవర్గంలోనూ డిఎంకె విజయం సాధించాలి



**తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె స్టాలిన్**

చెన్నై : అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన ప్రతి నియోజకవర్గంలోనూ డిఎంకె విజయం సాధించాలని, ఆవిధంగా కష్టపడాలని డిఎంకె అధ్యక్షులు, ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎం.కె స్టాలిన్ పార్టీ నేతలకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సోమవారం చెన్నైలో పార్టీ ప్రధాన కార్యాలయంలో పార్టీ జిల్లా కార్యదర్శులతో జరిగిన సమావేశంలో స్టాలిన్ మాట్లాడుతూ.. 'నిన్ననే ఎన్నికల తేదీని ప్రకటించారు. ఏప్రిల్ 23కి కేవలం 39 రోజులు మాత్రమే మిగిలి ఉన్నాయి. మన పార్టీ ఎన్నికల పనికి సిద్ధమైంది.

2 లో

ప్రజాభూమి



# తూ మీ బ్రతుకులు చెడ...?

మొదటి పేజీ తరువాయి

ప్రజాప్రతినిధులు అంటే ప్రజలచేత ఎన్నుకోబడి, చట్టసభలలో ప్రజల తరపున ప్రాతినిధ్యం వహించేవారు. వీరు ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజల ఆకాంక్షలను, సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళుతూ, చట్టాల రూపకల్పనలో కీలక పాత్ర పోషిస్తారు. మరి నేటి ప్రజాప్రతినిధులు ఎవరి ఆకాంక్షలు నేర వేర్చుతున్నారు.ప్రజల ఆకాక్షిం చి ప్రవేటు పామ్ హౌస్ లో ప్రజాస్వామ్య వ్యవస్థ విఘాతం కలిగించే బరితెగింపు పనుల్లో పాల్గొన్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

"కామాతురాణాం న భయం న లజ్జా" అనేది ఒక ప్రసిద్ధ సంస్కృత శ్లోకం.దీని అర్థం కామంతో లేదా తీవ్రమైన కోరికతో కళ్ళు మూసుకుపోయిన వారికి భయం, సిగ్గు, నియమాలు లేదా పరిణామాలు ఉండవు. అంటే కోరికల ఆవేశంలో మనిషి విచక్షణ కోల్పోతాడు, మంచి చెడులను ఆలోచించడు అని దీని తాత్పర్యం.

ఇక్కడ జరిగింది కూడా అదే చెప్పాల్సి వస్తోంది.ఇంతకీ ఏవరు ఈ పాడు పనుల్లో పాలుపంచుకున్న ప్రజాప్రతినిధులు వీరి అక్కడ వెలగ బెట్టిన నీచాతి నీచమైన, నికృష్ట మైన పనులు ఏమిటీ అన్న వివరాల్లోకి వెళితే... ఉభయ తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా సంచలనం సృష్టించిన మొయినాబాద్ ఫామ్‌హౌస్ డ్రగ్స్ పార్టీ కేసులో పోలీసులు విచారణలో సంచలన విషయాలూ వెల్లడయ్యాయి.. ఈ కేసులో ఏలూరు టీడీపీ ఎంపీ పుట్టా మహేష్ కుమార్ యాదవ్‌కు డ్రగ్స్ పాజిటివ్ అని తేలడం రాజకీయ వర్గాల్లో పెను దుమారం రేపుతోంది. మొదట జరిగిన పరీక్షల నుంచి తప్పించుకునేందుకు ప్రయత్నించినప్పటికీ, శాస్త్రీయ పరీక్షల్లో ఆయన డ్రగ్స్ తీసుకున్నట్లు నిర్ధారణ అయింది. పోలీసుల కథనం ప్రకారం.. పార్టీలో పట్టుబడిన అందరికీ మొదట యూరిన్ టెస్టులు నిర్వహించారు. ఆ సమయంలో ఎంపీ పుట్టా మహేష్ కుమార్ యూరిన్ రిపోర్టులో 'నెగిటివ్' అని వచ్చింది. అయితే, అధికారులకు ఆయన ప్రవర్తనపై అనుమానం రావడంతో లోతుగా పరిశీలించగా విస్తుపోయే విషయం బయటపడింది. టెస్ట్ కోసం ఇచ్చిన యూరిన్ శాంపిల్స్‌లో ఆయన నీళ్లు కలిపినట్లు అధికారులు గుర్తించారు. తద్వారా ఫలితాన్ని తారుమారు చేసేందుకు ప్రయత్నించినట్లు స్పష్టమైంది. ఒక ప్రజాప్రతినిధిగా ఉంటూ డ్రగ్స్ కు అలవాటు పడితే ఇక నియోజకవర్గ ప్రజలకు ఏం నీతులు చెబుతారన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. పుట్టా మహేష్ కుమార్ యాదవ్ ది రాజకీయ కుటుంబ నేపథ్యం ఉంది. ఏలూరు పార్లమెంటు సభ్యుడిగా ఉన్నారు.యువకుడు. ఎంతో వయసు ఉంది. అలాగే మరెన్నో పదవులు ఆయన దక్కించుకోవాల్సి ఉంది. ఆయన తండ్రి పుట్టా సుధాకర్ యాదవ్ ప్రస్తుతం టీడీపీ మైదుకూరు ఎమ్మెల్యేగా ఉన్నారు. మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు అల్లుడు పుట్టా మహేష్ కుమార్ యాదవ్.

ఓ వైపు ప్రభుత్వాలు డ్రగ్స్ వ్యతిరేక పోరాటాలు చేస్తుంటే.. ప్రజా ప్రతినిధులే డ్రగ్స్ తీసుకోవటం పట్ల కూటమి ప్రభుత్వం పై ప్రజలు పెదవి విరుస్తున్నారు. మాదక ద్రవ్యాలు అనగా మానవ శరీరానికి మిక్కిలి హాని కలిగించే కొన్ని పదార్థాలు. వీటిని ప్రపంచమంతా డ్రగ్స్ అని వ్యవహరిస్తారు. మాదక ద్రవ్యాల వాడకం ఒక ప్రమాదమైన వ్యసనము . ఈనాటి యువతరాన్ని దారి మళ్ళించి చెడు మార్గాల్లో నడిపిస్తున్న దురలవాట్లలో మాదక ద్రవ్యాల వినియోగం తీవ్రమైనది. ధూమపానం, మద్యపానం వంటి వ్యసనాల కన్నా తీవ్రమైన ప్రభావం చూపిస్తాయి.వీటికి అలవాటు పడిన విద్యార్థులు, యువకులు చదువులు వదిలి సర్వస్వం కోల్పోయి నిర్భాగ్యులౌతున్నారు. ఒకసారి దీనికి బానిసలైన తర్వాత దాని సంపాదించడానికి ఎంతటి అకృత్యాలు, నేరాలు చేయడానికి వెనుకాడరన్న సంఘటనలు లేకపోలేదు.

### పార్టీ కార్యక్రమాలకు దూరంగా పెట్టండి..

▸▸ సీఎం చంద్రబాబు

**ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ పై వచ్చిన ఆరోపణలను తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు సీరియస్ గా తీసుకున్నారు. పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండాలని ఎంపీ మహేష్ కు పార్టీ అధిష్టానం ఆదేశించింది.ఘటనపై ఎంపీ పుట్టా మహేష్ ను వివరణ కోరుతూ నోటీసులు ఇవ్వమని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ కు సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీచేశారు.ఎంపీ పుట్టా మహేష్ డ్రగ్స్ కేసులో పట్టుబడిన అంశంపై నివేదిక ఇవ్వాలని పల్లాకు సిఎం చంద్రబాబు ఆదేశించారు. డ్రగ్స్ వంటి ఘటనల్లో ఎవరు ఉన్నా ఉపేక్షించేది లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.వ్యక్తులు, నేతల తప్పులకు పార్టీ నష్టపోయే పరిస్థితి రానివ్వనన్న సీఎం చంద్రబాబు గట్టిగా హెచ్చరికలు చేశారు.**

## షోకాజ్ నోటీసు

**శ్రీ పుట్టా మహేష్ గారు**
**గౌరవ ఎంపీ, ఏలూరు**



**మీరు డ్రగ్స్ వాడినట్లు మీడియాలో విస్తృతంగా ప్రచారంలోకి రావడం పార్టీ అధిష్టానం దృష్టికి వచ్చింది. ఈ పరిణామాలు పార్టీ ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా ఉన్నాయని గమనించబడింది.ఈ నేపథ్యంలో, ఈ వ్యవహారంపై పూర్తి వివరణను తక్షణం అందించాలని తెలుగుదేశం పార్టీ అధిష్టానం నిర్ణయించింది. ఈ అంశంపై సమగ్ర నివేదిక అందించే వరకు పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండాలని మీకు సూచించబడుతోంది.మీపై వచ్చిన ఆరోపణలపై 48 గంటల్లోపు మీ లిఖితపూర్వక వివరణను పార్టీ రాష్ట్ర అధ్యక్షునికి అందజేయవలసిందిగా కోరడమైనది. గడువులోపు తగిన వివరణ అందించని పక్షంలో పార్టీ నియమావళి ప్రకారం తగిన చర్యలు తీసుకునే పరిస్థితి ఏర్పడవచ్చని తెలియజేయడమైనది.**

**(పల్లా శ్రీనివాస్ రావు)**
**రాష్ట్ర అధ్యక్షుడు, తెలుగుదేశం పార్టీ**

ఇలాంటి భయంకరమైన ,సమాజ హితము కానీ మత్తు పదార్థాలను మన ప్రజాప్రతినిధులు సేవిస్తూ ఏ సంఘం లో పెద్ద మసనుషులుగా చెలామణి అవుతుంటే అలాంటి మత్తుకు బానిసై బ్రతుకు ఛిద్రమవుతున్న కోట్లాది కుటుంబాలకు ఆదర్శంగా ఇలాంటి పనికిమాలిన రాజకీయ నాయకులు అండగా ఉంటారని ఉపన్యాసాలు ఇస్తూ ఇప్పిస్తుంటే సభ్య సమాజం సిగ్గుతో తలదించుకోవాలా అన్న ప్రశ్న ఉత్పన్నమవుతోంది.

మరి నవ్యాంధ్రప్రదేశ్ లో నల్లమందు గాంజా ఇతర మత్తుపదార్థాలు లేని నూతన విధానాలను అవలంభిస్తామని చెప్పుకుంటున్న ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ,హోమ్ మంత్రి ఉన్నతాధికారులు ఇలాంటి వారిని ప్రజాప్రతినిధులన్న పెద్ద పెద్ద పదవుల్లో కూర్చోబెడితే భారత దేశ ప్రజాస్వామ్య వ్యవస్థ గొప్పతనమునకే బీటలు పడ్డాయన్నా అపవాదు మూటగట్టుకోక తప్పదన్న ఆవేదన సగటు మనిషి నుండి వ్యక్తమవుతోంది. ఇక ఇలాంటి నేతలపై బావి ముఖ్యమంత్రి లోకేషన్న ఎలాంటి నిర్ణయం తీసుకొంటారో వేచి చూడాల్సిందే.

## గ్యాస్ సంక్షోభాన్ని అరికట్టడానికి ప్రభుత్వం ముందస్తు చర్యలు


# తీసుకోవడం లేదు

పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఘర్షణల నేపథ్యంలో దేశవ్యాప్తంగా ఎల్‌పిజి గ్యాస్ సంక్షోభం నెలకొంది. ఇది పేద, సామాన్య, మధ్యతరగతి గృహాలను, రెస్టారెంట్లు, హోటల్స్, వాణిజ్య వినియోగదారులను తీవ్రంగా ప్రభావితం చేస్తోంది. పశ్చిమాసియాలో ఘర్షణ తీవ్రమైనప్పుడు ప్రభుత్వం భారత పౌరులకు ఒక సలహా జారీ చేసింది. అప్పటి నుండి ఇంధన సరఫరాపై ప్రభావం పడుతుందని ప్రభుత్వానికి కూడా తెలుసు. అయినప్పటికీ కేంద్రం ఎటువంటి సన్నాహాలు చేయలేదు. దీని ఫలితంగా దేశవ్యాప్తంగా అనేక రంగాలు సమస్యల్ని ఎదుర్కొంటున్నాయి. ఈ సంక్షోభం ప్రభుత్వ నిర్వహణను, లోపభూయిష్ట విదేశాంగ విధానాన్ని బయటపెట్టిందని ఖర్గే తీవ్రంగా ఆరోపించారు. గ్యాస్ సంక్షోభం వల్ల బ్లాక్ మార్కెట్‌లో ఒక్కో ఎల్‌పిజి గ్యాస్ సిలిండర్ రూ. 5 వేల వరకు అమ్ముడవుతుందని ఖర్గే మండిపడ్డారు. ప్రభుత్వం వెంటనే ఈ అంశంపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ప్రజలకు, చిన్న వ్యాపారుస్తులందరికీ సిలిండర్లు అందుబాటు ధరలకు అందుబాటులో ఉండేలా చూడాలని ఆయన అన్నారు.

గ్యాస్ కొరత ఉందని వస్తున్న పుకార్లను నమ్మొద్దని, దేశంలో ఎల్‌పిజి కొరత లేదని లోక్‌సభలో కేంద్ర పెట్రోలియం మంత్రి వ్యాఖ్యానించారు. అయితే వాస్తవాలు వాటికి భిన్నంగా ఉన్నాయని ఖర్గే అన్నారు. అయితే ఖర్గే వ్యాఖ్యలపై జెపి నడ్డా స్పందించారు. సంక్షోభ సమయలో ప్రతిపక్షం, అందునా కాంగ్రెస్ పార్టీ ఈ అంశంపై రాజకీయాలు చేయడం విచారకరమని నడ్డా అన్నారు. వారు శాంతియుత ప్రజలను రెచ్చగొడుతున్నారు. సంక్షోభ పరిస్థితుల్లో దేశంతో నిలబడటానికి బదులుగా, అరాచకం సృష్టించడానికి ప్రయత్నిస్తున్నారని నడ్డా తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

## ప్రత్తిపాడులో 17 రోజులుగా

# పెద్దపులి సంచారం



గత (ఆదివారం) రాత్రి శంఖవరం మండలం మండపం వద్ద పోలం బూరయ్య అనే రైతు గేదె దూడపై పులి దాడి చేసింది. ప్రస్తుతం శంఖవరం మండలం, జి.కొత్తపల్లి సమీపంలో పెద్దపులి, ప్రత్తిపాడు లేదా రౌతులపూడి మండలాల వైపు పులి ప్రయాణించే అవకాశముందని, మూడు మండలాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అటవీశాఖ హెచ్చరికలు జారీ చేసింది.

## ప్రతి నియోజకవర్గంలోనూ డిఎంకె

# విజయం సాధించాలి

సంక్రాంతికి అన్ని కుటుంబాలకు రూ. 3 అందించడం, 1.31 కోట్ల కుటుంబాలకు మహిళా హక్కుల సహాయంగా రూ. 5 వేలు మంజూరు చేయడం, సీనియర్ సిటిజన్లు, వికలాంగులు సహ దాదాపు 40 లక్షల మందికి రూ. 2,000 ప్రత్యేక ఆర్థిక సహాయం అందించడం వంటి మన సంక్షేమ పథకాల ద్వారా ప్రజలలో మనకు మద్దతు గణనీయంగా ఉంది. ఎన్నికల్లో మనం పోటీ చేసే ప్రతి నియోజకవర్గంలోనూ విజయం సాధించాలి. కూటమి భాగస్వాములతో కలిసి 200 నియోజకవర్గాలను గెలవడమే మన లక్ష్యం. కష్టపడి పని చేయండి. మనమంతా కలిసి పనిచేద్దాం. మనం గెలుస్తాం' అని స్టాలిన్ మార్గనిర్దేశం చేశారు.

## వైఎస్సార్‌సీపీని గ్రామ స్థాయి నుంచి

# మరింత బలోపేతం చేయాలి

పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్ స్వయంగా ఆ విలువలను ఆచరించి చూపడమే కాకుండా, ప్రతి నాయకుడు అదే మార్గంలో నడిచేలా దిశానిర్దేశం చేశారని తెలిపారు. జగన్ వెంట నడిచే ప్రతి కార్యకర్త గర్వంగా చెప్పుకునే స్థాయిలో పార్టీ నిలిచిందని, ప్రజల్లో వైఎస్సార్‌సీపీపై విశ్వాసం మరింత పెరిగిందన్నారు.

పార్టీ భవిష్యత్ విజయానికి సంస్థాగత బలోపేతం అత్యంత అవసరమని ఆయన పేర్కొన్నారు. అన్ని స్థాయిల్లో సమన్వయం పెంచి, గ్రాస్‌రూట్ స్థాయిలో పార్టీ నిర్మాణాన్ని బలోపేతం చేయాలని సూచించారు. కమిటీలను పూర్తి స్థాయిలో ఏర్పాటు చేసి, వాటి కార్యకలాపాలను నిరంతరం పర్యవేక్షించాలని, పరిశీలకులు నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లకు సపోర్టింగ్ సిస్టమ్‌లా పనిచేయాలని ఆదేశించారు. అధికారంలో ఉన్న సమయంలో ప్రజలకు అందించిన సంక్షేమ కార్యక్రమాలను ఇంటింటికీ తీసుకెళ్లాలని, అదే సమయంలో ప్రస్తుత కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసపూరిత విధానాలను ప్రజలకు వివరించాలని ఆయన పిలుపునిచ్చారు. టీడీపీ చేస్తున్న ఫేక్ ప్రచారం, పెయిడ్ క్యాంపెయినింగ్‌ను వాస్తవాలతో ఎదుర్కోవాలని సూచించారు.

పార్టీ అనుబంధ విభాగాలను బలోపేతం చేయడం అత్యంత కీలకమని పేర్కొంటూ, క్రియాశీలకంగా పనిచేస్తున్న కార్యకర్తలను గుర్తించి వారికి తగిన అవకాశాలు కల్పించాలని అన్నారు. సమాజంలోని అన్ని వర్గాలకు కమిటీలలో ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఎన్నికల విజయానికి బూత్ స్థాయి నిర్మాణం కీలకమని ఆయన స్పష్టం చేశారు. బూత్ లెవల్ ఏజెంట్ల నియామకంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, అవసరమైన చోట టాస్క్ ఫోర్స్‌లను సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఓటర్ల జాబితా సవరణపై అప్రమత్తంగా ఉండి, పార్టీ ఓట్లు ఎక్కడా తొలగించబడకుండా జాగ్రత్త పడాలని అన్నారు. లక్షలాది మంది కార్యకర్తలు ఒక్క తాటిపైకి రావడం పార్టీ బలమని పేర్కొంటూ, భవిష్యత్ రాజకీయ పోరాటాలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. పార్టీ అధ్యక్షుడు జగన్ కమిటీల నియామకంపై నిరంతరం సమీక్ష చేస్తున్నారని తెలిపారు. పార్టీని గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు మరింత బలోపేతం చేసి ప్రజల ఆశయాలకు అనుగుణంగా ముందుకు తీసుకెళ్లడం ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్త బాధ్యత అని సజ్జల రామకృష్ణారెడ్డి స్పష్టం చేశారు.

# రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధితోనే అమరజీవికి నిజమైన నివాళి

సోమవారం అమరావతిలోని శాఖమూరు పార్కులో పొట్టి శ్రీరాములు 58 అడుగుల భారీ కాంస్య విగ్రహాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా ఈ భారీ విగ్రహావిష్కరణ కార్యక్రమం జరిగింది. పొట్టి శ్రీరాములు 58 రోజుల నిరాహార దీక్షకు గుర్తుగా 58 అడుగుల కాంస్య విగ్రహాన్ని అమరజీవి పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్ ఏర్పాటు చేసింది. అమరావతిలో తొలి భారీ శిల్పంగా పొట్టి శ్రీరాములు విగ్రహం నిలుస్తుంది. శాఖమూరు పార్కులోని 6.80 ఎకరాల్లో అమరజీవి కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. 6 నెలల రికార్డు కాలంలోనే ప్రాజెక్ట్ మొదటి దశ పనులను ట్రస్ట్ పూర్తి చేసింది. ఈ భారీ విగ్రహానికి 26 టన్నుల కాంస్యం, 42 టన్నుల ఐరన్ స్ట్రక్చర్ వినియోగించారు. రెండో దశలో మ్యూజియం, ఆడిటోరియం, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ల నిర్మాణాన్ని చేపట్టనున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."స్ఫూర్తికి మారు పేరు పొట్టి శ్రీరాములు. ఆయన ఒక కులానికి చెందిన వ్యక్తి కాదు.. అందరివాడు. 58 రోజుల నిరాహారదీక్షకు చిహ్నంగా 58 అడుగుల విగ్రహం ఏర్పాటు చేశారు. పొట్టి శ్రీరాములు భారీ విగ్రహానికి స్టాట్యూ ఆఫ్ శాక్రిఫైస్ అని పేరు పెట్టారు. స్టాట్యూ ఆఫ్ లిబర్టీ ఉంది.. స్టాట్యూ ఆఫ్ యూనిటీ ఉంది... ఇప్పుడు ఏపీలో స్టాట్యూ ఆఫ్ శాక్రిఫైస్ ఉంది. పొట్టి శ్రీరాములు మెమోరియల్ పార్కును ఆరు నెలల్లో మొదటి దశ పనులు పూర్తి చేశారు. పొట్టి శ్రీరాములు త్యాగాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి... ఆయన్ను స్ఫూర్తిగా తీసుకోవాలి. తెలుగువారికి గుర్తింపు కూడా లేని రోజుల్లో తెలుగు వారి సత్తా చాటిన వ్యక్తి పొట్టి శ్రీరాములు. మహాత్మా గాంధీ అహింసా సిద్దాంతంలో స్వాతంత్ర్యం తెచ్చారు... పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ చేసి రాష్ట్రాన్ని సాధించి పెట్టారు. ప్రాణాలను లెక్క చేయకుండా తెలుగు వారికి రాష్ట్రం కోసం పోరాడారు. పొట్టి శ్రీరాములు త్యాగం తర్వాత భాషా ప్రయుక్త రాష్ట్రాలకు కేంద్రం నాంది పలికింది. ఐదు దశాబ్దాల్లో అనునిత్యం అనేక విషయాల్లో పొట్టి శ్రీరాములు పోరాడారు. భార్య పిల్లలు చనిపోయిన తర్వాత ఆ బాధను దింగమింగి దేశ కోసం పోరాడారు. దళితుల ఆలయ ప్రవేశం కోసం పోరాడారు.. 29 రోజుల నిరాహార దీక్ష చేశారు. కనీసం నీళ్లు కూడా తాగకుండా 58 రోజుల దీక్ష చేపట్టి ప్రాణత్యాగం చేశారు. పొట్టి శ్రీరాములు చేసిన త్యాగాన్ని తెలుగు జాతి గుర్తు పెట్టుకోవాలి"అని సీఎం చెప్పారు.

**తెలుగు జాతికి నిత్యం సమస్యలే...**

"తొలుత మదరాసు ఏలుబడిలో ఉన్న తెలుగు ప్రజలు.. పొట్టి శ్రీరాములు పోరాటంతో ఆంధ్ర రాజధాని కర్నూలుగా రాష్ట్రాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఆ తర్వాత ఆంధ్రప్రదేశ్ రాజధాని హైదరాబాద్ గా ఏర్పాటు చేసుకుని తెలుగు జాతి మనుగడ సాగించింది. ఆ తర్వాత అమరావతి రాజధానిగా నవ్యాంధ్ర రాష్ట్రం ఏర్పడింది. పొట్టి శ్రీరాములు వంటి వారి త్యాగాలను నిరంతరం గుర్తు పెట్టుకోవాలి... రాష్ట్రాభివృద్ధికి కృషి చేయాలి. అమరజీవి త్యాగ ఫలితంగా రాష్ట్రం వచ్చింది.. ఆయన స్ఫూర్తిని రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుందాం. ప్రపంచ వ్యాప్తంగా తెలుగు వారికి గుర్తింపు తెచ్చిన వ్యక్తి ఎన్టీఆర్. సమస్యలు వచ్చినా... ఇబ్బందులు వచ్చినా ప్రజలంతా సమిష్టిగా పని చేయాలి. తెలుగు జాతి గతంలోనూ... ఇప్పుడూ అనేక సమస్యలు ఎదుర్కొంటోంది. 2019-24 మధ్య కాలంలో రాజధాని మూడు ముక్కలాటగా మారింది. మూడు రాజధానులన్నారు... అసలు రాజధానే లేని పరిస్థితి తెచ్చారు. ఇప్పుడు ప్రజా రాజధానిగా అమరావతి అభివృద్ధి చెందుతోంది. తెలుగు జాతి వివిధ సమయాల్లో విడిపోయి ఉంది.. వివిధ సందర్భాల్లో కలిసి ఉంది. అందరికీ న్యాయం చేయగలినప్పుడే పొట్టి శ్రీరాములుకు నిజమైన నివాళి. ఇది జరిగినప్పుడే పొట్టి శ్రీరాముల త్యాగానికి సార్థకత చేకూరుతుంది"అని సీఎం చంద్రబాబు చెప్పారు.

**రాజధానిని మూడు ముక్కలాట చేశారు...**

"తెలుగు జాతికి రెండు రాష్ట్రాలు ఉన్నాయి. రాజధానితో గత పాలకులు ఆటలాడారు... బాధేస్తోంది. అమరావతిని శ్మాసనం అన్నారు.. ఎడారి అన్నారు.. ఇక్కడ రాజధాని ఉండకూడదన్నారు. పొట్టి శ్రీరాముల త్యాగాన్ని ముందుగా ఎవ్వరూ గుర్తించని విధంగానే... ఇక్కడి రైతుల త్యాగాన్ని కూడా గత ప్రభుత్వం పట్టించుకోలేదు. రైతుల త్యాగం ఓ స్ఫూర్తి.. చరిత్ర. 2019-24 మధ్య కాలంలో రాజధాని రైతుల పోరాటం ఓ చరిత్ర. రాజధాని నిర్మాణానికి డబ్బులు లేనప్పుడు ల్యాండ్ పూలింగ్ విధానం ద్వారా రాజధాని ఏర్పాటు ప్రారంభించాం. ప్రజలను భాగస్వాములను చేసి రాజధాని నిర్మాణం మొదలు పెట్టాం. రాష్ట్ర పునర్ నిర్మాణం కోసం టీడీపీ-జనసేన-బీజేపీ కూటమిగా ఏర్పడ్డాయి. 21 నెలల పాటు మంచి ఫలితాలు సాధించేలా పాలన చేస్తున్నాం. సంక్షేమ-అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నాం. పోలవరం ఆంధ్రప్రదేశ్ జీవనాడి... ఇలాంటి ప్రాజెక్టును విధ్వంసం చేశారు. పోలవరం నిర్మాణం వేగంగా సాగుతోంది... పుష్కరాలకంటే ముందు పోలవరాన్ని జాతికి అంకితం చేస్తాం. ప్రతి ఒక్కరికీ ఇల్లు ఉండడమే కాదు... రాష్ట్రానికి రాజధాని కూడా ఉండాలి. నా రాజధాని అమరావతి అని గర్వంగా చెప్పుకునేలా రాజధానిని తీర్చిదిద్దుతాం. మూడేళ్లల్లో అమరావతి ఎలా అభివృద్ధి చేస్తామో మీరే చూస్తారు. రాజధాని అమరావతిపై కొందరు కావాలని తప్పుడు ప్రచారం చేస్తున్నారు.. పబ్బం గడుపుకునే ప్రయత్నం చేస్తున్నారు. రాష్ట్రాభివృద్ధికి కేంద్ర బిందువుగా రాజధాని అభివృద్ధి ఉంటుంది"అని ముఖ్యమంత్రి వివరించారు.

**ఆర్యవైశ్యులకు అండగా కూటమి ప్రభుత్వం..**


"ఈ ప్రభుత్వం అందరి ప్రభుత్వం... ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తాం. గడచిన ప్రభుత్వంలో ఆర్యవైశ్యులు వ్యాపారాలు చేసుకునేందుకు భయపడే పరిస్థితి ఉండేది. ఇప్పుడు ఎలాంటి భయాందోళనలు లేకుండా వ్యాపారాలు చేసుకునే పరిస్థితి వచ్చింది. సంపాదించిన సొత్తులో కొంత భాగం దాన ధర్మాలకు ఖర్చు చేసే ఏకైక వర్గం ఆర్యవైశ్యులు. పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని కూడా ఆర్యవైశ్యులు అదే సంకల్పంతో పూర్తి చేశారు. వాసవీ కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ దినాన్ని అధికారికంగా చేపడుతున్నాం. వాసవీ మాత పుట్టిన ప్రాంతం పెనుగొండను వాసవీ పెనుగొండగా మార్చాం. ఆర్యవైశ్యుల సెంటిమెంట్ గౌరవించాం. ఇంటింటికీ నీళ్లిచ్చే జల జీవన్ మిషన్ పథకానికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ 'అమరజీవి జలధార' అని పేరు పెట్టారు. నీరు తాగే ప్రతి ఒక్కరూ అమరజీవిని స్మరించుకునేలా పవన్ కళ్యాణ్ చొరవ చూపారు. వైశ్యులను వేర్వేరు పేర్లతో కాకుండా... అందర్నీ ఆర్యవైశ్యులు అని పరిగణించేలా జీవో తెస్తాం. అభివృద్ధి-సంక్షేమం సమతూకంతో సుపరిపాలన సాగిస్తాం. హెల్తీ-వెల్తీ-హ్యాపీ సొసైటీని ఏర్పాటు చేయడమే లక్ష్యంగా పని చేస్తున్నాం. ప్రజలందరి జీవన ప్రమాణాలు మెరుగుపడాలి. యుద్ధ ప్రభావంతో రాష్ట్రంలో వివిధ ఉత్పత్తుల మార్కెటింగ్‌కు ఇబ్బందులు వస్తున్నాయి. యుద్ధ ప్రభావం దేశం మీద పడకుండా ప్రధాని మోదీ చర్యలు తీసుకుంటున్నారు. యుద్ధం ప్రభావం ఉందని కుంగిపోవాల్సిన అవసరం లేదు. కష్టకాలంలో సమిష్టిగా పని చేయాలి... అభివృద్ధి ఆగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. వికసిత్ భారత్ లక్ష్యంతో ప్రధాని మోదీ పని చేస్తున్నారు...దేశంలో ఆంధ్రప్రదేశ్ నెంబర్-1 చేసేలా మనం పని చేయాలి"అని సీఎం చంద్రబాబు సూచించారు. ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, మంత్రులు నారా లోకేష్, కందుల దుర్గేష్, నాదెండ్ల మనోహర్, టీజీ భరత్, సవిత సహా పలువురు ప్రజా ప్రతినిధులు, బీజేపీ ఏపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ పాల్గొన్నారు. అమరజీవి భారీ విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం కాంస్య విగ్రహానికి నివాళులర్పించారు. విగ్రహావిష్కరణ సభలో అమరావతి అభివృద్ధి, అమరజీవి పొట్టి శ్రీరాములు స్ఫూర్తితో చేప్టటబోయే కార్యక్రమాలపై ఏవీ ప్రదర్శించారు. తపాలా శాఖ రూపొందించిన పొట్టి శ్రీరాములు పోస్టల్ కవర్ ను ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పొట్టి శ్రీరాములు కుటుంబ సభ్యులను సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పపన్ కళ్యాణ్ వేదికపై సన్మానించారు.

# అంతరాయం లేకుండా ప్రజలకు గ్యాస్ సరఫరా

రాష్ట్రంలోని ఎల్పీజీ నిల్వలు, సరఫరా వంటి అంశాలపై పౌరసరఫరాల శాఖ ఉన్నతాధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ప్రస్తుతం రాష్ట్రంలో 17,209 మెట్రిక్ టన్నుల ఎల్పీజీ స్టాక్ అందుబాటులో ఉందని ఉన్నతాధికారులు వివరించారు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలైన హెచ్ పీసీఎల్,బీపీసీఎల్, ఐఓసీఎల్ సంస్థలకు చెందిన 1154 ఏజెన్సీల నుంచి గ్యాస్ సరఫరా అవుతోందని అధికారుల వెల్లడించారు. ఈ సందర్భంగా ఎల్పీజీ సిలిండర్లు బ్లాక్ మార్కెట్ కు తరలి పోకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ప్రతి వినియోగదారు నుంచి ఓటీపీ తీసుకునే విధానాన్ని అవలంభించడం ద్వారా డొమెస్టిక్ సిలిండర్లు దుర్వినియోగం కాకుండా చూస్తున్నామని అధికారులు చెప్పారు. నూజూ సంస్థ 90 శాతానికి పైగా ఓటీపీలతోనే గ్యాస్ సరఫరా చేస్తోందని...ఆ తర్వాత స్థానాల్లో దీూజూ, ×ూజూ ఉన్నాయని అధికారులు తెలిపారు. ఓటీపీల విషయంలో ఏమైనా ఇబ్బందులుంటే... స్వర్ణ గ్రామ, వార్డు కార్యాలయాల ద్వారా సమన్వయం చేసుకుంటూ..ఆర్టీజీఎస్ నుంచి సాంకేతిక సాయాన్ని ఆయా గ్యాస్ సరఫరా కంపెనీలకు అందించే ఏర్పాట్లు చేస్తున్నట్టు అధికారులు సీఎంకు తెలిపారు. గ్యాస్ డెలివరి విషయంలో సిలిండర్లు దుర్వినియోగం కాకుండా టెక్నాలజీని ఉపయోగించి పని చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఎల్పీజీ గ్యాస్ సిలెండర్ల సరఫరా విషయంలో సాధారణ పరిస్థితుల్లో ఒకటిన్నర రోజుల్లోనే డెలివరి జరిగేదని...కానీ ఇప్పుడు రెండున్నర రోజులు పడుతుందని అధికారులు వెల్లడించారు. గతంతో పోల్చుకుంటే రీఫిల్ బుకింగ్ గడవు పెరిగిందని... ఇలాంటి సమయంలో గతంలో మాదిరిగానే డెలివరిని ఒకటిన్నర రోజుల్లోనే అందించగలిగితే ప్రజల్లో గ్యాస్ సరఫరా విషయంలో ఆందోళన ఉండదని సీఎం చంద్రబాబు సూచించారు. ఎల్పీజీ సరఫరా విషయంలో ప్రజల్లోని ఆందోళనలు తొలగించేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

**కీలక వ్యవస్థలకు ఇబ్బంది కలగకూడదు**

కొన్ని కీలక వ్యవస్థలకు గ్యాస్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. అన్నక్యాంటీన్లకు గ్యాస్ సరఫరా విషయంలో ఏమైనా ఇబ్బందులు ఎదురయ్యాయా అని ముఖ్యమంత్రి ఆరా తీశారు. రాష్ట్ర వ్యాప్తంగా 17 సెంట్రల్లీ కిచెన్ల ద్వారా అన్న క్యాంటీన్లకు ఆహారం సరఫరా జరుగుతోందని... వాటికి ఎలాంటి ఇబ్బందుల్లేవని అధికారులు చెప్పారు. ఈ విషయంలో పూర్తి స్థాయిలో మానిటర్ చేస్తున్నామని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. దీంతో పాటు ఆస్పత్రులు, స్కూళ్లు, దేవాలయాలు వంటి వాటిల్లో రోజు వారీ కార్యాకలాపాలకు ఇబ్బందులు రాకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని..నిరంతరం ఆయా శాఖలకు చెందిన అధికారులతో సంప్రదింపులు జరుపుతూ ఉండాలని సీఎం ఆదేశించారు. హాస్టళ్లు వంటి వాటిల్లో కూడా ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని సీఎం స్పష్టం చేశారు. ఇక ఎల్పీజీ వినియోగం తగ్గించుకునేలా హోటళ్ల అసోసియేషన్లతో ప్రభుత్వం సంప్రదింపులు జరపాలని ముఖ్యమంత్రి సూచించారు. ఇప్పటికే హోటళ్ల అసోసియేషన్లకు చెందిన కొందరు ప్రతినిధులతో మాట్లాడుతున్నామని... వాళ్లు ప్రభుత్వానికి పూర్తిగా సహకరిస్తామన్నారని మంత్రి అచ్చెన్నాయుడు సీఎం చంద్రబాబుకు వివరించారు. ఇక చిన్న చిన్న వ్యాపారులకు రోజువారీ కార్యకలాపాలకు ఇబ్బందులు పడకుండా.. వారి జీవనోపాధికి ఆటంకం కలగకుండా ఉండేలా కిరోసిన్ సరఫరా చేసే అంశాన్ని పరిశీలించాలని మంత్రి నాదెండ్ల మనోహర్ సమావేశంలో ప్రస్తావించారు. ఇక ఎల్పీజీ గ్యాస్ సరఫరాకు ప్రత్యామ్నాయ విధానాలను పరిశీలించాలని సీఎం ఆదేశించారు. సంక్షోభ సమయంలోనే ప్రత్యామ్నాయాల గురించి ఆలోచన చేసి.. వ్యవస్థలను పటిష్టం చేసుకోవాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి వివరించారు. యుద్ధం జరుగుతున్న సందర్భంలోనే కాకుండా.. యుద్ధ విరమణ తర్వాత కూడా కొన్ని రోజులు పాటు ఇబ్బందులు తలెత్తే అవకాశాలు లేకపోలేదని.. వాటిని కూడా అంచనా వేసుకోవాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి చెప్పారు. ఇక ఓఎన్జీసీ, గెయిల్, బీజీఎల్ వంటి సంస్థలతో ఇంటింటికి గ్యాస్ పైప్ లైన్ కనెక్షన్లు ఇచ్చే సంస్థలు సమన్వయం చేసుకుని పని చేయాలని సీఎం సూచించారు. ఈ క్రమంలో గ్యాస్ పైప్ లైన్ల విస్తరణకు అవసరమైన చర్యలపై దృష్టి పెట్టాలని సీఎం చెప్పారు. ఇండక్షన్ స్టవ్ లను కూడా అందుబాటులోకి తీసుకురావాలని సీఎం సూచించారు. ఏపీ, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలకు త్వరలోనే మరింత ఎల్పీజీ కేటాయింపులను కేంద్రం చేయనున్నట్టు అధికారులు వెల్లడించారు. వివిధ ఉద్యాన పంటలకు నష్టం వాటిల్లకుండా తీసుకోవాల్సిన చర్యల పైనా అధికారులు దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ సమీక్షలో వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



# అమరజీవి త్యాగం.. స్వాభిమానానికి ప్రతీక

### -శ్రీ పొట్టి శ్రీరాములు మార్గం.. తరతరాలకు స్ఫూర్తిదాయకం - ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ: అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు జాతి ఆత్మగౌరవానికి, భాషా-సాంస్కృతిక స్వాభిమానానికి నిలువెత్తు ప్రతీక అని.. ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం ఆయన చేసిన ప్రాణత్యాగం తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. సోమవారం పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా కలెక్టరేట్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ.. అధికారులతో కలిసి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ఆమరణ దీక్ష చేసి ప్రాణాలర్పించిన పొట్టి శ్రీరాముల త్యాగనిరతిని ఈ సందర్భంగా స్మరించుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ తెలుగు ప్రజలకు ప్రత్యేక రాష్ట్రం కోరుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన పోరాటం చాలా గొప్పదని, ఆయన చేసిన త్యాగం చిరస్మరణీయమని పేర్కొన్నారు.

ప్రేమ, నిస్వార్థంతో కూడిన గొప్ప వ్యక్తి పొట్టి శ్రీరాములు అని పేర్కొన్నారు. విద్యార్థులు, యువత ఇలాంటి గొప్ప వ్యక్తుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత స్థానాలకు ఎదిగేందుకు కృషిచేయాలని సూచించారు. మహనీయుల త్యాగనిరతి, స్ఫూర్తిని భావి తరాలకు అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. అమరావతిలోని శాఖమూరులో పొట్టి శ్రీరాములు 58 అడుగుల భారీ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి వర్చువల్ గా హాజరై వీక్షించారు.కార్యక్రమంలో డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం తదితరులు పాల్గొన్నారు



# "మేయర్" ముచ్చట తీర్చుకున్న డిప్యూటీ మేయర్లు

మచిలీపట్నం ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి

పదవి అంటే ఎవరికైనా ప్రీతి. పదవి పొందాలి ప్రజా హృదయాల్లో స్థానం సంపాదించాలి అని ప్రతి ఒక్కరికి ఉంటుంది. పదవీ కాంక్ష అనేది అనాదిగా వస్తున్న ఆచారం. నగరపాలక సంస్థ ఆఖరి సమావేశంలో డిప్యూటీ మేయర్లు మాడపాటి వెంకటేశ్వరమ్మ, శీలం భారతి నాగ కుసుమరాణి లు సోమవారం నిర్వహించిన కౌన్సిల్ సమావేశంలో కాసేపైనామేయర్ స్థానాన్ని అలంకరించి "మేయర్" ముచ్చట తీర్చుకున్నారు. తాము కూడా పదవిలో సేవ చేయాలి పులకించాలి అనే తపన,ఆరాటం, వారిలో ప్రస్ఫుటంగా కనిపించింది. సోమవారం నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశం అట్టహాసంగా నిర్వహించారు. కావూరు సాంబశివరావు సంతాప తీర్మానం మేయర్ చిటికెన వెంకటేశ్వరమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. తదుపరి 10 నిమిషాలు కౌన్సిల్ సమావేశానికి బ్రేక్ ఇచ్చారు. కౌన్సిల్ లో పొందుపరిచిన ఎజెండాలోని 9 అంశాలను ఆమోదించే ప్రక్రియలో భాగంగా తొలుత డిప్యూటీ మేయర్ మాడపాటి వెంకటేశ్వరమ్మ మేయర్ స్థానాన్ని అలంకరించి సభను నిర్వహించారు. మరి కాసేపట్లోనే మరో డిప్యూటీ మేయర్ శీలం భారతి నాగ కుసుమ రాణి మేయర్ స్థానాన్ని అలంకరించి కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించారు. మొత్తం మీద ఎన్నడూ లేని రీతిలో ఆద్యంతం ఆఖరి సమావేశం ముగ్గురు మహిళలు మేయర్ స్థానాన్ని అలంకరించడం ప్రత్యేకత సంతరించుకుంది. మహిళలైన మేయర్, డిప్యూటీ మేయర్లు ముగ్గురూ సభను నిర్వహించడం అక్కడున్న కౌన్సిల్ సభ్యులను అలరించింది. ఇన్నాళ్లు డిప్యూటీ మేయర్లుగా కొనసాగిన ఇరువురు మహిళలు, ఒకరి తర్వాత ఒకరు మేయర్ స్థానాన్ని అలంకరించడంతో వారిలో సంతృప్తి స్థాయి గణనీయంగా పెరిగిందని చెప్పొచ్చు. ఇది కదా సమతా, సమానత అంటే..!



# పలు అంశాలు ఆమోదించిన కౌన్సిల్





నగరపాలక సంస్థ ఆఖరి కౌన్సిల్ సమావేశం నిర్వహణ డీసెంట్ ప్రకటించి బహిష్కరించిన టిడిపి కార్పొరేటర్లు

మచిలీపట్నం ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి

నగరపాలక సంస్థ చిట్టచివరి సమావేశం సోమవారం మేయర్ చిటికెన వెంకటేశ్వరమ్మ అధ్యక్షతన నిర్వహించారు. మరో రెండు రోజుల్లో నగరపాలక సంస్థ కౌన్సిల్ రద్దు అయి నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారి పాలన ప్రారంభమవుతుంది. ఈ తరుణంలో నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశం అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది.ఎజెండాలోని 8 అంశాలకు వైసిపి కార్పొరేటర్లు ఆమోదం తెలిపారు. టిడిపి, జనసేన కార్పొరేటర్లు మేయర్ కు డీసెంట్ సమర్పించి కౌన్సిల్ సమావేశాన్ని బహిష్కరించి బయటికి వచ్చేసారు. జిల్లా పరిషత్ సెంటర్ కు డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య సెంటర్ గా నామకరణం చేయాల్సిందిగా డిప్యూటీ మేయర్ శీలం భారతి, అర్జీ దాఖలు చేశారని అందువల్ల జిల్లా పరిషత్ సెంటర్ కి స్వర్గీయ డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య సెంటర్ గా నామకరణం చేయు విషయమై నగరపాలక సంస్థ పాలకమండలి వారి నిర్ణయం కొరకు సమర్పిస్తున్నామని తెలిపారు. వైసిపి కార్పొరేటర్లు ఆమోదం తెలిపారు. నగరపాలక సంస్థ పరిధిలో 9వ డివిజన్ చిలకలపూడి పాండురంగ హై స్కూల్ ప్రాంతంలో బస్సు షెల్టర్ ఏర్పాటు చేయాలని కార్పొరేటర్ రాసంశెట్టి వాణిశ్రీ ని ఆ ప్రాంత ప్రజలు కోరడం వల్ల వారు అర్జీ దాఖలు చేశారని, కర అగ్రహారం వెళ్లే రోడ్డు వైపు స్థలంలో బస్సు షెల్టర్ కొరకు అనుమతి ఇచ్చు విధంగా నగరపాలక సంస్థ పాలకమండలి నిర్ణయం కొరకు సమర్పిస్తున్నట్లుగా తెలిపారు. వైసిపి కార్పొరేటర్లు ఆమోదం తెలిపారు.అలాగే నగరపాలక సంస్థ పరిధిలో జిల్లా కోర్టు సాయిబాబా సెంటర్ నందు స్వర్గీయ పొట్టి శ్రీరాములు విగ్రహం చాలా కాలం నుండి ఉందని, వారు మన ఆంధ్ర రాష్ట్ర అవతరణకు ఎంతో పాటుపడ్డారని కాబట్టి జిల్లా కోర్టు సాయిబాబా టెంపుల్ సెంటర్ ను స్వర్గీయ పొట్టి శ్రీరాములు సెంటర్ గా నామకరణం చేయవలసిందిగా కోరుతూ తుమ్మలపల్లి జగన్నాథం కోఆప్షన్ మెంబర్ అర్జీ దాఖలు చేశారని, సర్వే రికార్డులు పరిశీలించి సాయిబాబా సెంటర్ అను పేరు సర్వే రికార్డులలో నమోదు కాబడి ఉండలేదు కాబట్టి, జిల్లా కోర్టు సాయిబాబా టెంపుల్ సెంటర్ ను పొట్టి శ్రీరాములు సెంటర్ గా నామకరణం చేసే విషయమై కౌన్సిల్ పాలకమండలి నిర్ణయం కొరకు సమర్పించారు. వైసిపి కార్పొరేటర్లు ఆమోదం తెలిపారు.అలాగే నవకళ సెంటర్ పేరును, రావు బహదూర్ కొల్లిపర వెంకటరమణ నాయుడు సెంటర్ గా నామకరణం చేయాలని కౌన్సిల్ ఆమోదం కోసం సమర్పించారు. వైసిపి కార్పొరేటర్లు ఆమోదం తెలిపారు.పరాస్ పేట రింగ్ సెంటర్లో మొదటి మహిళా ప్రధానమంత్రి భారతరత్న ఇందిరాగాంధీ పూర్వ విగ్రహం తొలగించడం వలన ప్రజలు అసంతృప్తి చెందుతున్నారని కావున సదరు ప్రదేశంలో ఇందిరాగాంధీ విగ్రహమును ప్రతిష్టించాలని 9వ డివిజన్ ప్రజల కోరిక మేరకు ఇందిరా గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకుందుకు అనుమతి మంజూరు చేయవలసిందిగా 9వ డివిజన్ కార్పొరేటర్ రాసంశెట్టి వాణిశ్రీ అర్జీ దాఖలు చేశారు.దాని ప్రకారం శ్రీమతి ఇందిరాగాంధీ విగ్రహాన్ని పరాసు పేట సెంటర్ రింగులో ఏర్పాటు చేయుటకు స్టాట్యూ కమిటీ వారి ఆమోదం తీసుకొనే ముందుగా నగరపాలక సంస్థ పాలకమండలి నిర్ణయం కొరకు సమర్పించారు. దీనికి వైసిపి కార్పొరేటర్లు ఆమోదం తెలిపారు.స్థానిక ఇనుగుదురుపేటలో మత పెద్దగా ఉంటూ ఎన్నో సేవా కార్యక్రమాలు చేసిన షేక్ బాజాన్ పేరును, ఇనుగుదురుపేట పోలీస్ స్టేషన్ పక్క సందు నుండి కబేళా వరకు ఉన్న వీధికి ఆ పేరు పెట్టుటకు కౌన్సిల్ కి అర్జీ సమర్పించారు.వలంద పాలెం పెయింటర్స్ కాలనీ పేరును స్థానిక రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషించిన మున్సిపల్ వైస్ చైర్మన్ కాగిత సీతారామరాజు పేరుగా పెట్టాలని పాలకమండలి నిర్ణయం కొరకు సమర్పించారు. వైసిపి కార్పొరేటర్లు ఆమోదం తెలిపారు. నగరంలోని మూడు స్తంభాల సెంటర్ నందు ప్రయాణికుల సౌకర్యార్థమై ఏపీఎస్ఆర్టీసీ బస్ స్టాప్ పక్కన చలమలశెట్టి ద్యూకే శ్వరరావు కుమారుడైన చలమలశెట్టి వేణు అక్షయ్ జ్ఞాపకార్థము బస్ షెల్టర్ నిర్మించడానికి, సదరు షెల్టర్ కు చలమలశెట్టి వేణు అక్షయ్ పేరు పెట్టుకొనుటకు కౌన్సిల్ అనుమతి కోరుతూ అర్జీ సమర్పించారు. నగర మాస్టర్ ప్లాన్ ప్రకారం మూడు స్తంభాల సెంటర్ నుండి కోర్ట్ రోడ్డు రైల్వే గేట్ వరకు గల రోడ్డు,100 అడుగు లుగా ఉన్నదని కావున సదరు రోడ్డు వెడల్పు చేయవలసి ఉన్నదని మూడు స్తంభాల సెంటర్ నందు బస్సు షెల్టర్ ఏర్పాటు చేయుటకు సాధ్యపడదని తెలియపరుస్తూ నగరపాలక సంస్థ పాలకమండలి వారి సూచన నిమిత్తం సమర్పించారు. ఇది ఇలా ఉండగా టిడిపి, జనసేన, కార్పొరేటర్లు భోగరాజు పట్టాభి సీతారామయ్య స్మారక భవనంపై కౌన్సిల్ సమావేశంలో నిర్ణయం తీసుకోకపోవడం పట్ల, నిరసన వ్యక్తం చేస్తూ, కౌన్సిల్ సమావేశానికి సంబంధించిన ఎజెండాలోని అంశాలను వ్యతిరేకిస్తూ కౌన్సిల్ సమావేశం లో మేయర్కు "డీసెంట్" సమర్పించి నిష్క్రమించడం జరిగింది.

# కావూరి సాంబశివరావు కి నివాళులు అర్పించిన కౌన్సిల్





మచిలీపట్నం ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి సోమవారం నిర్వహించిన నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశంలో మాజీ కేంద్ర మంత్రి, మాజీ ఎంపీ కావూరు సాంబశివరావుకు నగర పాలక సంస్థ కౌన్సిల్ సభ్యులు ఘన నివాళులు అర్పించారు. వీరు 1984, 89, 98, లలో మూడుసార్లు మచిలీపట్నం నియోజకవర్గ నుండి పార్లమెంట్ సభ్యులుగా ఎన్నికయ్యారని, తదుపరి ఏలూరు పార్లమెంటులో రెండు విడతలుగా ఎంపీగా సేవలందించి, కేంద్ర మంత్రిగా పనిచేశారని పలువురు కౌన్సిల్ సభ్యులు గుర్తు చేసుకున్నారు. నిరంతరం ప్రజా సేవలో తరించారని కొనియాడారు. తొలుత మేయర్ చిటికెన వెంకటేశ్వరమ్మ మాట్లాడుతూ నియోజ కవర్గ పార్లమెంటు పరిధిలో అనేక సేవా కార్యక్రమాలు చేసి ఎంపీ అంటే కేవలం ముఖ్యమైన నాయకులకు మాత్రమే అందుబాటులో ఉండడం కాకుండా గ్రామ గ్రామాన ప్రజలను స్వయంగా కలిసి వారి సాధకబాధకాలు తెలుసుకున్నారన్నారు . మొట్టమొదటిగా ఈ సాంప్రదాయం ఆయనతోనే ప్రారంభమైందన్నారు. 40 సంవత్సరాల క్రితం టీవీ అనేది కేవలం డబ్బున్న వారి ఇంటికే పరిమితమైన రోజుల్లో, మారుమూల పల్లెటూళ్లలో పంచాయతీ ఆఫీసుల్లో, దేవాలయాల్లో, ప్రజలు అందరూ కూర్చుని టీవీ ద్వారా వీక్షిస్తూ రాష్ట్రంలో జరిగే అన్ని పరిణామాలు తెలుసుకునే అవకాశాన్ని కల్పించినటువంటి ప్రజా సేవకులు కావూరు సాంబశివరావు అని కొని యాడారు. కార్పొరేటర్ సుబ్బన్న మాట్లాడుతూ స్కిల్ డెవలప్మెంట్ అనే పథకం ద్వారా టైలరింగ్ ,హెవీ డ్రైవింగ్, షార్ట్ హ్యాండ్, కంప్యూటర్, ఎలక్ట్రీషియన్, డిజిటల్ మెకానిక్ కోర్సులు ఉచితంగా ట్రైనింగ్ క్లాస్ లు, స్కిల్ డెవలప్మెంట్ ద్వారా సర్టిఫికెట్లు ఇప్పించిన ఘనత కావూరు కే దక్కుతుందన్నారు. కావూరు అందించిన సేవలను పలువురు కార్పొరేటర్లు కొనియాడారు. నగరపాలక సంస్థ కౌన్సిల్ సభ్యులు యావన్మంది కావూరు సాంబశివరావు ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. తదుపరి 10 నిమిషాలు కౌన్సిల్ సమావేశాన్ని వాయిదా వేశారు.


# అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి వేడుకలు





ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ

అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతిని పురస్కరించుకుని విజయవాడ పశ్చిమ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విజయవాడ నగరపాలక సంస్థ కార్యాలయం సమీపంలో గల త్రిమూర్తి చౌక్ వద్ద గల పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద ఘనంగా నివాళుల ర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావు పాల్గొని పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు అనంతరం పేదలకు పండ్లు పంపిణి చేశారు.ఈ సందర్భంగా వెలంపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ, ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం 58 రోజుల పాటు సుదీర్ఘ నిరాహార దీక్ష చేపట్టి, తన ప్రాణాలను త్యాగం చేసిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. తెలుగు వారికి ఒక ప్రత్యేక గుర్తింపు, భాషా ప్రయుక్త రాష్ట్రం దక్కాలన్న ఆయన ఆకాంక్ష వల్లే నేడు మనం ఈ రాష్ట్రంలో ఉన్నామని గుర్తు చేశారు. గాంధేయవాదిగా ఆయన అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడారని, ఎస్సీలకు దేవాలయ ప్రవేశం కల్పించడంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు.అమరజీవి త్యాగాలను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ గౌరవిస్తుందని ఆయన పేర్కొన్నారు. గతంలో దివంగత నేత వైఎస్ రాజశేఖర రెడ్డి పొట్టి శ్రీరాములు స్వగ్రామం ఉన్న నెల్లూరు జిల్లాకు ఆయన పేరు పెట్టారని గుర్తు చేశారు. అలాగే జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రాగానే నవంబర్ 1వ తేదీని రాష్ట్ర అవతరణ దినోత్సవంగా అధికారికంగా ప్రకటించి, మూడు రోజుల పాటు ఘనంగా ఉత్సవాలు నిర్వహించారని వెల్లడించారు. పొట్టి శ్రీరాములు కుటుంబ సభ్యులను పిలిపించి గౌరవించిన ఘనత జగన్ గారిదేనని అన్నారు. ఇదే సమయంలో చంద్రబాబు నాయుడు తీరుపై వెలంపల్లి తీవ్ర విమర్శలు గుప్పించారు. నాలుగోసారి ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు, పొట్టి శ్రీరాములు స్మృతికి గానీ, రాష్ట్ర అవతరణకు గానీ ఎప్పుడూ ప్రాధాన్యత ఇవ్వలేదని ధ్వజమెత్తారు. 2014-19 మధ్య కాలంలో ఒక్కసారి కూడా అధికారికంగా రాష్ట్ర అవతరణ వేడుకలు నిర్వహించలేదని, అమరజీవి ఆశయాలను తుంగలో తొక్కిన వ్యక్తి చంద్రబాబు అని విమర్శించారు. జగన్ పాదయాత్ర చేస్తున్న సమయంలో ప్రజల కోరిక మేరకు నవంబర్ 1వ తేదీన వేడుకలు నిర్వహిస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి రాగానే దానిని అమలు చేశారని ఆయన స్పష్టం చేశారు.







# పశ్చిమ ప్రాంతంలో గ్యాస్ ఏజెన్సీల వద్ద కొనసాగుతున్న ఆకస్మిక తనిఖీలు

**సుమనా గ్యాస్ ఏజెన్సీలో వినియోగదారులతో నేరుగా మాట్లాడిన పశ్చిమ తహసిల్దార్ రిబ్కా రాణి**

**స్టాక్ రిజిస్టర్ పరిశీలన చేసి ఆన్లైన్ స్టాక్ రిపోర్ట్ ఏ విధంగా ఉందో పరిశీలన**

**వినియోగదారులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని ఏజెన్సీకి ఆదేశాలు**

ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ

విజయవాడ పశ్చిమ, గ్యాస్ ఏజెన్సీలో గ్యాస్ కొరత ఉందని వినియోగదారులను ఇబ్బందులు పెడితే కఠిన చర్యలు తప్పవని విజయవాడ పశ్చిమ తహసిల్దార్ రిబ్కా రాణి గ్యాస్ ఏజెన్సీలకు తగు హెచ్చరికలు జారీ చేశారు. సోమవారం విజయవాడ పశ్చిమ ప్రాంతంలో బి ఆర్ పి రోడ్ లో ఉన్న సుమనా గ్యాస్ ఏజెన్సీలో ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఇప్పటికే విజయవాడ పశ్చిమ నియోజకవర్గం ప్రాంతంలో విస్తృతంగా తనిఖీలు చేస్తూ వినియోగదారులతో నేరుగా మాట్లాడుతూ వారికి భరోసా కల్పిస్తున్న తహసిల్దార్ రిబ్కా రాణి తనిఖీలను కొనసాగిస్తూ వన్ టౌన్ ప్రాంతంలో ఉన్న సుమనా గ్యాస్ ఏజెన్సీలో స్టాకు రిజిస్టర్ ఏ విధంగా ఉంది అసలు ఆన్లైన్లో స్టాక్ ఏ విధంగా ఉంది అనే విషయాలు పూర్తిస్థాయిలో పరిశీలన చేశారు. గ్యాస్ ఏజెన్సీ వద్దకు వచ్చిన వినియోగదారులను గమనించి వారితో మాట్లాడారు. ఈ సమస్య వచ్చినా తమ దృష్టికి తీసుకురావాలని గ్యాస్ ఏజెన్సీలు ఇబ్బందులు పెడితే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. వినియోగదారులు గ్యాస్ ఏజెన్సీ వద్దకు పెద్ద ఎత్తున తరలి రావడంతో వారికి మౌలిక వసతులు సౌకర్యాలు కల్పించాలని సంబంధిత గ్యాస్ ఏజెన్సీ యాజమాన్యానికి సూచించారు. త్రాగునీటి సౌకర్యం, షామియానా వేసి వినియోగదారులకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఈ ఆకస్మిక తనిఖీలు రెవెన్యూ ఇన్స్పెక్టర్ సిరి వెన్నెల, వీఆర్వోలు, తదితరులు పాల్గొన్నారు.



**పశ్చిమ తహసిల్దార్ రిబ్కా రాణికి ప్రత్యేక అభినందనలు తెలిపిన వినియోగదారులు**

విజయవాడ పశ్చిమ ప్రాంతంలో ప్రజల సమస్యలు ఎప్పుడు తెలుసుకుంటూ వారికి ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరిస్తున్న తాసిల్దార్ రిబ్కా రాణి కి ప్రజల నుంచి ప్రశంసలు వెలువెత్తుతున్నాయి. యుద్ధ వాతావరణం నేపథ్యంలో కొంతమంది గ్యాస్ కొరత ఉందని వినియోగదారులను ఇబ్బంది పెట్టే విధంగా చర్యలు చేపడుతున్నారని ప్రచార పర్వం నేపథ్యంలో పశ్చిమ ప్రాంతంలో ఆకస్మిక తనిఖీలు గ్యాస్ ఏజెన్సీల వద్ద నెలకొన్న పరిస్థితులు ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ పశ్చిమ తాసిల్దార్ ప్రజలకు వినియోగదారులకు అందిస్తున్న సేవలు పట్ల లబ్ధిదారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. సోమవారం వన్ టౌన్ సుమనా గ్యాస్ ఏజెన్సీ వద్ద వినియోగదారులతో మాట్లాడి వారికి భరోసా ఇచ్చిన తీరు పట్ల రెవెన్యూ యంత్రాంగం రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరిస్తుందని వినియోదారులు ప్రత్యేకంగా వారిని అభినందించారు.

# సజావుగా పదో తరగతి పరీక్షలు

### - పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

జిల్లాలో పదో తరగతి తొలిరోజు పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ముగిశాయి. విద్యార్థులకు ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లే కుండా చేసిన ఏర్పాట్లు ఆహ్లాద కర వాతావరణంలో పరీక్ష రాసేందుకు దోహదం చేశాయి. జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ గవర్నర్‌పేట సీవీఆర్ మునిసిపల్ కార్పొరేషన్ హైస్కూల్ పరీక్షా కేంద్రాన్ని డీఈవో ఎల్.చంద్రకళతో కలిసి తనిఖీ చేశారు. సీటింగ్ అరేంజ్‌మెంట్, తాగునీరు, విద్యుత్, ఫ్యాన్లు, వైద్య శిబిరం వంటి సౌకర్యాలను పరిశీలించారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి లోపాలు ఉండకూడదని అధికారులకు స్పష్టం చేశారు. అనంతరం కలెక్టర్ లక్ష్మీశ మీడియాతో మాట్లాడుతూ మొత్తం 27,360 మంది విద్యార్థులకు 149 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా విద్యార్థులు సజావుగా పరీక్షలు రాసేందుకు సౌకర్యాలు కల్పించామన్నారు. అవాంఛనీయ సంఘటనలు జరక్కుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విద్యార్థులు హాల్ టిక్కెట్ చూపించి ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం పొందేలా చూస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగు ణంగా జిల్లాలో అమలుచేసిన 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక ద్వారా ఈసారి పదో తరగతి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. డీఈవో ఎల్.చంద్రకళ మాట్లాడుతూ పదో తరగతి పరీక్షలను అత్యంత పారదర్శకంగా, జవాబుదా రీతనంతో నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రతి పరీక్షా కేంద్రంలో అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించామని చెప్పారు. పరీక్షలు సజావుగా జరిగేలా కేంద్రాల వద్ద ప్రత్యేక పర్యవేక్షణతో పాటు అవసరమైన భద్రతా ఏర్పాట్లు కూడా చేసినట్లు డీఈవో చంద్రకళ వెల్లడించారు.

## త్యాగానికి ప్రతీక అమరజీవి పొట్టి శ్రీరాములు



ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు

ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా ఏలూరులో జనసేన నాయకులు ఘనంగా నివాళులర్పించారు. వసంత్ మహల్ సెంటర్‌లో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి స్మరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రం సాధించేందుకు 58 రోజుల పాటు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణత్యాగం చేసిన పొట్టి శ్రీరాములు త్యాగం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని తెలిపారు. ఆయన త్యాగం తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి చిరస్మరణీయమని పేర్కొన్నారు. అలాగే అమరావతిలో అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన 58 అడుగుల భారీ కాంస్య విగ్రహాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరియు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆవిష్కరించనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి వేడుకలు.

ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా



పెదవేగి మండలం పెదవేగి గ్రామంలో అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన ఏలూరు జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్. రాష్ట్ర సాధన కోసం అమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం చిరస్మరణీయం – ప్రతి రైతు సంక్షేమానికి ప్రభుత్వం అండగా ఉంటుంది – రైతులు సాంకేతికతను అందిపుచ్చుకోవాలి": జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి వెల్లడి. ఆత్మ నిగ్రహం, చిత్తశుద్ధి, అంకిత భావం, క్రమశిక్షణ కలిగిన మహనీయుడు అమరజీవి పొట్టి శ్రీరాములు – అటువంటి మహనీయుడి త్యాగ స్ఫూర్తిని ప్రజలకు మరింత చేరువ చేసేలా ఈనాడు కూటమి ప్రభుత్వం పొట్టి శ్రీరాములు గారి 58 అడుగుల విగ్రహాన్ని ఆవిష్కరించడం ప్రతి తెలుగువాడికి ఎంతో గర్వకారణం – మహనీయుల స్ఫూర్తితో ముందుకు సాగుదాం – కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్ర అభివృద్ధి సంక్షేమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్య అవుదాం": దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్న పలువురు ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, అధికారులు, సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## పెదపాడ గ్రంథాలయం నందు పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు



ప్రజా భూమి ప్రతినిధి-పెదపాడు

నేడు తెలుగు జాతి విప్లవ కెరటం తెలుగు తల్లి ముద్దుబిడ్డ ఆంధ్ర రాష్ట్ర ఆత్మగౌరవానికి ప్రతిబింబం భాష ప్రయోక్త రాష్ట్రాల ఆద్యుడు అశేష తెలుగు ప్రజల ఆరాధ్య దైవం పొట్టి శ్రీరాములు జయంతిని పురస్కరించుకొని ముందుగా ఆయన చిత్రపటానికి గ్రంధాలయాధికారి దుగ్గిపోగు జాన్ బాబు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పెదపాడు హైస్కూల్ సోషల్ మాస్టర్ నాగరాజు పాల్గొని పొట్టి శ్రీరాములు గురించి వారి త్యాగం గురించి విపులంగా పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు వివరించినారు. గ్రంధాలయ పాఠకులు సిబ్బంది పాల్గొనినారు పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు మిఠాయిలు అందించారు.

## పది పరీక్షలు పకడ్బందీగా నిర్వహిస్తున్నాం

-ఎంఈఓ 2 బుచ్చయ్య

ప్రజా భూమి ప్రతినిధి-జీలుగుమిల్లి



పదో తరగతి పరీక్షలను అత్యంత పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ 2 బుచ్చియ్య అన్నారు. జీలుగుమిల్లి మండలంలో మండల హెడ్ క్వార్టర్ లోని జడ్పీహెచ్ లో 220 మంది విద్యార్థినీ విద్యార్థులు కాగా, 212 మంది హాజరైనట్లు చెప్పారు. తెలుగు పరీక్షకు 8 మంది గైర్హాజర య్యారని అన్నారు. ట్రైబల్ వెల్ఫేర్ హైస్కూల్లో 180 మంది విద్యార్థిని విద్యార్థులు కాగా, పరీక్షకు హాజరయ్యారని చెప్పారు. 16 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు తెలిపారు. ఎప్పటికప్పుడు స్క్వాడ్ పర్యవేక్షణ, పోలీస్ సిబ్బంది పహార మధ్యన పరీక్షలు అత్యంత పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. విద్యార్థినీ విద్యార్థులకు ఏ విధమైన ఆటంకం లేకుండా త్రాగునీరు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. జీలుగుమిల్లి ఎస్ఐ క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో సిబ్బంది పర్యవేక్షణ నిర్వహించారని చెప్పారు. విద్యార్థిని విద్యార్థులకు ఆర్టీసీ ఆధ్వర్యంలో రాకపోకలు అసౌకర్యం లేకుండా ఏర్పాటు చేశామని అన్నారు.

## పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభం

ప్రజా భూమి ప్రతినిధి - ఆగిరిపల్లి



ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలంలో సోమవారం పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయని మండల విద్యాశాఖాధికారి (ఎంఈఓ--1) శిలారపు హేబేలు తెలిపారు. మొదటి రోజు నిర్వహించిన తెలుగు పరీక్షకు మండలంలోని పరీక్షా కేంద్రాల్లో మొత్తం 601 మం ది విద్యార్థులు నమోదు కాగా, 591 మంది హాజరయ్యారని చెప్పారు. 9 మంది రెగ్యులర్ విద్యా ర్థులు, ఒక ప్రైవేట్ విద్యార్థి పరీక్షకు గైర్హాజరైనట్లు వెల్లడించారు. పరీక్షల నిర్వహణకు అన్ని కేంద్రాల్లో అవసరమైన ఏర్పాట్లు చేసి, ఎటువంటి అంతరాయం లేకుండా ప్రశాంతంగా పరీక్ష జరిగిందని ఆయన పేర్కొన్నారు.

## ఎస్పీ కార్యాలయంలో పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా



అమరజీవి పొట్టి శ్రీరాములు ఆంధ్ర రాష్ట్రం సాధన కోసం నిర్విరామంగా 58 రోజులు నిరాహార దీక్ష చేసి చరిత్ర సృష్టించిన మహనీయుడని ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ అన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగంతో ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన మహనీయుడు నేటి తరాలకు శాశ్వత స్ఫూర్తి. భాషా స్వాభిమానం కోసం ప్రాణత్యాగం చేసిన మహోన్నతుడు ప్రజా స్వామ్య పోరాటాలకు మార్గదర్శకుడు అయ్యాడన్నారు. సమాజంలో మార్పు కోసం తన ప్రాణాలను సైతం త్యాగం చేయగల ధైర్యం కలిగిన మహనీయులు అరుదుగా పుడతారు. అలాంటి మహనీయులలో ఒకరు పొట్టి శ్రీరాములు. ఆయన జీవితం త్యాగం, అంకితభావం, సామాజిక న్యాయం కోసం సాగిన ఒక మహోన్నత ప్రయాణం. భాషా ఆధారంగా రాష్ట్రాల ఏర్పాటుకు తన ప్రాణాలను అర్పించిన మహనీయు డిగా ఆయన భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచి మహనీయుడుగా అభివర్ణించారు. మద్రాసు రాష్ట్రం లో తెలుగు ప్రజలు రాజకీయంగా, పరిపాలనా పరంగా నష్టపోతున్నారని ఆయన భావించినట్లుగా తెలిపారు. తెలుగు భాష, సంస్కృతి పరిరక్షణ కోసం ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం అవసరమని నమ్మిన ఆయన 1952లో నిరాహార దీక్ష ప్రారంభించ 58 రోజులపాటు కొనసాగిన ఈ నిరాహార దీక్ష చివరకు 1952 డిసెంబర్ 15న ఆయన అమరత్వాన్ని పొందినారు, దాని ఫలితం గానే 1953లో ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ ఎన్ సూర్య చంద్ర రావు, ఏ ఆర్ అదనపు ఎస్పీ జి ముని రాజ, ఎస్ బి ఇన్స్పెక్టర్ మల్లేశ్వర రావు, ఆర్ ఐ పవన్ కుమార్ పోలీస్ ప్రధాన కార్యాల యం ఏవో షేక్ మస్తాన్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

బడేటి క్యాంపు కార్యాలయంలో

## పొట్టి శ్రీరాములు 125వ జయంతి వేడుకలు

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు



స్థానిక పవర్‌పేటలోని బడేటి క్యాంపు కార్యాలయంలో పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు. ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం తన ప్రాణాలను అర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు సేవలను స్మరించుకుంటూ, ఆయన చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఏలూరు నియోజకవర్గ శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) పాల్గొని మాట్లాడుతూ, పొట్టి శ్రీరాములు ఆంధ్రుల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచారని, ఆయన త్యాగం వల్లే ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందని తెలిపారు. ఆయన త్యాగస్ఫూర్తి నేటి తరానికి ఆదర్శంగా నిలవాలని, ప్రజాసేవలో నాయకులు అదే మార్గాన్ని అనుసరించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, ఎఎంసీ చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారథి, టిడిపి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొని అమరజీవి పొట్టి శ్రీరాములుకి ఘన నివాళులు అర్పించారు. నాయకులు ఆయన జీవితం, త్యాగం గురించి మాట్లాడి ఆయన చూపిన మార్గాన్ని అనుసరించాలని సంకల్పం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం ఎంతో గౌరవప్రదంగా, భావోద్వేగభరితంగా జరిగింది.

## ఏలూరులో జూన్ 3,4,5 తేదీల్లో ఏపీ రైతు సంఘం రాష్ట్ర మహాసభలు

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు



ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘము రాష్ట్ర 23వ మహాసభలు జూన్ 3,4,5 తేదీలలో ఏలూరులో నిర్వహించనున్నట్లు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి . కృష్ణయ్య , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె . ప్రభాకర్ రెడ్డి తెలిపారు. సోమవారం ఏలూరు పవర్‌పేటలోని అన్నే భవన్‌లో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో వారు ఈ విషయాన్ని వెల్లడించారు. జూన్ 3న వేలాది మంది రైతులతో భారీ రైతు ప్రదర్శన, బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. మూడు రోజుల పాటు సుమారు 500 మంది రైతు ప్రతినిధులతో ప్రతినిధుల సభ జరుగుతుందని చెప్పారు. రైతుల సమస్యలు, సాగునీటి ప్రాజెక్టులు తదితర అంశాలపై సదస్సులు, సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహిస్తామని వివరించారు. యుద్ధ పరిస్థితుల కారణంగా ఎగుమతులు ప్రభావితమై రాష్ట్రంలోని ఆక్వా, మామిడి, మొక్కజొన్న, పొగాకు వంటి పంటల రైతులు నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అన్ని పంటలకు కనీస మద్దతు ధరలు అమలు చేయాలని, ధరల స్థిరీకరణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే పరిశ్రమలు, రహదారుల పేరుతో రైతుల భూములను బలవంతంగా స్వాధీనం చేసుకోవడం ఆపాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి కె . శ్రీనివాస్ , జిల్లా అధ్యక్షులు కట్టా భాస్కర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## "రామ్ రాజ్ కాటన్ "నూతన వస్త్ర దుకాణం ప్రారంభం

ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు



నగరంలో పత్తేబాధ ప్రాంతంలో ప్రముఖ వస్త్ర సంస్థ రామ్ రాజ్ కాటన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రెండవ నూతన షోరూమ్‌ను సోమవారం నాడు బడేటి చంటి ఘనంగా ప్రారంభించారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి స్థానిక ప్రజలు, వ్యాపారవేత్తలు మరియు సంస్థ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా రామ్ రాజ్ కాటన్ ఏపీ ఏరియా మేనేజర్ ఉదయ భాస్కర్ మాట్లాడుతూ సంస్థ దేశవ్యాప్తంగా సుమారు 350కు పైగా షోరూమ్‌లను విజయవంతంగా నిర్వహిస్తున్నదని తెలిపారు. అలాగే ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల్లో కలిపి 52 షోరూమ్‌లు కార్యకలాపాలు కొనసాగిస్తున్నాయని వివరించారు. వినియోగదారులకు నాణ్యమైన వస్త్రాలను అందించడం సంస్థ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. కొత్తగా ప్రారంభించిన ఈ షోరూమ్‌లో పెద్దలు, మహిళలు, చిన్నపిల్లలు అందరికీ అనుకూలంగా వివిధ రకాల వస్త్రాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ముఖ్యంగా సంప్రదాయ ధోతీలు, కాటన్ వస్త్రాలు, షర్టింగ్, రెడీమేడ్ దుస్తులు వంటి అనేక రకాల వస్త్రాలను సరసమైన ధరల్లో అందిస్తున్నామని చెప్పారు. నాణ్యతతో పాటు తక్కువ ధరల్లో మంచి వస్త్రాలను అందించడం ద్వారా ప్రజల ఆదరణ పొందాలని సంస్థ ఆశిస్తున్నదని తెలిపారు. ప్రారంభోత్సవానికి విచ్చేసిన ప్రజలకు, అభిమానులక వ్యాపార భాగస్వాములకు సంస్థ తరపున ఆయన కృత జ్ఞతలు తెలిపారు. కొత్త షోరూమ్ ప్రారం భంతో ఏలూరు నగర ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించే అవకాశం కలిగిందని నిర్వాహకులు తెలిపారు.

## రైతులకు అందుతున్న పథకాలపై ఇంటింటి సర్వే

ప్రజాభూమి ప్రతినిధి - ఆగిరిపల్లి



ఆగిరిపల్లి మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాల పరిధిలో రైతులకు అందుతున్న ప్రభుత్వ పథకాలపై రైతన్నా మీకోసం ఇంటింటి సర్వే ప్రారంభమైనట్లు మండల వ్యవసాయాధికారిణి జె. భవాని తెలిపారు. సోమవారం బొద్దనపల్లి గ్రామంలో జరుగుతున్న సర్వేను ఆమె పరిశీలించారు. గ్రామ వ్యవసాయ మరియు ఉద్యాన సహాయకులు రైతుల ఇళ్లకు వెళ్లి అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్, బిందు సేద్యం, సబ్సిడీ విత్తనాలు వంటి పథకాలపై వివరాలు సేకరిస్తున్నారు. పథకాల అమలులో రైతులకు ఎదురయ్యే సమస్యలను ప్రత్యేక యాప్‌లో నమోదు చేస్తారని, అదే యాప్ ద్వారా వాతావరణం, తెగుళ్లు-పురుగులు, మార్కెట్ సమాచారాన్ని రైతులు తెలుసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాల సిబ్బంది ప్రతి రైతు వివరాలను ఖచ్చితంగా యాప్‌లో నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్‌కే బాధ్యులు కె. సూర్య కౌషిక్, టీడీపీ మండల అధ్యక్షులు ఎన్. వేణు, పీఏసీఎస్ అధ్యక్షులు హరిబాబు మరియు రైతులు పాల్గొన్నారు.

## కొత్తపేట బజారులో... గొంతు ఎండుతోంది

ప్రజా ప్రతినిధి - ఆగిరిపల్లి



ఏలూరు జిల్లా ఆగిరిపల్లి గ్రామంలోని వరాహ పుష్కరణి సమీపంలో ఉన్న కొత్తపేట బజారులో కొన్ని నెలలుగా తాగునీటి సరఫరా సక్రమంగా లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు వాపోతున్నారు. పబ్లిక్ టాపులు, ఇళ్ల కుళాయిలలో నీరు సరిగా రాకపోవడంతో కుటుంబ అవసరాలకు కూడా సరిపడడం లేదని వారు చెబుతున్నారు. ఉదయం కొద్దిసేపు వస్తే సాయంత్రానికి పూర్తిగా ఆగిపోతుందని, వచ్చిన నీరు కూడా అరకొరగా ఉండటంతో ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. ముఖ్యంగా గత పది రోజులుగా పరిస్థితి మరింత దిగజారడంతో తాగునీటి కోసం తీవ్రంగా ఇబ్బంది పడుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యపై పలుమార్లు సంబంధిత అధికారులకు, వార్డు సభ్యులకు తెలియజేసినా ఇప్పటివరకు ఎలాంటి పరిష్కారం కనిపించలేదని వాపోతున్నారు. వేసవికాలం దగ్గర పడుతున్న నేపథ్యంలో పరిస్థితి మరింత క్లిష్టంగా మారుతుందేమోనని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తాగునీటితో పాటు పశువులకు నీరు పెట్టడానికీ ఇబ్బందులు ఎదురవుతున్నాయని గ్రామస్తులు చెబుతున్నారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి కొత్తపేట బజారు ప్రాంతంలో నీటి సరఫరా వ్యవస్థను పరిశీలించి పబ్లిక్ టాపులు, ఇళ్ల కుళాయిలకు తాగునీరు సక్రమంగా అందేలా తక్షణ చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## పరీక్షా కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు.



ప్రజాభూమి ప్రతినిధి-పెదపాడు

పెదపాడు లోని 10 వ తరగతి పరీక్ష కేంద్రం వద్ద పోలీస్ బందోబస్తు నిర్వహిస్తున్నారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులను క్షుణ్ణంగా పరిశీలించి పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించిన పెదపాడు ఎస్సై ఆర్ శ్రీను. పరీక్ష కేంద్రం వద్ద ఏటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాటుచేసిన ఎస్సై ఆర్ శ్రీను. పరీక్షకు హాజరంగ విద్యార్థులు ఒత్తిడి లోను కాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలని విద్యార్థులకు నవ్వుతూ శుభాకాంక్షలు తెలిపిన ఎస్సై ఆర్ శ్రీను.

## శ్రీ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు జయంతి వేడుక



ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

స్థానిక శ్రీ వాసవి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతోత్సవం సోమవారం ఘనంగా జరిగింది. సంఘ అధ్యక్షులు రేపాక ప్రవీణ్ భాను, ఆర్యవైశ్య మహాసభ మాజీ రాష్ట్ర కార్యదర్శి నాలం బాపిరాజు పొట్టి శ్రీరాములు విగ్రహంకు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పొట్టి శ్రీరాములు త్యాగాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మామిడి బాబు, లీలామన్నారాయణ, మోటూరి వెంకట నరసింహమూర్తి, నంబూరి గంగా పవన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటో యూనియన్ డ్రైవర్లు నిబద్ధతతో ఉండాలి

-సిఐ బి వెంకటేశ్వరరావు



ప్రజా భూమి ప్రతినిధి-జీలుగుమిల్లి

ఆటో యూనియన్ డ్రైవర్లు నిబద్ధతో పనిచేస్తూ ఆదర్శంగా జగదంబ యూనియన్ ఉండాలని జీలుగుమిల్లి సిఐ బి వెంకటేశ్వరరావు అన్నారు. ఆటో యూనియన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభోత్సవం చేస్తూ మాట్లాడారు. డ్రైవర్లు యూనియన్ ధరించి ఉండాలని ఆయన అన్నారు. ఎస్సై క్రాంతి కుమార్ మాట్లాడుతూ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో సమాజ సేవలో పాల్గొనడం ఆనందదాయకమని అన్నారు. స్వచ్ఛంద కార్యక్రమంలో పాల్గొనడం కూడా మంచితనం అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు చిట్లూరి పుల్లారావు, ఉపాధ్యక్షులు జి నాగరాజు, కార్యదర్శి గుడ్ల రాంబాబు, వెండర్ నరసింహారావు, దారా మనోజు, వై శ్రీను, బేతంపూడి రవీంద్ర, జి జనార్ధన్, డి రామకృష్ణ, మర్రి జాను మోషే తదితరులు చలివేంద్ర కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అమరజీవి త్యాగం అజరామరం



ప్రజా భూమి ప్రతినిధి - ఆగిరిపల్లి

ఏలూరు జిల్లా ఆగిరిపల్లి పెద్ద కొరాయి సెంటర్‌లో గల మహాత్మా గాంధీ , పొట్టి శ్రీరాములు విగ్రహాల వద్ద సోమవారం అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతోత్సవాన్ని ఆగిరిపల్లి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చలవాది వెంకటరత్నం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు తెలుగు జాతి ఆత్మగౌరవం కోసం తన ప్రాణాలను అర్పించిన మహానుభావుడని, ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం చేసిన ఆయన నిరాహార దీక్ష చరిత్రలో చిరస్థాయిగా నిలిచిందని తెలిపారు. ఆయన త్యాగం తెలుగు ప్రజల గుండెల్లో ఎప్పటికీ అజరామరంగా నిలిచిపోతుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎం. శివరామమూర్తి, పాలూరి ప్రసాద్, జే. మారుతి, జే. వేణు, వై. రమేష్, సత్తు కోటేశ్వరరావు, పాతూరి రవి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి

కాకినాడ, తూర్పుగోదావరి 5

మంగళవారం 17, మార్చి 2026

# యూకే వి ఎస్ సి వనిత క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

ప్రజాభూమి ప్రతినిధి–పాలకొల్లు

యూకే వి ఎస్ సి వనిత క్లబ్ సభ్యుల ఉమెన్స్ డే సెలబ్రేషన్స్ చాలా ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి కీనోట్ స్పీకర్ గా వచ్చిన సైకాలజిస్ట్ హె.ద్ది లక్ష్మీ రావు స్త్రీల అభ్యున్నతి ఎలా సాధించాలో అందరికీ వివరించారు. అలాగే ఐదు మంది బ్రాహ్మణులకు 12 వేల రూపాయల విలువ గల నిత్యవసర వస్తువులు గవర్నర్ పెనుమాక రామ్మోహన్ రావు చేతుల మీదగా అందజేశారు, ఆ తర్వాత పారిశుద్ధ్య కార్మికులకు చీరలు గొడుగులు ఇచ్చి డాక్టర్ ముచ్చర్ల సంజయ్ చేతుల మీదగా సన్మానం జరిగింది. ఫస్ట్ లేడీ పెనుమాక అంజలి గారి చేతుల మీదగా మూడు సైకిళ్లు నిరుపేద, చదువుకునే బాలికలకు మరియు స్త్రీలకు నాలుగు కుట్టు మిషన్లు, ఒక గ్రైండర్ ఇవ్వటం జరిగింది. తదనంతరం డాక్టర్ సిరిగినీడి రాజ్యలక్ష్మి మాట్లాడుతూ అందరూ సఖ్యతతో ఉండాలని కలిసిమెలిసి ఉంటే సమాజం బాగుంటుంది అని సందేశం ఇచ్చారు, అలాగే రీజనల్ చైర్మన్ మంగిన అరుణ మరియు అతిధుల అందరి సమక్షంలో జేఏసీ నేషనల్ డైరెక్టర్ రేపాక మీనా, డాక్టర్ జై దుర్గ దేవి రుద్రరాజు, డాక్టర్ జక్కంపూడి సుభాషిని, యు. వి హారిక అసిస్టెంట్ బ్యాంక్ మేనేజర్, గవర్నమెంట్ టీచర్ కె.వి పద్మావతి కి సన్మానం చేయడం



జరిగింది. తదనంతరం పిల్లలు పెద్దలు అందరూ ఆటపాటలతో అలరించారు. ఈ సేవా కార్యక్రమాలు వినోద కార్యక్రమాలు సందేశాత్మక ప్రోగ్రామ్స్ చాలా బాగా జరిగాయని యునైటెడ్ కాపు వనిత సర్వీస్ క్లబ్ ప్రెసిడెంట్ డాక్టర్ కావలి మౌని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కటికి అర్చన, ట్రెజరర్ తోట గాయత్రి, ఫాస్ట్ ప్రెసిడెంట్ యామన విజయలక్ష్మి, సిద్ది రెడ్డి శైలజా రాణి, దేవరపు కాంచనమాల,త్సవట్లపల్లి నాగమణి, యాళ్ల వరలక్ష్మి దేవి,వర్ధినిడి సుజాత,కొత్తపల్లి పద్మ,మల్లిపూడి లక్ష్మి,మోర్తా కుసుమ, దేవరపు రామలక్ష్మి, గంధం మణి,గుండుమోగుల భారతి గుణ్ణం సూర్యావతి,అడబాల జ్యోతి, దుర్గా భవాని ఇంకా బోర్డు మెంబర్స్ యూకే వి ఎస్ సి వనిత క్లబ్ సభ్యుల ఉమెన్స్ డే సెలబ్రేషన్స్ చాలా ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి కీనోట్ స్పీకర్ గా వచ్చిన సైకాలజిస్ట్ హె.ద్ది లక్ష్మీ రావు గారు స్త్రీల అభ్యున్నతి ఎలా సాధించాలో అందరికీ వివరించారు. అలాగే ఐదు మంది బ్రాహ్మణులకు 12 వేల రూపాయల విలువ గల నిత్యవసర వస్తువులు గవర్నర్ పెనుమాక రామ్మోహన్ రావు చేతుల మీదగా అందజేశారు, ఆ తర్వాత పారిశుద్ధ్య కార్మికులకు చీరలు గొడుగులు ఇచ్చి డాక్టర్ ముచ్చర్ల సంజయ్ చేతుల మీదగా సన్మానం జరిగింది. ఫస్ట్ లేడీ పెనుమాక అంజలి చేతుల మీదగా మూడు సైకిళ్లు నిరుపేద, చదువుకునే బాలికలకు మరియు స్త్రీలకు నాలుగు కుట్టు మిషన్లు, ఒక గ్రైండర్ ఇవ్వటం జరిగింది. తదనంతరం డాక్టర్ సిరిగినీడి రాజ్యలక్ష్మి మాట్లాడుతూ అందరూ సఖ్యతతో ఉండాలని కలిసిమెలిసి ఉంటే సమాజం బాగుంటుంది అని సందేశం ఇచ్చారు, అలాగే రీజనల్ చైర్మన్ మంగిన అరుణ మరియు అతిధుల అందరి సమక్షంలో జేఏసీ నేషనల్ డైరెక్టర్ రేపాక మీనా, డాక్టర్ జై దుర్గ దేవి రుద్రరాజు, డాక్టర్ జక్కంపూడి సుభాషిని, యు. వి హారిక అసిస్టెంట్ బ్యాంక్ మేనేజర్, గవర్నమెంట్ టీచర్ కె.వి పద్మావతి కి సన్మానం చేయడం జరిగింది. తదనంతరం పిల్లలు పెద్దలు అందరూ ఆటపాటలతో అలరించారు. ఈ సేవా కార్యక్రమాలు వినోద కార్యక్రమాలు సందేశాత్మక ప్రోగ్రామ్స్ చాలా బాగా జరిగాయని యునైటెడ్ కాపు వనిత సర్వీస్ క్లబ్ ప్రెసిడెంట్ డాక్టర్ కావలి మౌని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కటికి అర్చన, ట్రెజరర్ తోట గాయత్రి, ఫాస్ట్ ప్రెసిడెంట్ యామన విజయలక్ష్మి, సిద్ది రెడ్డి శైలజా రాణి, దేవరపు కాంచనమాల,త్సవట్లపల్లి నాగమణి, యాళ్ల వరలక్ష్మి దేవి,వర్ధినిడి సుజాత,కొత్తపల్లి పద్మ,మల్లిపూడి లక్ష్మి,మోర్తా కుసుమ, దేవరపు రామలక్ష్మి, గంధం మణి,గుండుమోగుల భారతి గుణ్ణం సూర్యావతి,అడబాల జ్యోతి,దుర్గా భవాని ఇంకా బోర్డు మెంబర్స్ యూకే వి ఎస్ స్సీ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

## సంతాన సాఫల్య ఉచిత శిబిరానికి మంచి స్పందన



ప్రజాభూమి ప్రతినిధి–తాళ్లపూడి

సంతాన లేమితో బాధపడే వారికి వేలాది రూపాయలు ఖర్చు చేసి కారణాలు వెల్లడించే వైద్య పరిక్షలు ఉచితంగా చేయించే విధంగా తాళ్లపూడి లోని శ్రీ సాయి స్ఫూర్తి ఆస్పత్రి చేపట్టిన ఉచిత వైద్య పరీక్షల శిబిరాన్ని 100 మందికి పైగా వినియోగించు కున్నారు. వివిధ ప్రాంతాల్లో గల ఒయాసిస్ సంతాన సాఫల్య కేంద్రం డాక్టర్లు సిబ్బంది, సాయి స్ఫూర్తి యాజమాన్యం సి.ఈ.ఓ గూడ విజయ రాజు, మేనేజింగ్ పార్టనర్ సుధీర్, సిబ్బంది ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్నారు.

## జగ్గంపేటలో పోలీస్ పెట్రోల్ బంక్‌ను ప్రారంభించిన జిల్లా ఎస్పీ బిందు మాధవ్



ప్రజాభూమి ప్రతినిధి–కాకినాడ

కాకినాడ జిల్లా జగ్గంపేట పట్టణంలో ప్రజలకు సౌకర్యంగా ఇంధనం అందుబాటులో ఉండేలా ఏర్పాటు చేసిన పోలీస్ పెట్రోల్ బంక్ ను సోమవారం జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన ఇంధనం సరైన కొలతలతో, పారదర్శకంగా అందించడమే లక్ష్యంగా ఈ పెట్రోల్ బంక్‌ను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. జగ్గంపేట పరిసర ప్రాంతాల ప్రజలకు, వాహనదారులకు ఈ పెట్రోల్ బంక్ ఎంతో ఉపయోగకరంగా ఉండబోతుందని అన్నారు. అదే విధంగా ప్రజలకు మెరుగైన సేవలు అందించే దిశగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఇలాంటి సౌకర్యాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రజలు ఈ పెట్రోల్ బంక్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ శ్రీనివాస రావు, పెద్దాపురం సబ్ డివిజన్ ఇన్చార్జి అధికారి కె వి వి సత్యనారాయణ, ఎఆర్ డిఎస్పీ శ్రీహరిరావు మరియు పెద్దాపురం సబ్ డివిజన్ పోలీసు అధికారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతీ ఫిర్యాదుకు సమాధానం ఇవ్వాలి

- కలెక్టర్ షాన్ మోహన్
- పీజీఆర్ఎస్ కార్యక్రమానికి 498 అర్జీలు

ప్రజాభూమి ప్రతినిధి–కాకినాడ

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలలో అందిన అర్జీలను ఎప్పటికప్పుడు, నాణ్యతతో పరిష్కారించాలని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు. సోమవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో జిల్లా స్థాయి పీజీఆర్ఎస్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్, డీఆర్వో టి తిప్పే నాయక్, సీపీవో పీ త్రినాథ్, డీఎంహెచ్ఓ జె నరసింహ నాయక్, డీఎల్పీవో పి వాసుదేవరావు తదితర అధికారులతో కలిసి హాజరై, జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు, అర్జీలు



స్వీకరించారు. ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం, సమగ్రమైన విచారణ చేపట్టి తగిన పరిష్కారం అందించాలని ఆయా శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. బియ్యం కార్డు మంజూరు, కార్డులలోని పేర్లు మార్పులు చేర్పులు, పింఛన్లు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, మురికి కాలువలపై ఆక్రమణలు తొలగింపు, డ్రైన్, కాలువల్లో పూడిక తొలగింపు, పారిశుద్ధ్యం వంటి అంశాలపై మొత్తం 498 అర్జీలు అందాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నదన్నారు. ప్రజా సమస్యలపై పీజీఆర్ఎస్ కార్యక్రమంలో అందిన అర్జీలను నాణ్యతతో సకాలంలో పరిష్కరించాలన్నారు. వివిధ శాఖలో నమోదైన అర్జీలను సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి ఆ సమస్య మరల పునరావృతం కాకుండా అర్జీదారులకు సంతృప్తికరమైన పరిష్కారాలు చూపాలని జిల్లా కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. పరిష్కరించిన అర్జీల వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్లో నమోదు జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ లోని వివిధ విభాగాల అధిపతులు, తదితరులు పాల్గొన్నారు.

## ధ్యాన మందిర నిర్మాణం కరపత్రం ఆవిష్కరణ

ప్రజాభూమి ప్రతినిధి–ఉప్పలగుప్తం

డా. బి ఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఉప్పలగుప్తం మండలం లో ప్రముఖ బుద్దిస్ట్, మాజీ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్, మొనేటరింగ్ సభ్యులు అయితా బత్తుల రామేశ్వరారావు చేతులు మీదగా కరపత్రాన్నిఆవిష్కరించి, పలువురికి అందజేసి మనిషి యొక్క మనసును స్వాదినా పరుచుకుని స్వచ్ఛ పరుచు కున్నప్పుడే మానవునికి పరిపూర్ణ శాంతి ఆనందం బుద్ధ భగవాన్ ల వారి ధ్యాన యోగ, ఆధ్యాత్మిక ప్రక్రియలతో కలుగు తాయని, అందుకే వాటన్నిటిని ఒకచోట చేర్చి అందరికి అందుబాటులో ఉండాలన్న సంకల్పంతో బౌద్దరామం ఉండ్రా జవరంలో నిర్మిత మౌతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో దళిత నాయకులు, రేవు తిరుపతి రావు, విసికె పార్టీ



నాయకులు బొంతు రమణ, ముత్తా బత్తుల శ్రీను, గెద్దాడ బుద్దరాజు, పి. ఆనంద్, శ్యామ్, ఆర్.జగదీశ్, విజయ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# రైతన్న మీకోసం రైతులకు కరపత్రాలు అందజేత

ప్రజాభూమి ప్రతినిధి–చింతూరు

ఆత్మీయులైన అన్నదాతలకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రైతన్న మీకోసం అనే కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని నిమ్మల గూడెం గ్రామంలో ఏర్పాటుచేసిన స్థానిక రైతుల అవగాహన సదస్సులో టిడిపి మండల అధ్యక్షులు మొహమ్మద్ జమాల్ ఖాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాష్ట్రంలోని ప్రతి కర్షకుడి కష్టానికి ఫలితంగా వారితో కలిసి నడవాలని రాష్ట్ర ఆర్థిక సౌధానికి మూలస్తంభం వ్యవసాయ రంగమేనని వ్యవసాయం ఉద్యాన పశుసంవర్ధక మత్స్య రంగాలు రాష్ట్ర జిఎస్ డీపీలో 35 శాతం వరకు వాటా అందిస్తున్న రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను ముందుకు నడిపిస్తుందని అన్నారు. రాష్ట్రంలో ప్రతి



ఎకరాకు సాగునీరు అందించే దిశగా అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టులు ప్రభుత్వం పూర్తి చేస్తుందని సమర్ధ నీటి నిర్వహణలో అన్ని ప్రాజెక్టులు నింపుతారని సమాజంలో నేడు మారుతున్న ఆహార అలవాట్లకు అనుగుణంగా అన్నదాతలు సాగు పద్ధతులు మార్చుకోవాలని పంట మార్పిడి పాటిస్తూ చిరుధాన్యాలను రాగులు జొన్నలు సజ్జలు కొర్రలు వంటి వాటికి మళ్లీ ప్రజల్లో డిమాండ్ ఏర్పడిందని చిరుధాన్యాల సాగు మరింత పెంచాలని ప్రకృతిలో వచ్చే వాతావరణ మార్పులను తట్టుకునే పరిష్కారం మార్గంగా ప్రకృతి నేచర్ వ్యవసాయం పెద్ద ఎత్తున అందరూ చేపట్టాలని ఆయన ఈ సందర్భంగా రైతులకు విన్నవించారు. అనంతరం అన్నదాత సుఖీభవ లబ్ధిదారుల వద్దకు వెళ్లి రైతన్న మీకోసం కరపత్రాలను అందజేసి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ అధ్యక్షులు ఎండి జహంగీర్, ప్రధాన కార్యదర్శి మల్లెల్లి వెంకటేశ్వర్లు, నాయకులు పి సాల్మన్ రాజు, క్లస్టర్ ఇంచార్జ్ ఓబిళ్ళనేని నరసింహారావు చౌదరి, మంగ వేణి, కట్టా శంకర్, పొదిలి రామారావు, ఎస్ కే రియాజ్ వ్యవసాయ సహాయక కార్యదర్శి శివకృష్ణ పాల్గొన్నారు.

# జిల్లాలో ఘనంగా అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి వేడుకలు

- పొట్టి శ్రీరాములకు ఘన నివాళి అర్పించిన జిల్లా కలెక్టర్ షణ్మోహన్
- కాకినాడ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు

ప్రజాభూమి ప్రతినిధి–కాకినాడ

తెలుగు ప్రజలకు ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించడంలో తన జీవితాన్నే ఆత్మార్పణం చేసిన గొప్ప మహనీయుడు అమరజీవి పొట్టి శ్రీరాములు అని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ పేర్కొన్నారు. స్వాతంత్ర సమరయోధుడు, ఆంధ్ర రాష్ట్ర అవతరణ మూల పురుషుడు అమరజీవి పొట్టి శ్రీరాములు 125 జయంతి వేడుకలు సోమవారం జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కాకినాడ సీబీఎం స్కూల్ సెంటర్, ఫెలోషిప్ చర్చ్ వద్ద ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి జిల్లా కలెక్టర్ షణ్మోహన్, కాకినాడ పట్టణ శాసనసభ్యులు వనమాడి వెంకటేశ్వరరావు, మాజీమంత్రి చిక్కాల రామచంద్రరావు ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పొట్టి శ్రీరాములు 125వ జయంతి వేడుకలను జిల్లా అంతటా ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. తెలుగు ప్రజలకు కోసం తన జీవితాన్నే అర్పించిన స్వాతంత్ర్య సమరయోధులు, అమరజీవి పొట్టి శ్రీరాములు అన్నారు. 58 రోజుల ఆమరణ నిరాహార దీక్షతో ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధనకు బాటలు వేసిన పొట్టి శ్రీరాములు తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటారని ఆయన పేర్కొన్నారు. ఆయన చేసిన త్యాగ నిరతిని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఈ సందర్భంగా కాకినాడ పట్టణ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తెలుగు ప్రజలందరిని ఏకం



చేసిన మహోన్నత వ్యక్తి అమరజీవి పొట్టి శ్రీరాములని పేర్కొన్నారు. పొట్టి శ్రీరాములు 125వ జయంతి ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందన్నారు. రాష్ట్ర రాజధాని అమరావతిలో పొట్టి శ్రీరాముల గౌరవార్థం 58 అడుగుల ఎత్తైన విగ్రహాన్ని నేడు గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు ఆవిష్కరించనున్నారని ఆయన తెలిపారు. విగ్రహంతో పాటు స్మృతి వనం ఏర్పాటు కోసం ప్రభుత్వం 6.80 ఎకరాల స్థలాన్ని కేటాయించి పనులు చేపట్టిందన్నారు. ప్రత్యేక రాష్ట్రం సాధనలో పొట్టి శ్రీరాములు చేసిన త్యాగాన్ని భవిష్యత్ తరాలకు గుర్తుండేలా రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాలను రాష్ట్ర మంతటా నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. మాజీమంత్రి చిక్కాల రామచంద్ర రావు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం అమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన నిరాహార దీక్ష, ఆయన చూపిన త్యాగం తెలుగు ప్రజల చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. ప్రజల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమన్నారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారి జి.శ్రీనివాసరావు, సెట్రాజ్ సీఈవో కాశీవిశ్వేశ్వరరావు, కాకినాడ అర్బన్ తహశీల్దార్ వి.జితేంద్ర, ఎంహెచ్ఓ డా. పృధ్విచరణ్, ది యాంగ్ మన్ వైశ్య అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## ఆత్రేయపురంలో అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు



ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట

అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా ఆత్రేయపురం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీడీవో బి.కె.ఎస్.ఎస్. వెంకట రామన్ శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు ప్రజల స్వాభిమానానికి ప్రతీకగా నిలిచిన పొట్టి శ్రీరాములు ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం చేసిన నిరాహార దీక్ష, త్యాగం చరిత్రలో చిరస్మరణీయమని అన్నారు. ఆయన త్యాగ ఫలితంగానే తెలుగు ప్రజలకు ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో కె. రమేష్ బాబు, మండల విద్యాశాఖాధికారి పి.వి. ప్రసాదరావు, మండల పరిషత్ పరిపాలనాధికారి వి. రామ స్వరూప్, పంచాయితీ కార్యదర్శి కె. యశ్వంత్ కుమార్, గ్రామ సచివాలయ సిబ్బంది, విద్యాశాఖ సిబ్బంది, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది, మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

## విశ్వ జనని ఉగాది పురస్కారం అందుకున్న డా జొన్నకూటి.

ప్రజాభూమి ప్రతినిధి–తాళ్లపూడి



మండలంలోని పైడిమెట్ట గ్రామానికి చెందిన కవి, రచయిత, జర్నలిస్ట్, ప్రచురణ కర్త, ఉపాధ్యా యుడు, సామాజిక సేవా కార్యకర్త డా జొన్నకూటి ప్రమోద్ కుమార్ విశ్వ జనని ఉగాది పురస్కా రం అందుకున్నారు. విజయవాడ లోని సాయి తేజ ఫంక్షన్ హాల్ లో జరిగిన ఉగాది పురస్కార ప్రధానం వేడుకల్లో ప్రమోద్ ఈ పురస్కారాన్ని అందుకున్నారు. విశ్వ జనని అధ్యక్షులు బొగ్గారపు బ్రహ్మానందం ఆధ్వర్యంలో ఉభయ తెలుగు రాష్ట్రాలనుండి వివిధ రంగాలలో తమ సేవలను అందిస్తున్న దాదాపు 70 మందికి ఈ పురస్కారాలను అందచేశారు.

## ప్రశాంతంగా ప్రారంభమైన పది పరీక్షలు

– మొదటి రోజు 16 మంది గైర్హాజర్

ప్రజాభూమి ప్రతినిధి–తాళ్లపూడి



తాళ్లపూడి మండలంలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు సోమవారం నుండి ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. పరీక్షల కేంద్రలుగా తాళ్లపూడిలో శ్రీ పరస పద్మ రాజారావు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, వేగేశ్వరపురం కె ఎస్ ఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, మలకపల్లి మద్దుకూరి వేణుగోపాలకృష్ణ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏ మరియు బి కలిపి నాలుగు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఈ పరీక్షా కేంద్రాల్లో మొదటి రోజు 669 మంది విద్యార్థులు పరీక్షలు హాజరు కావలసి ఉండగా 653 మంది పరీక్షలు రాశారని 16 మంది ఆబ్సెంట్ అయ్యారని ఎంఈఓ బాలామణి తెలిపారు. డిపార్ట్మెంటల్ ఆఫీసర్లుగా వెంకటరత్నం, రాంబాబు, కె.ప్రసాద రావు, పి.సోమరాజు లు, రుక్మిణి దేవి, సుబ్బలక్ష్మి, శాంతకుమారి, పద్మావతి రూట్ ఆఫీసర్ గా నెహ్రూజి, కస్టడీయాన్ జి.మోహన్, సుబ్బలక్ష్మి లు వ్యవహరించారు. వుదయమే పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థుల హడావిడి ప్రారంభమైంది. మొదటి రోజు కావటంతో విద్యార్థులుతో పాటు వారి తల్లింతండ్రులు కూడా హాజరవ్వటం సందడిగా మారింది. తమకు ఏ రూమ్ కేటాయించారో చేసుకోవటంలో విద్యార్థులు హడావుడి పడ్డారు.

## ఎర్రవరంలో... రైతన్న మీకోసం



ప్రజాభూమి ప్రతినిధి–ఏలేశ్వరం

కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం ఏలేశ్వరం మండలం యర్రవరం గ్రామంలో శాసనసభ్యురాలు వరుపుల సత్యప్రభ రాజా ఆదేశాలు మేరకు రైతన్నా మీ కోసం ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి రైతు ఇంటికి వెళ్లి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు 5 సూత్రాలను, సాంకేతిక పరిజ్ఞానం, ప్రకృతి వైపరీత్యాల నుండి రక్షణ కల్పించడం,జల భద్రత, పంట ప్రణాళిక,ఆహర శుద్ధి, మరియు ప్రభుత్వ మద్దతు అలాగే మూడవ విడత అన్నదాత సుఖీభవ నిధులు రైతులకు జమజేయడం జరిగింది.రైతులు అందరూ హర్షం వ్యక్తం చేసి ఈ కూటమి ప్రభుత్వం మంచి ప్రభుత్వం మరల మరలా రావాలని రైతులు మాటల్లో తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బస్సా ప్రసాద్ మైరాల కనకారావునీటి సంఘం వైస్ చైర్మన్ చిలకమర్తి మునియ్య గారు, గంగిరెడ్ల మణికంఠ గారు, ఆకుల నాని గారు, రైతు సేవా కేంద్రం అధికారులు, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తాళ్లపూడి లో ఘనంగా పొట్టిశ్రీరాములు జయంతి



ప్రజాభూమి ప్రతినిధి–తాళ్లపూడి

భాష ప్రయుక్త రాష్ట్రం కోసం అసువులు బాసిన అమరజీవి పొట్టి శ్రీరాములు 125 వ జయంతి సంధర్భం గా తాళ్లపూడి లో ఆర్యవైశ్య సంఘం, మండల ఆర్యవైశ్య సంఘ అద్వర్యం లో ఆర్యవైశ్య సత్రం వద్ద గల పొట్టిశ్రీరాములు, మహాత్మ గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సంఘ ప్రతినిధులు యాండపల్లి శేఖర్, అప్పన గుప్తా, ఉప సర్పంచ్ జగదీష్, గోకవరపు మాణిక్యం, చిట్టూరి వెంకట్రాజు, చెక్క నాగేశ్వరరావు, కంకిపాటి వినయ్, యలమర్తి వెంకటేశ్వరరావు, ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు. కాగా మలకపల్లి లో మండల ఆర్యవైశ్య సంఘ నాయకులు, సభ్యులు అద్వర్యం లో పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూల మాలలు వేశారు.

ప్రజాభూమి

అనంతపురం,శ్రీసత్యసాయి జిల్లా 6

మంగళవారం 17 మార్చి 2025

## అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు 125వ జయంతి వేడుకలు



ప్రజా భూమి, ప్రతినిధి అనంతపురం

అనంతపురం నగరంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలోని డిపిఆర్సి భవనంలో సోమవారం అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జడ్పి చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, ఆర్టీసీ జోనల్ ఛైర్మన్ పూల నాగరాజు, రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు పి.వెంకటప్ప, మార్కెట్ యార్డు ఛైర్ పర్సన్ బల్లాపల్లవి, డిఆర్ఓ ఏ.మలోల, రాప్తాడు జడ్పిటిసి చంద్ర, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి జిల్లా కలెక్టర్, జడ్పి చైర్ పర్సన్, ఎమ్మెల్యే, ఆర్టీసీ జోనల్ ఛైర్మన్, రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు, తదితరులు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ కమిషనర్ జశ్వంత్ రావు, కలెక్టరేట్ కోఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ యుగేశ్వరిదేవి, ఐ.అండ్.పీఆర్ డిఐపిఆర్ఓ బాలకొండయ్య, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## సజావుగా పదవ తరగతి పరీక్షలు: జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

జిల్లాలో సజావుగా, ప్రశాంతంగా పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను నిర్వహించడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పేర్కొన్నారు. సోమవారం అనంతపురం నగరంలోని రాజేంద్ర మున్సిపల్ హైస్కూల్ లో నిర్వహిస్తున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈనెల 16వ తేదీ నుంచి ఏప్రిల్ 1వ తేదీ వరకు జిల్లాలో 143 పరీక్ష కేంద్రాల్లో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను నిర్వహించడం జరుగుతోంది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎలాంటి లోటుపాట్లు లేకుండా పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను పకడ్బందీగా ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కి తావు లేకుండా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

## ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన వ్యక్తి పొట్టి శ్రీరాములు



ప్రజాభూమి, ఎన్ పి కుంట

ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుడు పొట్టి శ్రీరాములు 125వ జయంతి వేడుకలు సోమవారం తహసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ దేవేంద్ర నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అమరజీవి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం జీవితాన్ని అంకితం చేసిన పొట్టి శ్రీరాములు త్యాగస్ఫూర్తిని తెలియజేశారు ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం పొట్టి శ్రీరాములు 58 రోజులపాటు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణత్యాగం చేశారని గుర్తు చేశారు. ఆయన త్యాగం తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది షేక్షావలి , రఘు, నాగరాణి, అనూష, దీపిక, రూప పాల్గొన్నారు

## పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన తహసిల్దార్



ప్రజాభూమి ఎన్ పి కుంట

పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని తహసిల్దార్ దేవేంద్ర నాయక్ పరిశీలించారు పరీక్షా కేంద్రంలో మొత్తం 173 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నట్లు తెలిపారు వారికి ఎటువంటి ఇబ్బంది లేకుండా పరీక్షలు రాయడానికి ఏర్పాటుచేసిన వసతులను పరిశీలించారు పదవ తరగతి ప్రశ్నాపత్రాల భద్రతలను పరిశీలించారు ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది షేక్షావలి ఏఎస్ఐ కిషోర్‌రెడ్డి మహిళా పోలీస్ లలిత ఉన్నారు

## మజ్జిగ కేంద్రం ప్రారంభం



ప్రజాభూమి, హిందూపురం టౌన్

సద్గురు శ్రీ యోగి నారాయణ సేవా సమితి ఆధ్వర్యంలో సోమవారం మజ్జిగ కేంద్రాన్ని ప్రారంభించారు. పట్టణంలోని కేవిఆర్ ఫంక్షన్ హాలు సమీపంలో ఈ కేంద్రాన్ని ప్రారంభించినట్లు సద్గురు యోగి నారాయణ సేవా సమితి అధ్యక్షులు రవిశంకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రస్తుత వేసవి దృష్ట్యా ఎండలు తీవ్రం కావడంతో ఈ మజ్జిగ కేంద్రాన్ని ప్రారంభించినట్లు చెప్పారు. ఎంతోమంది పనుల నిమిత్తం వస్తుంటారని, ఎండు వేడిమి ఇబ్బందులు పడకూడదన్న ఉద్దేశంతో మజ్జిగ పంపిణీ చేయాలని సంకల్పించుకొని కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కేంద్రాన్ని 120 రోజుల పాటు కొనసాగిస్తామని తెలిపారు. ప్రతిరోజు చేయాలని దృఢ సంకల్పంతో ఈరోజు మొదలు పెట్టడం జరిగింది. తొలిరోజు తన కుమార్తె రుచిత సేవాకర్తగా కేంద్రాన్ని ప్రారంభించినట్లు చెప్పారు. ఇప్పటికే తమ సేవా సమితి ఆధ్వర్యంలో ప్రతిరోజూ మధ్యాహ్నం ఉచిత భోజన కార్యక్రమాన్ని నిర్వహిస్తుండగా తాజాగా మజ్జిగ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ మజ్జిగ కేంద్రం మధ్యాహ్నం 12 గంటల నుండి అందుబాటులో ఉంటుందని తెలిపారు. అన్నదానంతో పాటు ఈ మజ్జిగ కేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గొల్లన్న, రాజ్యలక్ష్మి మోహన్, వెంకటరామప్ప, గజేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ ఏజెన్సీలో ఆకస్మిక తనిఖీ



ప్రజాభూమి, హిందూపురం టౌన్

పట్టణంలోని సిరి నరసింహ గ్యాస్ ఏజెన్సీని సోమవారం డిప్యూటి తహసీల్దార్ మైనుద్దీన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏజెన్సీలో గ్యాస్ సిలిండర్ల నిల్వ విధానం, భద్రతా ప్రమాణాలు, వినియోగదారులకు అందిస్తున్న సేవల నిర్వహణపై ఆయన సమీక్ష నిర్వహించారు. అనంతరం సిలిండర్ల నిల్వ ప్రాంతం, రక్షణ పరికరాల అమలు, గ్యాస్ బుకింగ్, సరఫరా విధానాలను పరిశీలించారు. వినియోగదారులకు సమయానికి సిలిండర్లు అందుతున్నాయా, బుకింగ్ ప్రక్రియలో ఎలాంటి సమస్యలు ఉన్నాయా అనే అంశాలపై సిబ్బందిని ప్రశ్నించారు. రికార్డులు, స్టాక్ వివరాలను కూడా పరిశీలించారు. గ్యాస్ సిలిండర్ల నిర్వహణలో ఎటువంటి నిర్లక్ష్యం ఉండకూడదని, భద్రతా నిబంధనలను కచ్చితంగా పాటించాలని సిబ్బందికి మైనుద్దీన్ సూచించారు. వినియోగదారుల ఫిర్యాదులు వచ్చిన వెంటనే స్పందించి పరిష్కరించాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సేవలు అందించాలని ఏజెన్సీ నిర్వాహకులకు ఆదేశించారు.

# పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని చమన్ సాబ్ రంజాన్ తోఫా కార్యక్రమం



ప్రజా భూమి, ప్రతినిధి అనంతపురం

అనంతపురం నగరం జిల్లా పరిషత్ ప్రాంగణంలోని చమన్ సాబ్ కళావేదికలో అత్యంత ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని చమన్ సాబ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చమన్ సాబ్ సతీమణి రమీజా బేగం వారి కుమారుడు, టీడీపీ యువ నాయకుడు, నూర్బాషా దూదేకుల సంఘం అధికార ప్రతినిధి డాక్టర్ ఉమర్ ముక్తార్ నిర్వహించారు. ఈ సందర్భంగా అనంతపురం నగరం పరిసర ప్రాంతాల నుండి వచ్చిన 3000 పేద కుటుంబాలకు చమన్ సాబ్ రంజాన్ తోఫాగా నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమానికి పెద్ద ఎత్తున ప్రజలు హాజరై రంజాన్ స్ఫూర్తిని ప్రతిబింబించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ, అనంతపురం అర్బన్ శాసనసభ్యులు దగ్గుపాటి ప్రసాద్, టీడీపీ జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు, ఉర్దూ అకాడమీ చైర్మన్ ఫారూక్ షిబ్లీ పాల్గొన్నారు. అలాగే టీడీపీకి చెందిన సీనియర్ నాయకులు పార్టీ శ్రేణులు కూడా పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ చమన్ సాబ్ తనతో అనుబంధం ఎంతో ప్రత్యేకమని తెలిపారు. ప్రజల పట్ల చమన్ సాబ్ కి ఉన్న సేవాభావం అందరికీ ఆదర్శమని అన్నారు. ఎంపీ అంబిక మాట్లాడుతూ కీర్తిశేషులు చమన్ సాహెబ్ కుమారుడు పేదలకు సహాయం చేయడం గొప్ప వ్యక్తిత్వమని, తన తండ్రి మాదిరిగానే ఉన్నత అవకాశాలు లభించాలని ఆకాంక్షించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ముస్లింలకు ప్రత్యేక నిధులు కేటాయించారని, ముస్లిం సోదరుల సంక్షేమానికి ఎక్కువ కృషి చేస్తున్నారని, ముస్లిం మత పెద్దలకు గౌరవ వేతనాన్ని ఇస్తున్నారని, ప్రతి ముస్లిం అభివృద్ధి చెందడానికి తన వంతు కృషి చేస్తానని తెలియజేశారు. ప్రతి ముస్లిం తన పిల్లలను చక్కగా చదివించి అన్ని రంగాల్లో రాణించాలని, మైనార్టీలకు రాజకీయంగా ఆర్థికంగా అభివృద్ధి చెందాలని రంజాన్ పండుగ సందర్భంగా తెలియజేశారు. ప్రజలందరూ రంజాన్ చక్కగా, ఆనందంగా చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులతో పాటు, అనంతపురం టీడీపీ జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు, ఉర్దూ అకాడమీ చైర్మన్ ఫారూక్ షిబ్లీ మాట్లాడుతూ చమన్ సాబ్ సేవలను స్మరించుకుంటూ ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్తున్న డాక్టర్ ఉమర్ ముక్తార్ నీ అభినందించారు. చిన్న వయసులోనే వేలాది కుటుంబాలకు సేవ చేస్తూ సమాజంలో మంచి మార్పు తీసుకురావడం ప్రశంసనీయమని వారు పేర్కొన్నారు. చమన్ సాబ్ సేవా స్ఫూర్తిని కొనసాగిస్తూ భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని చమన్ భార్య రమీజా బేగం, డాక్టర్ ఉమర్ ముక్తార్ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, వెంకటేశ్వర్ రెడ్డి, బంధుకు రాజా, సాయి, లవ్ కుమార్, సామాజిక కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ప్రశాంతంగా ప్రారంభమైన పది పరీక్షలు

**• అన్ని కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు • కేంద్రాలను తనిఖీ చేసిన అధికారులు**



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం నియోజకవర్గం పదవ తరగతి పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. ప్రభుత్వ ఆదేశాల మేరకు అధికార యంత్రాంగం ముందస్తు చర్యలు తీసుకొని అన్ని పరీక్షా కేంద్రాల్లోనూ మౌలిక సదుపాయాలు కల్పించారు. హిందూపురం పట్టణంలోని 12 పరీక్షా కేంద్రాల్లో అధికారులు విద్యార్థులు పరీక్షలకు రాసేందుకు అవసరమైన చర్యలు తీసుకున్నారు. పట్టణ వ్యాప్తంగా 12 పరీక్ష కేంద్రాలకు 2895 మంది విద్యార్థులను కేటాయించగా 2854 మంది మొత్తంమీద 2254 అంది హాజరుకాగా 41 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. ఇందులో పట్టణంలోని మహాత్మా గాంధీ మున్సిపల్ ఉన్నత పాఠశాలకు 287 మందిని కేటాయించగా 279 మంది హాజరు కాగా 8 మంది విద్యార్థులు హాజరు కాలేదు. అజిజియా మున్సిపల్ ఉన్నత పాఠశాలలో 200 మందిని కేటాయించగా 197 మంది విద్యార్థులు హాజరై ముగ్గురు హాజరు కాలేదు. చిన్మయ విద్యాలయకు 250 మందిని కేటాయించగా 248 మంది హాజరై ఇద్దరూ హాజరు కాలేదు. చైతన్య పాఠశాలకు 250 మంది కేటాయించగా మొత్తం మీద విద్యార్థులు అందరూ హాజరయ్యారు. నారాయణ పాఠశాలకు 250 మందిని కేటాయించగా 243 మంది హాజరుకాగా ఏడుగురు గైర్హాజరయ్యారు. బాలయేసుకు బాలికల పాఠశాలకు 250 మందిని కేటాయించగా 246 మంది హాజరై నలుగురు హాజరు కాలేదు. రినొల్డ్ పాఠశాలకు 237 మందిని కేటాయించగా ఒక్కరు మాత్రమే హాజరు కాలేదు. పాంచజన్య బ్రిలియంట్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలకు కేటాయించగా 247 మంది హాజరై ముగ్గురు హాజరు కాలేదు. వేలాంగిని మాత పాఠశాలకు 260 మందిని కేటాయించగా 258 మంది హాజరై ఇద్దరు హాజరు కాలేదు. దీనికి తోడు దీప్తి ఇంగ్లీష్ మీడియం పాఠశాలకు 236 మందిని కేటాయించగా ఒకరు మాత్రమే హాజరు కాలేదు. కే. బసవన్నపల్లి ఉన్నత పాఠశాల కేంద్రంలో 190 మంది విద్యార్థులను కేటాయించగా 185 మంది విద్యార్థులు హాజరై ఐదుగురు హాజరు కాలేదు. అలాగే ఎల్.ఆర్.జి. విద్యాలయకు 235 మందిని కేటాయించగా 230 మంది హాజరై ఐదుగురు హాజరు కాలేదు. విద్యార్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసి అరగంట ముందుగానే పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించారు. తొలి రోజు కావడంతో విద్యార్థులను పాటు తల్లిదండ్రులు కూడా రావడంతో ఆయా పరీక్ష కేంద్రాలు కిక్కిరిసిపోయాయి. అన్ని పరీక్షా కేంద్రాల్లో తాగునీటి సౌకర్యంతో పాటు వైద్య వైద్య సేవలను సైతం అందుబాటులో ఉంచారు. పలు పరీక్షా కేంద్రాలను మండల విద్యాశాఖ అధికారి గంగప్పతో పాటు పలువురు అధికారులు తనిఖీ చేశారు.



# మహిళా దినోత్సవ వేడుకల్లో గర్భిణీలకు శ్రీమంతం నిర్వహించిన మంత్రి సత్య కుమార్ యాదవ్

ప్రజా భూమి, ధర్మవరం

ధర్మవరం పట్టణం తిక్క స్వామి నగర్లో గల టీటీడీ కళ్యాణమండపంలో సోమవారం నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో జనసేన పార్టీ నాయకులు చిలకం మధుసుధన్ రెడ్డితో కలిసి రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్య కుమార్ యాదవ్ పాల్గొన్నారు. మహిళలకు సమాజంలో సమాన గౌరవం, సమాన అవకాశాలు కల్పించాలనే సంకల్పంతో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా కార్యక్రమంలో ఒక ప్రత్యేకమైన ఘట్టంగా గర్భిణీ స్త్రీలకు సంప్రదాయబద్ధంగా శ్రీమంతం కార్యక్రమాన్ని నిర్వహించారు. మంత్రి సత్య కుమార్ యాదవ్ స్వయంగా గర్భిణీలకు ఆశీర్వాదాలు అందిస్తూ, వారి ఆరోగ్య పరిరక్షణకు అవసరమైన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. మంత్రి సత్య కుమార్ యాదవ్ పేర్కొంటూ... గర్భధారణ సమయంలో తల్లుల ఆరోగ్యం అత్యంత కీలకమని, ఆరోగ్యకరమైన తల్లి ఉంటేనే ఆరోగ్యకరమైన బిడ్డ జన్మిస్తుంది అని తెలిపారు. గర్భిణీలు పోషకాహారం తీసుకోవడం, వైద్యుల సూచనలు తప్పనిసరిగా పాటించడం, నిరంతరం వైద్య పరీక్షలు చేయించుకోవడం ఎంతో అవసరమని ఆయన సూచించారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉన్న వైద్య సేవలను వినియోగించుకోవాలని గర్భిణీలకు మంత్రి సూచించారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ...మన సమాజంలో మహిళల ప్రాధాన్యత ఎంతో గొప్పదని, మహిళల గౌరవం, సాధికారత భారతీయ సంస్కృతిలో వేల ఏళ్లుగా ఉన్న విలువలని పేర్కొన్నారు. ఈ రోజు దేశంలో మహిళలు అత్యున్నత పదవుల్లో సేవలు అందిస్తున్నారని మంత్రి తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో వంగలపూడి అనిత హోం శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారని, కేంద్రంలో నిర్మలా సీతారామన్ ఆర్థిక శాఖ మంత్రిగా పలు బడ్జెట్లను ప్రవేశపెట్టి దేశ ఆర్థిక వ్యవస్థను సమర్థంగా ముందుకు నడిపిస్తున్నారని పేర్కొన్నారు. అలాగే దేశ అత్యున్నత రాజ్యాంగ పదవి అయిన రాష్ట్రపతి స్థానాన్ని ఒక గిరిజన మహిళ అయిన ద్రౌపది ముర్ము అలంకరించడం దేశానికి గర్వకారణమని మంత్రి తెలిపారు. విద్యకు ప్రతీకగా ఉన్న సరస్వతీదేవిని విద్యాశాఖ మంత్రితో పోల్చవచ్చని, ప్రజలను రక్షించే దుర్గామాతను రక్షణ శాఖతో పోల్చవచ్చని ఆయన వివరించారు. అంటే ముఖ్యమైన శాఖలన్నీ పురాణ కాలం నుంచే మహిళల చేతుల్లో ఉన్నాయని మన సంస్కృతి చెబుతోందని మంత్రి తెలిపారు. కేంద్రంలో నరేంద్ర మోడీ నాయకత్వంలోని ప్రభుత్వం మహిళల సాధికారత కోసం కీలక నిర్ణయాలు తీసుకుంటోందన్నారు. ముఖ్యంగా ఇటీవల మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పించడం మహిళా సాధికారతకు చారిత్రాత్మక అడుగని పేర్కొన్నారు. స్థానిక సంస్థల్లోనే కాకుండా భవిష్యత్తులో అసెంబ్లీలు, పార్లమెంట్‌లలో కూడా మహిళలు పెద్ద సంఖ్యలో ప్రజాప్రతినిధులుగా అవతరించే అవకాశం కలిగిందని మంత్రి వివరించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందించడం, అనీమియా నివారణ చర్యలు, క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు, హెచ్‌పీవీ వ్యాక్సిన్ కార్యక్రమం వంటి చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ తన వ్యక్తిగత అనుభవాన్ని కూడా పంచుకున్నారు. చిన్నప్పుడు తన తల్లి క్యాన్సర్ వ్యాధి కారణంగా మరణించారని, తరువాత తనను పెంచిన అక్కకు కూడా బ్రెస్ట్ క్యాన్సర్ వచ్చిన అనుభవం తనను ఎంతో కలచివేసిందని తెలిపారు. ఆ అనుభవాలే తనను ఆరోగ్య రంగంలో ప్రత్యేకంగా క్యాన్సర్ నిరోధక చర్యలపై దృష్టిపెట్టేలా చేశాయని మంత్రి చెప్పారు. ఆరోగ్య శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా క్యాన్సర్ స్క్రీనింగ్ కార్యక్రమాలను ప్రారంభించడం తన ముఖ్య నిర్ణయాల్లో ఒకటని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఉచిత పరీక్షల ద్వారా ఓరల్ క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్ వంటి వ్యాధులను ముందుగానే గుర్తించే చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అలాగే క్యాన్సర్ చికిత్స కోసం రూ.25 లక్షల వరకు ఉచిత వైద్య సేవలు అందించే విధంగా ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి వివరించారు. అదే విధంగా రాష్ట్రంలో సమగ్ర క్యాన్సర్ చికిత్స కేంద్రాలను ఏర్పాటు చేసే పనులు కూడా వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. కర్నూలు, కడప, విశాఖపట్నం,ఒంగోలు, అనంతపురం, కాకినాడ వంటి ప్రాంతాల్లో ఆధునిక సదుపాయాలతో క్యాన్సర్ చికిత్స కేంద్రాలను ఏర్పాటు చేసే కార్యక్రమాలు జరుగుతున్నాయని మంత్రి వివరించారు. మహిళల ఆరోగ్యం,విద్య, ఆర్థిక స్వాతంత్ర్యం మరియు భద్రత -- ఈ నాలుగు అంశాలు కలిసి నిజమైన మహిళా సాధికారతకు దారి తీస్తాయని మంత్రి పేర్కొన్నారు. మహిళా దినోత్సవాన్ని ఒకరోజు మాత్రమే జరుపుకోవడం కాకుండా ప్రతి రోజూ మహిళలను గౌరవించే సంస్కృతి మనలో ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. మనం చూపే గౌరవం భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలవాలని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ఎన్డీఏ కూటమిబీజేపీ నాయకులు, మహిళా సంఘాల ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.





## కోడిపల్లిని ఎస్సీలకు రిజర్వు చేయాలి

### -కలెక్టరేట్ లో విన్నవించిన ఆర్.ఎస్.పి. నాయకులు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో లేపాక్షి మండలం కోడిపల్లి పంచాయతీని ఎస్సీ వర్గానికి కేటాయించాలని ఆర్ఎస్పీ నాయకులతో పాటు పంచాయతీకి చెందిన దళిత యువకులు విన్నవించారు. ఈ మేరకు సోమవారం పుట్టపర్తి కలెక్టరేట్ లో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆర్ఎస్పీ జిల్లా కార్యదర్శి ఏ. శ్రీనివాసులు మాట్లాడుతూ, పంచాయతీరాజ్ వ్యవస్థ పుట్టిన దగ్గర నుండి కోడిపల్లి పంచాయతీకి ఎస్సీ వర్గానికి కేటాయించలేదన్నారు. దీనివల్ల సర్పంచ్ పదవి ఎస్సీ వర్గానికి అవకాశం లేకుండా చేశారని పేర్కొన్నారు. కోడిపల్లి పంచాయతీకి నాలుగు గ్రామాలు ఉన్నాయని, అన్ని గ్రామాల్లోనూ అన్ని సామాజిక వర్గాలతో పాటు ఎస్సీ సామాజిక వర్గం కూడా అధికంగా ఉందన్నారు. పంచాయతీ మొత్తంలో 3150 ఓట్లు ఉండగా అందులో ఎస్సీ వర్గానికి సంబంధించి 600 ఓట్లు, ఓసి ఓట్లు 600 ఓట్లు, బీసీ ఓట్లు 1950 ఓట్లు ఉన్నాయని పేర్కొన్నారు. 600 ఓట్లు ఉన్న ఓసి, బిసి వర్గాలకు పంచాయతీకి హోదా కల్పించారని, ఎస్సీలకు ఎందుకు కల్పించలేదని వాపోయారు. అధికారులు ఈ పంచాయతీలో ఎస్సీ వర్గాన్ని తక్కువ అంచనా వేయడం జరిగిందని, రాబోయే ఎన్నికల్లో కోడిపల్లి పంచాయతీని తప్పకుండా ఎస్సీ వర్గానికి కేటాయించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దశలవారీగా ఆందోళనలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత సమైక్య నాయకులు ఎస్. నారాయణ, యూత్ నాయకులు హనుమంతు, కోడిపల్లి నాయకులు చెన్న కిష్టప్ప, రవి, మల్లికార్జున, మంజునాథ్, నారాయణప్ప, తిమ్మరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆరుగురు వచ్చారు.... అరగంటలో వెళ్లారు....

### ప్రజా ఫిర్యాదులపై నిర్లక్ష్యంగా అధికార యంత్రాంగం.....



ప్రజాభూమి, హిందూపురం టౌన్

ప్రజా సమస్యలను పరిష్కరించాలన్న ధృడ సంకల్పంతో ప్రభుత్వం ప్రతి సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమానికి మండల వ్యాప్తంగా అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాల్సి ఉంది. అయితే హిందూపురం మండల వ్యాప్తంగా ఉన్న అధికారులు ఏ ఒక్క సోమవారం కూడా పూర్తిస్థాయిలో హాజరు కాలేదు. సమస్యలను పరిష్కరించుకునేందుకు ప్రజలు జిల్లా కేంద్రాలకు వెళ్లి వ్యయప్రయాసాలకు గురి కాకూడదన్న ఉద్దేశంతో ప్రభుత్వం మండల కేంద్రాల్లో సైతం ప్రజా సమస్యల పరిష్కార వేదికను నిర్వహిస్తోంది. మండల స్థాయిలో పరిష్కారమయ్యే సమస్యలను అన్ని శాఖల అధికారులు హాజరై పరిష్కరించాల్సి ఉంది. అయితే సమస్యలను పరిష్కరించాల్సిన అధికారులు పూర్తిస్థాయిలో అందుబాటులో లేకపోవడంతో సమస్యలను ఎవరికి చెప్పుకోవాలో తెలియక ప్రజలు గందరగోళానికి గురవుతున్నారు. ఈ సోమవారం వచ్చింది ఆరుగురు అధికారులు మాత్రమే.... ఆ వచ్చిన అధికారులు సైతం అరగంటలో వెళ్లిపోయారంటే ప్రజా సమస్యలపై అధికారులకు ఎంత మాత్రం చిత్తశుద్ధి ఉందో అర్థమవుతోంది. ఉన్నతాధికారులు తగిన చర్యలు తీసుకుని ప్రజా సమస్యల పరిష్కార వేదికకు పూర్తిస్థాయిలో ఆయా శాఖల అధికారులు హాజరయ్యేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

**శాఖాపరమైన చర్యలు తీసుకుంటాం- వెంకటేష్ తహసిల్దార్**

ప్రతి సోమవారం జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి మండల వ్యాప్తంగా ఉన్న ప్రతి శాఖ అధికారి, అధికారి అందుబాటులో లేకుంటే ఆ శాఖ తరపున ఎవరైనా ఒకరు తప్పక హాజరు కావాల్సి ఉంది. అలా హాజరు కాని ఆయా శాఖలపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటాం

ప్రజాభూమి

వైఎస్ఆర్ కడప, శ్రీ అన్నమ్మయ్య 7

మంగళవారం 17 మార్చి 2025

# పది పరీక్షలకు పకడ్బందీ పోలీస్ నిఘా



మదనపల్లె ప్రజా భూమి ప్రతినిధి, జిల్లాలో సోమవారం ప్రారంభమైన పదో తరగతి పరీక్షలకు ఎస్పీ ఆదేశాల మేరకు పకడ్బందీగా పోలీస్ నిఘా ఏర్పాటు చేశారు. 144 సెక్షన్ ను అమల్లోకి తీసుకొచ్చి పరీక్షా కేంద్రాల పరిసరాల్లో ప్రజలు గుంపులుగా లేకుండా నిబంధనలు విధించారు. పరీక్ష కేంద్రాల వద్ద అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డ్రోన్ల ద్వారా పర్యవేక్షణ చేపట్టారు. సెల్‌ఫోన్లు, స్మార్ట్ వాచీలు వంటి ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతి నిరాకరించారు. విద్యార్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే పరీక్షా హాల్లోకి అనుమతించారు. పరీక్షలు జరిగే సమయంలో కేంద్రాల చుట్టుపక్కల ఉన్న జిరాక్స్ షాపులు, దుకాణాలను మూసివేయించారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా, పరీక్షా పత్రాల తరలింపునకు పటిష్టమైన ఎస్కార్ట్ వాహనాలు, మొబైల్ పెట్రోలింగ్ బృందాలను అప్రమత్తం చేశారు. పరీక్షలు సజావుగా సాగేందుకు విద్యార్థులు, తల్లిదండ్రులు పోలీసులకు సహకరించాలని అధికారులు కోరారు.

## ఒంటిమిట్టలో శాశ్వత నిత్యాన్నదాన పథకం ప్రారంభం

### -టీటీడీ ఛైర్మన్ బి.ఆర్. నాయుడు



ప్రజాభూమి, ఒంటిమిట్ట: కడప జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి ఆలయంలో భక్తుల సౌకర్యార్థం టీటీడీ కీలక నిర్ణయం తీసుకుంది. సోమవారం (మార్చి 16, 2026) టీటీడీ ఛైర్మన్ బి.ఆర్. నాయుడు చేతులమీదుగా ఇక్కడ శాశ్వత నిత్యాన్నదాన పథకాన్ని అధికారికంగా ప్రారంభించారు. తిరుమల తరహాలోనే ఒంటిమిట్టకు వచ్చే భక్తులకు కూడా ఇకపై ప్రతిరోజూ ఉచిత అన్నప్రసాద వితరణ అందుబాటులో ఉంటుంది. త్వరలో జరగనున్న శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై ఛైర్మన్ బి.ఆర్. నాయుడు అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో సమీక్ష నిర్వహించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, నీడ, క్యూలైన్ల నిర్వహణ పక్కాగా ఉండాలని ఆదేశించారు. ముఖ్యంగా శ్రీ సీతారాముల కళ్యాణోత్సవానికి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున, తగిన భద్రత మరియు వసతి ఏర్పాట్లు చేయాలని సూచించారు. అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం, ఛైర్మన్ స్వయంగా భక్తులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. వడ్డించిన ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించి, భక్తుల నుంచి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. సామాన్య భక్తులకు మెరుగైన సేవలు అందించడమే తమ బోర్డు ప్రథమ ప్రాధాన్యత అని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాజంపేట టీడీపి ఇన్చార్జ్ చమర్ది జగన్ మోహన్ రాజు, టీటీడీ ఉన్నతాధికారులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## గోమాతల సంరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

### గోశాల నిర్వాహకుడి విన్నపం



ప్రజాభూమి, సిద్ధవటం: మండలంలోని మొహిద్దీన్ సాహెబ్ పల్లె గ్రామంలోని ఆవుల మారెమ్మ గుట్టపై వెలసిన గోశాలలోని గోవుల సంరక్షణకు దాతలు, రైతులు ముందుకు రావాలని గోశాల నిర్వాహకులు లక్ష్మీ నరసింహ స్వామి కోరారు. సోమవారం సాయంత్రం గోశాల ప్రాంగణంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. గోశాలలో ఉన్న గోమాతలకు ప్రస్తుతం ఆహార కొరత ఏర్పడిందని కావున ఆహార కొరత కలగకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ముఖ్యంగా పల్లె ప్రాంతాల రైతులు, ప్రజాప్రతినిధులు మరియు ఒంటిమిట్ట మండల వాసులు స్పందించి గోవులకు అవసరమైన వరి గడ్డిని సమకూర్చాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా గోశాల అభివృద్ధికి, అలాగే గోవుల కోసం నిర్మించే పాగా (షెడ్) పనులకు దాతలు తమ వంతు ఆర్థిక సాయం అందించి సహకరించాలని కోరారు. మానవత్వంతో ముందుకొచ్చి మూగజీవాల ఆకలి తీర్చి, గోమాతల ఆశీస్సులు పొందాలని ఆయన పిలుపునిచ్చారు.

# అమరజీవి పొట్టి శ్రీరాములుకి ఘన నివాళి

### టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి ఎమ్మెల్యే మాధవి రెడ్డి



ప్రజా భూమి, కడప సిటీ : ఆంధ్రరాష్ట్ర సాధన కోసం తన ప్రాణాలనే త్యాగం చేసిన మహనీయుడు అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా కడప నగరంలోని గోకుల్ లాడ్జీ వద్ద గల ఆయన విగ్రహానికి తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి, ప్రభుత్వ విప్‌కడప ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవి రెడ్డి పూలమాలలు వేసిఘనంగానివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు వారి ఆత్మగౌరవం కోసం పొట్టి శ్రీరాములు చేసిన ఆమరణ నిరాహార దీక్ష అజరామరమని కొనియాడారు. రాష్ట్రవ్యాప్తంగా ఆయన విగ్రహాలను ప్రతిష్ఠించుకోవడం మనందరికీ గర్వకారణమని పేర్కొన్నారు. అలాగేమనరాజధానిఅమరావతిలోని శాఖమూరులో 6.8 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన స్మృతి వనంలో 58 అ డుగులభారీవిగ్రహాన్నిస్టాట్యూ ఆఫ్ సాక్రిఫైస్ పేరిట నేడు ఆ విష్కరించడం చారిత్రాత్మక ఘట్టమని వారువెల్లడించారు. ఈకార్యక్రమంలోపార్టనాయకులు,కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# అమరజీవికి నివాళులు అర్పించిన ఎస్టీయూ నాయకులు

ప్రజాభూమి పోరుమామిళ్ల :

ఆంధ్రరాష్ట్ర అవతరణ కోసం అమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం మరువలేనిదని ఏఐఎఫ్ఇటిఓ జాతీయకార్యదర్శి పి. రమణారెడ్డి,జిల్లాఆర్థిక కార్యదర్శి యు.సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా ఎస్టియు రీజియన్ పక్షాన సోమవారం పోరుమామిళ్లలోని ఆయన విగ్రహానికి రీజనల్ కన్వీనర్ వి.వి.క్రిష్ణారెడ్డి అధ్యక్షతన నివాళులు అర్పించడం జరిగినది.

ఈ సందర్భంగా రమణారెడ్డి, సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవం కోసం,తెలుగుజాతి అభ్యున్నతి కోసం పొట్టి శ్రీరాములు లాంటి మహానుభావులు చేసిన కృషి అజరామరమన్నారు. అటువంటి త్యాగధనుల ఆశయాలను నెరవేర్చాల్సిన బాధ్యత నేటి తరం పై ఎంతో ఉందన్నారు. మహాత్మా గాంధీ అనుచరునిగా సత్యాగ్రహం అనే అహింసా విధానంలో ఆయన చేసిన త్యాగం దేశం మొత్తాన్ని కదిలించిందన్నారు. ఏదైతే తెలుగుజాతి తెలుగు భాష వర్ధిల్లాలని పొట్టి శ్రీరాములు గారు కలలు కన్నారు ఆ లక్ష్యాలను నెరవేర్చాల్సిన బాధ్యత నేటి పాలకులపై ఉందన్నారు. ప్రాథమిక విద్య తెలుగు భాషలోనే కొనసాగించి,తెలుగు భాష ఔన్నత్యాన్ని కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్లు చంద్రహాస రెడ్డి,పుల్లయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటరెడ్డి,బాలరాజు,శ్రీనివాసులు,వెంకటసుబ్బయ్య, కో కన్వీనర్ రమణ ఆఫీస్ ఇంచార్జి కస్తూరి శ్రీనివాసులు,సీనియర్ నాయకులు జనార్దన్ శెట్టి,సుబ్బారావు, నారాయణ,నారాయణరెడ్డి మరియు జిల్లా కమిటీసభ్యులు, జిల్లా కౌన్సిలర్లు మండలశాఖల ప్రధానభాద్యులు జయరామిరెడ్డి, పీర్ భాష,కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## పిజిఆర్ఎస్ అర్జీలకు వేగవంతమైన పరిష్కారం...

### -అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి



మదనపల్లె ప్రజాప్రతినిధి,మార్చి 16 పీజీఆర్ఎస్ కు వచ్చే అర్జీలకు వేగవంతమైన పరిష్కారం చూపుతున్నట్లు ఎస్పీ ధీరజ్ కునుబిల్లి పేర్కొన్నారు. సోమవారం స్థానిక డీఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో ఎస్పీ పాల్గొని బాధితుల నుంచి అర్జీలను స్వీకరించారు. కుటుంబ కలహాలు, సైబర్ మోసాలు, భూ-ఆస్థి వివాదాలు, నకిలీ పత్రాలు, అధిక వడ్డీలు, ఆన్‌లైన్ మోసాలు, ప్రేమపేరుతో మోసాలు తదితర సమస్యలపై వచ్చిన అర్జీలపై ఎస్పీ విచారణ జరిపి, సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్‌లో మాట్లాడి, చట్టపరిధిలో తక్షణ న్యాయం అందించాలని, ఆలస్యం చేయవద్దంటూ ఆదేశించారు. చట్టపరమైన చర్యలు తీసుకున్న వెంటనే, వివరాలతో కూడిన నివేదికలను జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయానికి పంపాలని స్పష్టం చేశారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములు కు నివాళులర్పించిన పులివెందుల జడ్పీటీసీ మారెడ్డి లతారెడ్డి



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల పట్టణంలోని పూలఅంగళ్ల కూడలి వద్ద ఉన్న అమరజీవి పొట్టి శ్రీరాములు 125 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పులివెందుల జడ్పీటీసీ మారెడ్డి లతారెడ్డి పాల్గొని అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ? ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధనకై ప్రాణత్యాగం చేసిన శ్రీరాములు నిస్వార్థ సేవలను వారి మహోన్నత ఆశయాలను ఆమె కొనియాడారు.?తెలుగు జాతి ఉన్నంత వరకు అమరజీవి కీర్తి అజరామరమని, వారి త్యాగఫలమే నేటి మన రాష్ట్ర ఏర్పాటుకు మూలకారణమని ఆమె అన్నారు.?తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం ఆయన చేసిన పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకొని బాధ్యతాయుతంగా ముందుకు సాగాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు అన్నారెడ్డి ప్రసాద్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం అమర్నాథ్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తూగుట్లమధుసూదన్ రెడ్డి, నల్లగారి భాస్కర్ రెడ్డి, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు



ప్రజా భూమి తొండూరు : స్థానిక తొండూరు గ్రంథాలయంలో అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు గ్రంథాలయ అధికారిణి ఎస్.స్వరూపారాణి సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్వరూప రాణి మాట్లాడుతూ మద్రాసు కేంద్రంగా తమిళులతో కలిసి ఉండే ఆంధ్రులకు ప్రత్యేక రాష్ట్రం సాధించడం ద్వారా ఆయన తెలుగు వారి హృదయాల్లో అమరజీవిగా నిలిచిపోయారన్నారు. మద్రాస్ రాష్ట్రంలో తెలుగువారికి జరుగుతున్న అన్యాయాన్ని సహించలేక ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర కోసం 54 రోజులు నిరాహార దీక్ష చేసి 1952 డిసెంబర్ 15 మరణించారన్నారు. ఈయన దీక్ష ఫలితంగా నవంబర్ 1 ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందన్నారు. ఆయన పోరాటం ప్రపంచానికి స్ఫూర్తిగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు,సిబ్బంది పాల్గొన్నారు.

## ఏపీఎస్పీ బెటాలియన్‌లో పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు



ప్రజాభూమి, సిద్ధవటం: మండలంలోని భాకరాపేట సమీపంలో ఉన్న ఏపీఎస్పీ 11వ బెటాలియన్‌లో సోమవారం అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కమాండెంట్ ఆనంద్ రెడ్డి పాల్గొని శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి ప్రాణాలర్పించిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. గాంధీజీ బోధించిన సత్యం, అహింసా మార్గంలో నడుస్తూ ఆశయాల సాధన కోసం కృషి చేసిన ఆయన త్యాగం మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్లు రాజశేఖర్, వెంకటప్ప, ఆర్ఎస్ఐలు మరియు బెటాలియన్ సిబ్బంది పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలు, మొబైల్ దుష్ప్రభావాలపై విద్యార్థులకు అవగాహన - పాఠశాల చైర్మన్ బి.చక్రపాణి రెడ్డి



ప్రజాభూమి, వేంపల్లె

విద్యార్థుల్లో మంచి అలవాట్లు పెంపొందించేందుకు స్థానిక పట్టణంలోని శ్రీ చైతన్య హైస్కూల్ లో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వై భారత్ మరియు నిఘమా ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో "పరివర్తన" కార్యక్రమం భాగంగా మాదకద్రవ్యాలు మరియు మొబైల్ ఫోన్‌ల అధిక వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ బి. చక్రపాణి రెడ్డి మాట్లాడుతూ యువత సరదాగా ప్రారంభించే మాదకద్రవ్యాల అలవాటు, అలాగే అధిక మొబైల్ వినియోగం చివరికి వ్యసనంగా మారి వారి భవిష్యత్తును దెబ్బతీస్తుందని అన్నారు. విద్యార్థులు తమ లక్ష్యాలపై దృష్టి సారించి క్రమశిక్షణతో చదువుకుంటే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని సూచించారు. మొబైల్ ఫోన్‌లను చదువు మరియు అవసరాలకే పరిమితం చేసి సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మంచి ఆలోచనలు, మంచి స్నేహాలు, కష్టపడి చదివే అలవాటు విద్యార్థులను గొప్ప స్థాయికి తీసుకెళ్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వై భారత్ సమన్వయకర్త సోమల వెంకటేష్, సుబ్బయ్య, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వంతటిపల్లిలో 'రైతన్న మీ కోసం'పై అవగాహన



ప్రజాభూమి, సిద్ధవటం: మండలంలోని వంతటిపల్లి గ్రామంలో 'రైతన్న మీ కోసం' కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి కర్నాటి రమేష్ రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో కలిసి కార్యక్రమ కరపత్రాలను ఆవిష్కరించి, వ్యవసాయ పథకాలపై అవగాహన కల్పించారు. సాగులో పాటించాల్సిన ఐదు ముఖ్యమైన సూత్రాల గురించి రైతులకు వివరించారు. ఎలినినో పరిస్థితులకు అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేసుకుని, పియండీఎం పద్ధతులు పాటించాలని సూచించారు. యూరియా మితిమీరిన వాడకం వల్ల కలిగే నష్టాలపై గోడ పత్రాల ద్వారా అవగాహన కల్పించారు. పొలం ఉన్న ప్రతి రైతు తప్పనిసరిగా ఏపీ యాప్/పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ చేసుకుని, విశిష్ట గుర్తింపు సంఖ్య పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారి వై.ప్రభాకర్ రెడ్డి, గ్రామ వ్యవసాయ సహాయకుడు కె. చంద్రమోహన్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మరియు స్థానిక రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా పొట్టి శ్రీరాములు 125 వ జయంతి వేడుకలు



ప్రజాభూమి,పులివెందుల

ఆంధ్రప్రదేశ్ స్థాపన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుడు పొట్టి శ్రీరాములు అని, మున్సిపల్ వైకాపా ఇన్చార్జి వైఎస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మాజీ చైర్మన్ చిన్నప్ప, పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి,పట్టణ ఉపాధ్యక్షు డు పార్నపల్లి కిషోర్ లు అన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని పూలంగళ్ల సర్కిల్ లో ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలవేసి నివాళుల ర్పించారు. పొట్టి శ్రీరాములు అమర్ రహే అంటూ నినాదాలు చేశారు. అనంతరం వారు మాట్లాడు తూ తెలుగుజాతి ఆత్మగౌరవ ప్రతీక, అమరజీవి పొట్టి శ్రీరాములు అన్నారు. 125 వ జయంతి సందర్భంగా ఆ మహనీయునికి నివాళులు అర్పించడం మనకు ఎంతో అదృష్టం అన్నారు. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం తన ప్రాణాలనే తృణప్రాయంగా త్యాగం చేసిన గొప్ప దేశభక్తులు శ్రీ పొట్టి శ్రీరాములు అన్నారు. ఆయన రగిల్చిన ఆత్మగౌరవ జ్వాలే నేడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా వెలుగొందుతోంది అన్నారు. అహింసా మార్గంలో ఆ మహనీయుని ఆశయ సాధనలో ప్రతి ఒక్కరము భాగస్వాములు అవుదామన్నారు. ఈ కార్యక్రమం లో అంకాలమ్మ తల్లి దేవస్థానం చైర్మన్ ప్రసాద్, కొంగనపల్లి, మురళి, కొంగనపల్లి రవి, కొంగనపల్లి విజయ్ కుమార్, సుంకర రవి, పద్మనాభ రెడ్డి, కోళ్ల భాస్కర్, దాసరి చంద్రమౌళి, ఈశ్వరయ్య, వెంకట సుబ్బయ్య, సోపాల వీర, సంపత్, దశరథ రామి రెడ్డి,రాయుడు, ఆర్యవైశ్య సంఘ నాయకులు మిట్టా శ్రీహరి, కొత్త రవి, సాయి, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## పరమశివుడు, కాలబైరవేశ్వరునికి విశేష పూజలు



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల పట్టణంలోని గుంతబజార్ సమీపం లో ఉన్న ఎంతో పురాతనమైన ప్రసిద్ధిగాంచిన శ్రీ మిట్ట మల్లేశ్వర స్వామి ఆలయంలో సోమవారాన్ని పురస్కరించుకొని శ్రీ మిట్టమ ల్లేశ్వరునికి, కాలభైరవేశ్వరునికి విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా తెల్లవారుజామున నుండి స్వామి వారికి ప్రధాన అర్చకులు రుద్ర, శివ స్వాముల ఆధ్వర్యంలో స్వామివారికి, పంచా మృత అ భిషేకం, భస్మాభిషేకం, సహస్ర నామ అష్టోత్తర శతనామావళి, భీష్మాభిషేకం, లింగా ష్టకం తదితర పూజా కైకర్యాల అనంతరం మిట్ట మల్లేశ్వరుడు, కాలభైరవేశ్వరునికి ప్రత్యేక అలంక రణలో భక్తులకు దర్శ నమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వహకులు మాట్లాడుతూ శివాలయం లో ప్రతిరోజు శివునికి విశేష పూజలు అందించడం తో పాటు కాలభైరవేశ్వరునికి కూడా ప్రత్యేక పూజలు ధూప, దీప, నైవేద్యాలు, ఘనంగా నిర్వ హించడం జరు గుతోందని అన్నారు. సోమవారాన్ని పురస్కరిం చుకొని ఆలయానికి పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొని పరమశివునికి ఎంతో నమ్మకంతో భక్తి శ్రద్ధలతో మొక్కలు చెల్లించి విశేష పూజలు నిర్వ హించడం జరుగుతుందన్నారు. అనంతరం అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అంద జేశారు. ఈ సందర్భంగా రుద్రా స్వామి మాట్లాడుతూ ప్రతిరోజు కాలభైరవేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందని, ఎవరైనా కాలభైరవేశ్వరునికి పూజా కార్యక్రమాలు చేయించాలనుకుంటే ఆలయం లో సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమం లో భక్తులు ఎండోమెంట్ సిబ్బంది,ఆలయ నిర్వా హకులు తదితరులు పాల్గొన్నారు.



## ఆంధ్ర రాష్ట్ర సృష్టికర్త పొట్టి శ్రీరాములు త్యాగం చిరస్మరణీయం..

### అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి



మదనపల్లి, మార్చి 16, ప్రజా భూమి ప్రతినిధి :- ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం తన ప్రాణాలను పణంగా పెట్టిన అమరజీవి పొట్టి శ్రీరాములు ప్రతి తెలుగువాడి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి కొనియాడారు. సోమవారం మదనపల్లి డిఎస్పీ కార్యాలయంలో అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి, ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...."ప్రత్యేక రాష్ట్రం కోసం 58 రోజుల పాటు ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి, తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని చాటిచెప్పిన మహనీయుడు పొట్టి శ్రీరాములు గారు. ఆయన చేసిన ప్రాణత్యాగ ఫలితమే నేటి ఆంధ్ర రాష్ట్రం అని అన్నారు. గాంధీజీ బోధించిన అహింసా మార్గంలో నడుస్తూ.. సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొని జైలు శిక్ష అనుభవించిన గొప్ప దేశభక్తులని పేర్కొన్నారు. నేటి తరం యువత మరియు పోలీస్ సిబ్బంది ఆయన ఆశయాలను, నిబద్ధతను స్ఫూర్తిగా తీసుకుని సమాజ సేవలో ముందుండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ (పరిపాలన) ఎం. వెంకటాద్రి , ఏఆర్ డిఎస్పీ డి.ఏడుకొండల రెడ్డి , ఇతర పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొని అమరజీవికి పుష్పాంజలి ఘటించారు.

## పదో తరగతి పరీక్షా కేంద్రాల వద్ద పోలీస్ నిఘా

### ప్రశాంతంగా సాగుతున్న పరీక్షలు



ప్రజాభూమి, సిద్ధవటం: మండల కేంద్రమైన సిద్ధవటం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పదో తరగతి వార్షిక పరీక్షల సందర్భంగా పోలీస్ శాఖ పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేసింది. సిద్ధవటం మండల ఎస్సై హారిక పర్యవేక్షణలో పరీక్షలు పారదర్శకమైన వాతావరణంలో జరిగేలా చర్యలు తీసుకుంటున్నారు. పరీక్షా కేంద్రం వద్ద ఏఎస్ఐలు సుబ్బరామచంద్ర, కొండయ్య, మరియు కానిస్టేబుల్ రాఘవ విధుల్లో పాల్గొని నిరంతరం నిఘా ఉంచారు. పరీక్షా కేంద్రం పరిసరాల్లో సెక్షన్ 144 అమల్లో ఉందని, విద్యార్థులు కాకుండా ఇతరులు గుమిగూడటంపై నిషేధం విధించామని అధికారులు తెలిపారు. అక్రమాలకు తావులేకుండా ఉండేందుకు సమీపంలోని జెరాక్స్ సెంటర్లను మూసివేయించారు. ప్రతి విద్యార్థిని క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే లోపలికి అనుమతిస్తున్నారు. సిద్ధవటం జెడ్పీ హైస్కూల్‌తో పాటు మండలంలోని ఇతర అన్ని కేంద్రాలలోనూ పరీక్షలు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా ప్రశాంతంగా జరుగుతున్నాయని ఎస్సై హారిక పేర్కొన్నారు. పరీక్షా సమయం ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:45 వరకు ఉండటంతో, విద్యార్థులు కనీసం అరగంట ముందుగానే కేంద్రాలకు చేరుకోవాలని అధికారులు సూచించారు. ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫోన్లపై కఠిన నిషేధం అమలు చేస్తున్నారు.

ప్రజాభూమి
తిరుపతి,చిత్తూరు 8
మంగళవారం 17 మార్చి 2025

# తిరుపతిలో కాంట్రాక్ట్ క్యారేజ్ బస్సులపై రవాణా శాఖ ప్రత్యేక తనిఖీలు




## పన్నులు చెల్లించని రెండు టూరిస్ట్ బస్సులపై రూ. 4.30 లక్షల జరిమానా.



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.
జిల్లాలో మోటారు వాహనాల చట్టం అమలు, రహదారి భద్రత పరిరక్షణ మరియు ప్రభుత్వానికి రావలసిన పన్నులను సక్రమంగా వసూలు చేయుటకు జిల్లా రవాణా శాఖ ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తోంది. జిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీ మోహన్ .ఆదేశాల మేరకు తిరుపతి పరిసర ప్రాంతాలలో కాంట్రాక్ట్ క్యారేజ్ మరియు టూరిస్ట్ బస్సులపై రవాణా శాఖ అధికారులు విస్తృతంగా వాహన తనిఖీలు చేపట్టారు.ఈ తనిఖీలలో భాగంగా తిరుపతి నుండి హైదరాబాదు వైపు వెళ్తున్న నాగాలాండ్ నాగాలాండ్ రాష్ట్ర రిజిస్ట్రేషన్ నకు సంబంధించిన కాంట్రాక్ట్ క్యారేజ్ బస్సును అధికారులు ఆపి పత్రాలు పరిశీలించగా, ఆ వాహనానికి సంబంధించిన ఆల్ ఇండియా పర్మిట్ పన్ను చెల్లించకుండా ప్రయాణికులను తరలిస్తున్నట్లు గుర్తించారు. దీంతో మోటారు వాహనాల చట్టం ప్రకారం కేసు నమోదు చేసి వాహనాన్ని స్వాధీనం చేసుకుని సంబంధిత యజమానికి రూ. 3,60,000 జరిమానా విధించారు. అదేవిధంగా హైదరాబాదు నుండి తిరుపతికి వస్తున్న తెలంగాణ టూరిస్ట్ బస్సును తనిఖీ చేయగా, ఆ వాహనం కూడా సంబంధిత పన్నులు చెల్లించకుండా నడుపుతున్నట్లు అధికారులు గుర్తించారు. దీనిపై ఆ వాహనానికి రూ. 70,000 జరిమానా విధించారు. ఈ రెండు వాహనాలపై కలిపి మొత్తం రూ. 4,30,000 జరిమానా విధించబడినట్లు రవాణా శాఖ అధికారులు తెలిపారు. తనిఖీల సందర్భంగా ప్రయాణికులకు రవాణా శాఖ అధికారులు రహదారి భద్రతపై అవగాహన కల్పిస్తూ, బస్సుల్లో ఉన్న ఎమర్జెన్సీ డోర్, అగ్నిమాపక యంత్రం మరియు ఇతర భద్రతా సౌకర్యాల గురించి వివరించారు. ఈ తనిఖీలలో మోటారు వాహనాల తనిఖీ అధికారి అతికా నాజ్ . ఆంజనేయ ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీ మోహన్ మాట్లాడుతూ, మోటారు వాహనాల చట్టాన్ని ఉల్లంఘిస్తూ పన్నులు చెల్లించకుండా నడిచే వాహనాలపై రవాణా శాఖ కఠిన చర్యలు తీసుకుంటుందని, రహదారి భద్రతను మరింత బలోపేతం చేయడానికి ఇలాంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు.

# మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పై, తనపై వచ్చిన ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నాము.

## మండల అధ్యక్షులు అల్లూరు అనిల్ రెడ్డి.



ప్రజా భూమి ప్రతినిధి సూళ్లూరుపేట.
తిరుపతి జిల్లా సూళ్లూరుపేట వైసిపి పార్టీ కార్యాలయంలో సోమవారం మీడియా సమావేశం నిర్వహించారు. మీడియా సమావేశంలో వైఎస్ఆర్సిపి నాయకులు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే కెలివేటి సంజీవయ్య పై 786 రఫీ చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నామని, కిలివేటి సంజీవయ్య ను విమర్శించే స్థాయి నీది కాదని హెచ్చరించారు. మండల అధ్యక్షులు అల్లూరు అనిల్ రెడ్డి మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్యను, నాపై చేసిన అసత్య ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నామని, గత వైసిపి ప్రభుత్వంలో 786 రఫీ చేసిన కొన్ని కార్యక్రమాల వల్ల సంజీవయ్య నిన్ను దూరంగా పెట్టారు అని, నాయుడుపేటలోని షికారి లకు హోమీలు ఇచ్చి వాళ్ళు ఉన్న స్థలంలో కాంప్లెక్స్ కట్టించి అదే కాంప్లెక్స్ లో ఒక రూమును తీసుకొని వైన్ షాప్ నడుపుతున్నది నువ్వు కాదా అని ఎద్దేవా చేశారు. దొరవారి సత్రం మావిళ్ళపాడు వద్ద ఉన్న ఇసుక రీచ్ ను కూటమి ప్రభుత్వం వచ్చిన రాత్రికి రాత్రే అమ్ముకున్నది నువ్వు కాదా అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెట్టి వేణు యాదవ్, కృపాకర్ రెడ్డి, పోలూరు పద్మా మిల్టన్, అలవల సురేష్, బందిలి మహేష్, చిన్ని సత్యనారాయణ, తుపాకుల ప్రసాద్, మాదరపాక సురేష్, చిలక యుగంధర్,వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు

## పదవ తరగతి పరీక్ష కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డా, ఎస్.వెంకటేశ్వర్



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి కలెక్టరేట్.
సోమవారం తిరుపతి పట్టణంలోని స్థానిక సరోజినీ దేవి లే అవుట్ నందు గల పండిట్ జవహర్ లాల్ నెహ్రూ పురపాలకొన్నత పాఠశాల, వరదరాజ నగర్ నందు శశి ఇంగ్లీష్ మీడియం స్కూల్, నందు ఉదయం 9.30 గంటలకు ప్రారంభమైన పదవ తరగతి పరీక్షల నిర్వహణ సరళిని, పరీక్ష కేంద్రాలలో ఏర్పాటు చేసిన వసతులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్. జిల్లాలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరుగుతున్నాయని పరీక్ష కేంద్రాల వద్ద వైద్య శిబిరం, త్రాగునీరు, మౌలిక సదుపాయాలు ఏర్పాట్లను పరిశీలించారు. వేసవి ఎండల దృష్ట్యా పరీక్షలు రాసే విద్యార్థులు అస్వస్థకు గురికాకుండా తక్షణం వైద్య సేవలు అందించేందుకు ఓఆర్ఎస్, అత్యవసర మందులు అందుబాటులో ఉండాలని సూచించారు. ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కు తావులేకుండా పగడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని పరీక్షల నిర్వహణ సిబ్బందికి కలెక్టర్ సూచించారు. కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖాధికారి కె వి యన్ కుమార్ ఉన్నారు.

# పొట్టి శ్రీరాములు త్యాగం యువతకు స్ఫూర్తి -- తిరుపతి జిల్లా పోలీస్ కార్యాలయంలో 125వ జయంతి వేడుకలు...



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.
ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం తన ప్రాణాలను అర్పించిన మహనీయుడు పొట్టి శ్రీరాములు జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్ పేర్కొన్నారు.సోమవారం తిరుపతి జిల్లా



పోలీస్ కార్యాలయంలో పొట్టి శ్రీరాములు 125వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు కార్యక్రమంలో పాల్గొని పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటుకు మహోన్నత త్యాగం చేసిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. సమాజం మరియు ప్రజల కోసం త్యాగస్ఫూర్తితో సేవలందించిన ఆయన సేవలను ఎప్పటికీ మరిచిపోలేమన్నారు. యువత ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని దేశం మరియు సమాజ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు వెంకట్రావు (పరిపాలన), శ్రీనివాసులు (సాయుధ దళం), డీఎస్పీ చంద్రశేఖర్ (అడ్మిన్), ఏవో సురేష్ కుమార్, సీఐలు, ఆర్ఐలు తదితరులు పాల్గొన్నారు.

# వెంకటగిరి రూరల్ మండలంలో ప్రజా దర్బార్ - ప్రజల సమస్యల సత్వర పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం -: ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ



ప్రజాభూమి ప్రతినిధి వెంకటగిరి.
ప్రజల సమస్యలను వారి ముంగిటే తెలుసుకుని, సత్వరమే పరిష్కరించాలనే ఉద్దేశంతో వెంకటగిరి ఎంపీడీఓ కార్యాలయంలో "ప్రజా దర్బార్" (ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక)" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై, వివిధ శాఖల అధికారులతో కలిసి ప్రజల నుండి నేరుగా అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ .మాట్లాడుతూ.. "ప్రజలు తమ చిన్న చిన్న సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ చెప్పులరిగేలా తిరగాల్సిన అవసరం రాకూడదన్నదే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రధాన ఉద్దేశం. అందులో భాగంగానే అధికారులను నేరుగా ప్రజల వద్దకే తీసుకువచ్చి ఈ ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నాం. ఈ రోజు ప్రధానంగా భూ సమస్యలు, ఇళ్లు, ఇళ్ల స్థలాలకు సంబంధించిన దరఖాస్తులు ఎక్కువగా వచ్చాయి. వచ్చిన ప్రతి అర్జీని నమోదు చేసుకుని, సంబంధిత అధికారులకు పంపి వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నాము" అని తెలిపారు. అలాగే గృహ నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించామని, "ఇంటి స్థలం లేకపోయినా, ఇల్లు లేకపోయినా.. అర్హులైన వారందరికీ ఇళు ,, స్థలాలు మంజూరు చేసేలా ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. రాబోయే 29వ తేదీ కల్లా నియోజకవర్గంలో 'ఇల్లు లేదు' అనే మాట రాకుండా అందరికీ ఇళ్లు లేదా స్థలాలు మంజూరు చేసే దిశగా వేగంగా అడుగులు వేస్తున్నాం" అని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి, మండల ఎంపీపీ, తహసీల్దార్, మున్సిపాలిటీ కమిషనర్, మండల, పట్టణ అధ్యక్షులు పట్టణ, రూరల్ మండల ప్రజాప్రతినిధులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు మరియు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# 16 నుండి 18 వరకు, 23 నుండి 25 వరకు జిల్లాలో రైతన్నా మీకోసం కార్యక్రమం

## రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందిస్తున్న సంక్షేమ పథకాల పై ప్రతి గ్రామంలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి - జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి కలెక్టరేట్.
రాష్ట్ర ప్రభుత్వం సూచనలతో జిల్లాలో మార్చి 16 నుండి 18 వరకు అలాగే 23 నుండి 25 తేదీ వరకు రైతన్నా మీకోసం కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా నిర్వహించనున్న రైతన్నా మీకోసం కార్యక్రమం ఏర్పాట్ల పై వ్యవసాయ, రెవెన్యూ అధికారులకు జిల్లా కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ ద్వారా దిశా నిర్దేశం చేశారు. ఈ టెలికాన్ఫరెన్స్ లో వ్యవసాయ శాఖ జేడి ఎస్.ప్రసాద్ రావు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతన్నా మీకోసంలో భాగంగా వ్యవసాయ, రెవెన్యూ శాఖల అధికారులు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా రైతులకు అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాల పై ప్రతి గ్రామంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. గ్రామ స్థాయి అధికారులు బృందాలుగా ఏర్పడి ప్రతి ఇంటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలు గురించి తెలియజేస్తూ కరపత్రాలను పంచాలన్నారు. ప్రతి రైతు మొబైల్ నందు ఏపీ ఎయిమ్స్ యాప్ ని ఇన్స్టాల్ చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. రైతులు పండించే పంటకు వచ్చే చీడపీడల గురించి, వాతావరణ పరిస్థితులు, మార్కెట్ రెట్లు, ఈ-పంట నమోదు, తదితర సమాచారం తెలుసుకునే విధంగా ఈ యాప్ ని రూపకల్పన చేయడం జరిగిందన్నారు. కావున రైతులందరూ దీనిని ఉపయోగించుకునేలా సూచనలు ఇవ్వాలన్నారు. ఈ సంవత్సరం ఎల్ నినో కారణంగా వర్షాభావ పరిస్థితులు ఏర్పడి ఎక్కువ ఉష్ణోగ్రత నమోదయ్యే అవకాశం ఉన్నందున, పంట మార్పిడి విధానాలు అవలంబించాలని, అలాగే ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్ పిఎండిఎస్ కిట్లు విరివిగా ఉపయోగించాలని రైతుల్లో చైతన్యం తీసుకురావాలని,ప్రతి అధికార బృందం గ్రామంలో రోజుకు విధిగా 90 ఇళ్లకు వెళ్లి అవగాహన కల్పించాలని తెలిపారు. కార్యక్రమ పురోగతిని ప్రతి రోజు నివేదిక రూపంలో సమర్పించాలని ఆదేశించారు.

# ఘనంగా శ్రీ పొట్టి శ్రీరాములు 125వ జయంతి

## -శ్రీ పొట్టి శ్రీరాములు చిత్రపటానికి నివాళులర్పించిన పోలీసు అధికారులు





ప్రజా భూమి ప్రతినిధి, చిత్తూరు
శ్రీ పొట్టి శ్రీరాములు 125 వ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించిన అడిషనల్ ఎస్.పి ఎస్.ఆర్.రాజశేఖర్ రాజు ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు ఆమరణ నిరాహారదీక్ష చేసి, ప్రాణాలర్పించి, అమరజీవి యైన మహాపురుషుడు, భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కృషిచేసిన మహనీయుడు శ్రీ పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా చిత్తూరు జిల్లా ఇంచార్జ్ ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు, ఆదేశానుసారం జిల్లా ఆర్మ్డ్ రిజర్వు ఆఫీస్ నందు అడిషనల్ ఎస్పీ ఎస్.ఆర్.రాజశేఖర్ రాజు శ్రీ పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భముగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ...– తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం ప్రత్యేక రాష్ట్రం సాదించాలని 56 రోజుల నిరాహారదీక్ష చేసి తన తుది శ్వాసను విడిచి ఆంధ్ర రాష్ట్రాన్ని సాధించుకున్న మహా పురుషుడు పొట్టి శ్రీరాములు , గాంధీజీ సిద్ధాంతాలకు ఆకర్షితులై సబర్మతి ఆశ్రమంలో చేరి ఆయన అనుయాయిగా ఉన్నారు.– ఉప్పు సత్యాగ్రహంలో మరియు క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొనడం వల్ల అనేక సార్లు జైలుశిక్షను కూడా అనుభవించారు. ప్రేమ, వినయం, సేవ, నిస్వార్థతలు మూర్తీభవించిన స్వరూపమే శ్రీరాములు లని సత్యాన్ని అహింసను ఆరాధించే ప్రేమమూర్తి అని ప్రశంసించారు. మనమందరం శ్రీ పొట్టి శ్రీరాములు ని స్ఫూర్తిగా తీసుకుని లక్ష్యాన్ని నిర్దేశించుకుని సాధించేందుకు కృషి చేయాలన్నారు.అనంతరం శ్రీ పొట్టి శ్రీరాములు చిత్రపటానికి చిత్తూరు ఇన్చార్జ టి.సాయినాథ్, డి.టి.సి. డి.ఎస్పీ జే.రాంబాబు, ఏ.ఆర్. డి.ఎస్పీ మహబూబ్ బాష, ఆర్.ఐ. లు శ్రీ చంద్రశేఖర్, శ్రీ సుధాకర్, శ్రీ వీరేశ్ మరియు సిబ్బంది పాల్గొని అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలను సమర్పించి, ఘనంగా నివాళులు అర్పించారు.

# తెలుగు జాతి ఆత్మగౌరవ ప్రతీక అమరజీవి పొట్టి శ్రీరాములు- వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ .




ప్రజా భూమి ప్రతినిధి వెంకటగిరి.
తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రం కావాలని 58 రోజుల పాటు ఆమరణ నిరాహార దీక్ష చేసి, ప్రాణత్యాగం చేసిన మహనీయుడు అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు . త్యాగం మరువలేనిదని వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ .కొనియాడారు. శ్రీ పొట్టి



శ్రీరాములు .125వ జయంతిని పురస్కరించుకుని వెంకటగిరి పట్టణములోని ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ . ఇతర నాయకులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ . మాట్లాడుతూ .. మద్రాస్ రాష్ట్రంలో తెలుగు వారికి జరుగుతున్న అన్యాయాన్ని ఎదిరించి, తెలుగు భాష, సంస్కృతి పరిరక్షణ కోసం, తెలుగు వారికికంటూ ఒక ప్రత్యేక రాష్ట్రం ఉండాలన్న దృఢ సంకల్పంతో పొట్టి శ్రీరాములు .చేసిన పోరాటాన్ని గుర్తుచేసుకున్నారు. 58 రోజుల పాటు ఆయన చేసిన కఠోర దీక్ష ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న ఈ రాష్ట్రం అని పేర్కొన్నారు. అలాంటి మహనీయుడిని రాబోయే తరాలు ఎప్పటికీ గుర్తుపెట్టుకునేలా, ఆయన 58 రోజుల దీక్షకు గుర్తుగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ . ఐటి, విద్యాశాఖ మంత్రివర్యులు లోకేష్ బాబు. అమరావతిలో 58 అడుగుల పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని ప్రతిష్ఠించి సముచిత స్థానం కల్పించడం హర్షణీయమని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆయన స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి, మండల ఎంపీపీ, మండల, పట్టణ అధ్యక్షులు, చేనేత డైరెక్టర్, పట్టణ రూరల్ యూనిట్ ఇంచార్జీలు, పట్టణ నాయకులు నాయకులు, కార్యకర్తలు, అన్ని డిపార్ట్మెంట్ అధికారులు, వైశ్యుల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి అదృశ్యం



ప్రజాభూమి ప్రతినిధి కేవీబీపురం
కేవీబీపురం మండలంలోని రాగిగుంట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి అదృశ్యంపై ఆ మండల పోలీస్ స్టేషన్ లో ఆదివారం కేసు నమోదైంది. ఎస్ఐ ఓబయ్య కథనం మేరకు వివరాలు..కేవీబీపురం మండలం తిమ్మసముద్రం గ్రామానికి చెందిన చెంచయ్య పెద్ద కుమారుడు బి.చందు(14) రాగిగుంట ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నాడు. ఈ క్రమంలో ఈ నెల 14వ తేదీ ఉదయం ఇంటి నుంచిఅదృశ్యమయ్యాడు. బడికి పోయి ఉంటాడని భావించినతల్లిదండ్రులకు చందు సాయంత్రమైనా ఇంటికి తిరిగి రాకపోవడంతో ఆందోళన పడ్డారు. చుట్టుపక్కల, సమీప గ్రామాల్లో, బంధువులు ఊర్లలో చందూ ఆచూకీ కోసం ప్రయత్నం చేశారు. ఫలితం లేకపోవడంతో ఆదివారం రాత్రి విద్యార్థి తండ్రి చెంచయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు అదృశ్యం కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. విద్యార్థి ఆచూకీ తెలిసిన వారు ఎస్ఐ సెల్: 9491074520, చెంచయ్య సెల్: 86393 32033 నంబర్లకు సమాచారం అందించాలని కోరారు.

# చంద్రగిరి ఎంపీడీవో కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం.



ప్రజా భూమి ప్రతినిధి చంద్రగిరి.
ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే కి ఘన స్వాగతం పలికిన మండల స్థాయి అధికారులు,కూటమి నాయకులు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో మండల సర్వసభ్య సమావేశాలు తూతూ మంత్రంగా జరిగేవి : ఎమ్మెల్యే పులివర్తి నాని .కూటమి ప్రభుత్వ రాకతో పరిస్థితి మారి ప్రజా సమస్యలు,



సంక్షేమం, అభివృద్ధి పైనే దృష్టి సారిస్తుంది.ప్రజా సమస్యలను ఎంపీపీ, గ్రామ సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, జెడ్పీటీసీలను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే .పార్టీలకు అతీతంగా ... ప్రతి సమస్య పరిష్కారం అయ్యేవిధంగా చర్యలు చేపడతా : ఎమ్మెల్యే .మండలంలోని వివిధ శాఖల అధికారులకు సమస్యలు తెలిపి తక్షణ పరిష్కారం చేయాలని ఆదేశించిన ఎమ్మెల్యే .సర్వసభ్య సమావేశానికి హాజరుకాని అధికారులకు శాఖా పరమైన చర్యలకు ఎంపీడీవో కి ఆదేశించిన ఎమ్మెల్యే .ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# పెరుమాళ్లపల్లిలో 200 ఏళ్ల నల్ల మునీశ్వర స్వామి దేవాలయానికి దారి ఇవ్వాలని గ్రామస్థుల డిమాండ్...



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి రూరల్.
తిరుపతి రూరల్ మండలం పెరుమాళ్లపల్లి గ్రామంలో ఉన్న సుమారు 200 ఏళ్ల పురాతన శ్రీ నల్ల మునీశ్వర స్వామి దేవాలయానికి వెళ్లే దారిని ఏర్పాటు చేయాలని గ్రామస్థులు, భక్తులు కోరుతున్నారు.గ్రామస్థుల వివరాల ప్రకారం, పెరుమాళ్లపల్లి పూర్వికులు సుమారు 120 ఎకరాల డీకేడి భూమిని వ్యవసాయం చేస్తూ జీవనం సాగించేవారు. తరువాత 1970 ప్రాంతంలో ప్రభుత్వం తిరుపతిలో వ్యవసాయ పరిశోధనలను అభివృద్ధి చేయడానికి వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేసినప్పుడు, పెరుమాళ్లపల్లి గ్రామానికి చెందిన రైతులు స్వచ్ఛందంగా 120



ఎకరాల భూమిని పెరుమాళ్లపల్లి వ్యవసాయ పరిశోధన కేంద్రానికి అందజేశారు. అప్పటి నుంచి ఆ కేంద్రంలో పలు వ్యవసాయ పరిశోధనలు జరుగుతున్నాయి. ప్రస్తుతం అక్కడ తొమ్మిది రకాల చెరుకు రకాలపై పరిశోధనలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఆ వ్యవసాయ క్షేత్రం పరిధిలోనే ఉన్న నల్ల మునీశ్వర స్వామి దేవాలయాన్ని గ్రామస్థులు తరతరాలుగా భక్తిశ్రద్ధలతో పూజిస్తూ వస్తున్నారు. అయితే గత 15 సంవత్సరాలుగా కొంతమంది వ్యవసాయ పరిశోధన కేంద్రం అధికారులు దేవాలయంలో పూజలు చేయడంపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దేవాలయానికి వెళ్లే దారిని కూడా అడ్డుకుంటూ, కొన్నిసార్లు ట్రాక్టర్లతో దున్నివేయడం జరుగుతోందని తెలిపారు.ఈ నేపథ్యంలో తమ పూర్వికులు ఉచితంగా భూమి ఇచ్చిన ప్రాంతంలో ఉన్న దేవాలయంలో పూజలు చేయకుండా ఆపడం సరికాదని గ్రామస్థులు అంటున్నారు. భక్తులు సౌకర్యంగా వెళ్లి పూజలు చేసుకునేందుకు దేవాలయానికి ప్రత్యేకంగా దారి ఏర్పాటు చేయాలని వారు ప్రభుత్వాన్ని, సంబంధిత అధికారులను కోరుతున్నారు.

## తెలుగు రాష్ట్రాల ఆవిర్భావానికి ప్రాణత్యాగం చేసిన మహనీయుడు పొట్టి శ్రీరాములు : డా. అరవింద్ కుమార్.



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.

తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం నిరాహార దీక్ష చేసి ప్రాణాలర్పించిన మహనీయుడు అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు అని ద్రావిడియన్ విశ్వవిద్యాలయం చరిత్ర విభాగం ఆచార్యులు డా. అరవింద్ కుమార్ కొనియాడారు. తిరుపతిలోని



అన్నమాచార్య కళామందిరంలో సోమవారం శ్రీ పొట్టి శ్రీరాములు 125వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపన్యాసకులుగా విచ్చేసిన డా. అరవింద్ కుమార్ మాట్లాడుతూ, శ్రీ పొట్టి శ్రీరాములు మహాత్మా గాంధీ సిద్ధాంతాలకు ఆకర్షితుడై అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేశారని తెలిపారు. ఇతరుల కోసం తమ జీవితాన్ని ఫణంగా పెట్టి పోరాడేవారే నిజమైన నాయకులుగా నిలుస్తారని, ఇందుకు శ్రీ పొట్టి శ్రీరాములు గొప్ప ఉదాహరణగా నిలిచారని చెప్పారు.ఆంధ్రుల ఆత్మగౌరవం కోసం ఎంతవరకైనా వెళ్లాలన్న ఆయన దృఢ సంకల్పం ఎంతో గొప్పదని పేర్కొన్నారు. తెలుగు భాష ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకుని భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు అహింసా మార్గంలో ఆయన పోరాటాన్ని కొనసాగించారని వివరించారు. చెన్నైలోని రాయపేట రోడ్డులో గల బులుసు సాంబమూర్తి నివాసంలో నిరాహార దీక్ష ప్రారంభించి, పట్టుదలతో దీక్షను కొనసాగించి చివరకు ప్రాణత్యాగం చేశారని తెలిపారు.అనంతరం పలువురు టీటీడీ ఉద్యోగులు ప్రసంగించారు. కార్యక్రమానికి ముందు అతిథులు శ్రీ పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు.సంక్షేమ విభాగం డెప్యూటీ ఈవో ఆనందరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో టీటీడీ ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ పేరుతో ఉన్నపాత గ్రామీణ ఉపాధి హామీ పథకం కావాలి !!

**● కొత్త పథకం మాకొద్దు!! ● ఉపాధి హామీ పరిరక్షణ కొరకు సంఘం ఆధ్వర్యంలో గ్రామాలలో పర్యటన!!**

**● ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు.**



ప్రజాభూమి ప్రతినిధి కేవీబీపురం

సోమవారం ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం తిరుపతి జిల్లా కమిటీ సమావేశం శ్రీకాళహస్తి పట్టణంలోని సుందరయ్య భవన్లో బాలకృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ గ్రామీణ ఉపాధి హామీ పథకంపై కక్షగట్టి కార్పొరేట్లకు అనుకూలంగా ఈ పథకాన్ని రద్దు చేయాలని భావించి మహాత్మా గాంధీ పేరుతో ఉన్న పాత గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దుచేసి కొత్తగా విబిజి రాంజీ పేరుతో 125 రోజులు సంవత్సరానికి పని దినాలు కనిపిస్తున్నట్లు వ్యవసాయ కూలీలకు నమ్మబలికి బడ్జెట్లో నిధులు తగ్గించి, కూలీలకు ద్రోహం చేశారని విమర్శించారు. పాత పథకంలో సంవత్సరానికి ఇచ్చే నిధులలో 90 శాతం కేంద్ర ప్రభుత్వం ఇచ్చి కేవలం 10 శాతమే రాష్ట్ర ప్రభుత్వాలు భరిస్తున్నాయని తెలిపారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలపైన భారం మోపే విధంగా కొత్త పథకంలో కేంద్రం ఇచ్చే నిధులను 60 శాతానికి తగ్గించి, రాష్ట్ర ప్రభుత్వం 40% భరించే విధంగా తన మంద బలంతో పార్లమెంట్లో చట్టం చేశారని ఆవేదన చెందారు. ఈ చట్టానికి పార్లమెంటులో మన రాష్ట్రం నుంచి ప్రధాన ప్రతిపక్షం తో సహా కూటమి పార్టీలు మద్దతు పలకడం దారుణమన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి భారంగా మారిన ఈ పథకాన్ని క్రమంగా రద్దు చేసే ఉద్దేశంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూనుకోవడం వ్యవసాయ కూలీలకు ద్రోహం చేయడమేనని తెలిపారు. ఈ పథకం పరిరక్షణకు గ్రామాల్లో ఉన్న వ్యవసాయ కూలీలు వద్దకు సంఘం కార్యకర్తలు పర్యటించి మోడీ తీసుకొస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వందవాసి నాగరాజు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేయాల్సింది పోయి ప్రజా సమస్యలు పరిష్కరించకుండా జటిలంగా మారుస్తున్నారని విమర్శించారు. గ్రామాల్లో నిత్యం వస్తున్న భూసంస్థలను పరిష్కరించడంలో రెవెన్యూ అధికారులు విఫలమైనారని దుయ్యబట్టారు . ప్రభుత్వం గ్రామాల్లో మూడు సెంట్లు ఇంటి స్థలం ఇస్తున్నట్టు ప్రకటించినప్పటికీ రెండు సంవత్సరాలు గడుస్తున్న నేటికీ ఆచరణలో అమలు చేయడం లేదని ఆవేదన చెందారు. రైతుల భూ సమస్యలను పరిష్కారం కొరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించినప్పటికీ పీజిఆర్ఎస్లో అర్జీలు ఇచ్చినప్పటికీ కిందిస్థాయిలో రెవెన్యూ అధికారులు ఎండార్స్మెంట్లు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు తప్ప సమస్యలు మాత్రం పరిష్కారం కావడం లేదు అని ఆవేదన చెందారు .రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యానికి పేద రైతులు బలవుతున్నారని మండి పడ్డారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్ష ,కార్యదర్శులు బాలకృష్ణ, దాసరి జనార్ధన్ లు మాట్లాడుతూ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని సక్రమంగా అమలుపరచుట కొరకు అవినీతి అక్రమాలు జరగకుండా కూలీలు కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. మహాత్మా గాంధీ పేరుతో పాత గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని వారు కోరారు. దళితులు గిరిజనులు స్వాధీన అనుభవంలో ఉన్న ఇంటి స్థలాలకు పట్టాలు, సాగుభూములకు పట్టాలి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏప్రిల్ నెల మొదటి వారంలో జిల్లాలోని గ్రామాల్లో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు . అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం గ్రామ, మండల మహాసభలతో పాటు ఏప్రిల్ నెల 29, 30 తేదీలలో సత్యవేడులో జిల్లా మహాసభలు. నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర మహాసభలో మే నెల 6, 7 ,8 తేదీలలో అమలాపురంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మహాసభల సందర్భంగా వ్యవసాయ కూలీలు పేద ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కాలపాటి గురవమ్మ, జిల్లా ఉపాధ్యక్షులు నలుగురి రమణయ్య, రాజగోపాల్ జిల్లా కమిటీ సభ్యులు శంకరయ్య, ముని శంకర్, మురుగేష్, కృష్ణయ్య భాస్కర్, జేకే రమణయ్య తిరుపాలు, సుబ్బమ్మ వెంకటయ్య, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బయో ఫార్మాస్యూట్రికల్ రంగాల్లో ఉద్యోగ అవకాశాల పై కెరీర్ మార్గదర్శక సదస్సు







ప్రజా భూమి ప్రతినిధి రామచంద్రపురం

రామచంద్రపురం మండలం వెంకట్రామాపురం సమీపంలోని సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాలలో సోమవారం నాడు ఫార్మాస్యూటికల్ మరియు బయోఫార్మాస్యూటికల్ రంగాల్లో ఉద్యోగ అవకాశాల పై కెరీర్ మార్గదర్శక సదస్సును ఘనంగా నిర్వహించారు. కణశాల , కెరీర్ గైడ్స్, ప్లేస్మెంట్ 2 ట్రైనింగ్ సెల్ ఆధ్వర్యంలో సంస్థ సహకారంతో నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ సిఈ ఓ సూరగొని రోహిత్ మాట్లాడుతూ భవిష్యత్తులో బయోఫార్మాస్యూటికల్ రంగాల్లో అపార ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని, పరిశ్రమలో అవసరమైన నైపుణ్యాలు, ఇంటర్వ్యూ సిద్ధత, తాజా సాంకేతిక పరిజ్ఞానాల పై కూడాం. అవగాహన కల్పించారు.

సంస్థ బిజినెస్ డెవలప్మెంట్ ఎగ్జిక్యూటివ్ అయిన దుర్గా సత్యనారాయణ మాట్లాడుతూ నైపుణక్యాలను అభివృద్ధి తీసుకుంటే ఉద్యోగ అవకాశం సులభతరంగా పొందవచ్చునని తెలిపారు .ఈ కార్యక్రమంలో కళాశాల పరిపాలన డైరెక్టర్ లక్ష్మయ్య, వైస్ ప్రిన్సిపాల్ ప్రసన్నరాజు, బోధన సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు. పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్ష కేంద్రాలకు రెండు అంచల భద్రత -- సీఐ. తిమ్మయ్య ,ఎస్ ఐ. హరిప్రసాద్




బుచ్చినాయుడు కండ్రిగ, ప్రజాభూమి ప్రతినిధి: తిరుపతి జిల్లా బి. ఎన్ కండ్రిగ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు పరీక్ష కేంద్రాలకు రెండు అంచల భద్రత ఏర్పాటు చేసినట్లు సీఐ తిమ్మయ్య తెలిపారు. పరీక్షల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసు శాఖ ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. మండలంలోని పరీక్ష కేంద్రాన్ని సీఐ. తిమ్మయ్య, ఎస్సై. హరిప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు పరీక్ష కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లను సమీక్షించి పోలీసు సిబ్బందికి తగిన సూచనలు ఇచ్చారు. పరీక్షల సమయంలో విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాసుకునేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లో అనుమానాస్పద వ్యక్తుల సంచారం లేకుండా పోలీసులు నిరంతరం పర్యవేక్షణ చేపడుతున్నారని చెప్పారు. అలాగే పరీక్షల సమయంలో నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడి లేకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలని, తల్లిదండ్రులు మరియు ప్రజలు కూడా పోలీసులకు సహకరించాలని ఈ సందర్భంగా సీఐ తిమ్మయ్య, ఎస్సై హరిప్రసాద్ సూచించారు.

## పట్టణ మైనార్టీ మహిళ నాయకురాలు షర్మిల ఠాగూర్ కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి



ప్రజాభూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి టౌన్

శ్రీకాళహస్తి పట్టణ మైనార్టీ మహిళా నాయకురాలు షర్మిల ఠాగూర్ కుటుంబంలో ఇటీవల చోటుచేసుకున్న విషాదం పట్ల మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. షర్మిల ఠాగూర్ కుటుంబ సభ్యులు షేక్ ఫాతిమా,షేక్ మలాన్



ఇటీవల అనారోగ్యంతో ఆకస్మికంగా మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో, నేడు వారి నివాసానికి వెళ్లిన మధుసూదన్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ ధైర్యం చెప్పారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మరియు వ్యక్తిగతంగా తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ పరామర్శ కార్యక్రమంలో దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి షేక్ సిరాజ్ బాషా, మైనారిటీ సెల్ ప్రెసిడెంట్ పఠాన్ ఫరీద్, సాగిరాభి,యువజన విభాగం అధ్యక్షులు శ్రీవారి సురేష్,జూమ్లేష, ఫజల్,గఫూర్,ఆరిఫ్,పట్టణ యువత అధ్యక్షులు మునికృష్ణారెడ్డి,అమ్మపాలెం సిరాజ్, జిలాని,అస్లాం,ఫిరోజ్,గౌస్ బాషా, షఫీ,కరిముల్లా,రసూల్,గిరి,చింత రాజేంద్ర,మురళి,నాగరాజు,రవి, నారాయణ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా ఘన నివాళి



ప్రజాభూమి ప్రతినిధి నాయుడుపేట టౌన్

తిరుపతి జిల్లా నాయుడుపేటలో అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా సూళ్లూరుపేట నియోజకవర్గం, నాయుడుపేట పట్టణంలో శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన సూళ్లూరుపేట నియోజకవర్గ జనసేన ఇంచార్జి, నాయుడుపేట ఏఎంసి చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్ మరియు జనసేన నాయకులు.శ్రీ పొట్టి శ్రీరాములు తన ప్రాణ త్యాగంతో తెలుగు రాష్ట్రం సాధించిన మహనీయుడని స్వాతంత్ర్య సమరయోధుడు, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడిన అమరజీవి పొట్టి శ్రీరాములు అని, ఒక వర్గానికో ఒక ప్రతానికో చెందిన నాయకుడు కాదు అని, తెలుగు ప్రజలు ఉన్నంత కాలం ఆయన త్యాగాని స్మరించుకుంటారని ఉయ్యాల ప్రవీణ్ తెలిపారు. తిరుపతి జిల్లా రూరల్ ఆర్యవైశ్య అధ్యక్షులు గూడూరు కిషోర్, నాగరాజు,కిరణ్, ఆర్యవైశ్యలు సంఘ నాయకులు, జనసేనసీనియర్నాయకులు అట్లా కృష్ణారావు,ఏఎంసి డైరెక్టర్ గిండి సతీష్, నాయుడుపేట పోలేరమ్మబోర్డు మెంబెర్ బాలు శెట్టి , జనసేన నాయకులు నరే భాస్కర్, పెళ్లకూరు జనసేన నాయకులు రెడ్డి శ్రీను, పెళ్లకూరు మండలం ఉపాధ్యక్షులు కుంపటి శ్రీను,వీర మహిళలు, రోహిణి, సల్మా, రేణుక చందన తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక వివాదం-కామిరెడ్డి అరెస్ట్



ప్రజా భూమి ప్రతినిధి పెళ్ళకూరు

తిరుపతి జిల్లా సూళ్లూరుపేట నియోజకవర్గంలో గత శనివారం జరిగిన స్వర్ణముఖి నదిలో అక్రమ ఇసుక దందాపై మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి ఇసుక తరలించడంపై ఆగ్రహించిన విషయం తెలిసిందే. అందులో పెళ్ళకూరు మండలం పుల్లూరు ఇసుక రీచ్ వద్ద సిబ్బందిపై దాడి చేశారని వైస్ వైఎస్ఆర్సిపి నాయకుడు కామిరెడ్డి సత్యనారాయణరెడ్డిని పోలీసులు అరెస్టు చేశారు దాడి సమయంలో కంప్యూటర్లు ధ్వంసం చేయడంతో పాటు ప్రింటర్ రెండు సెల్ ఫోన్లు తీసుకెళ్లినట్లు కేసు నమోదు చేశారు ఇప్పటికే ఈ కేసులో పెళ్ళకూరు ఎంపీపీ శేఖర్ రెడ్డిని కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు సత్యనారాయణ రెడ్డిని రేణిగుంట విమానాశ్రయం నుంచి అరెస్టు చేసి నాయుడుపేట పట్టణానికి తీసుకువచ్చారు అరెస్టులో భాగంగా కామిరెడ్డిని వైద్య పరీక్షలు నిమిత్తం నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్య పరీక్షలు నిర్వహణ చేసి అనంతరం కోర్టులో హాజరుపరుచుటకు కామిరెడ్డిని నెల్లూరు కోర్టుకి తరలించడం జరిగింది. ఇటువంటి ఉద్రిక్త పరిస్థితులు తలెత్తకుండా డి.ఎస్.పి చెంచు బాబు ఆధ్వర్యంలో పెళ్ళకూరులో 144 సెక్షన్ విధించారు


## శివాలయ సచివాలయంను ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ఆకస్మిక తనిఖీ.. గైర్హాజరైన సిబ్బందిపై తీవ్ర ఆగ్రహం!



ప్రజా భూమి ప్రతినిధి వెంకటగిరి.

ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించాల్సిన ప్రభుత్వ అధికారులు, సిబ్బంది విధులకు డుమ్మా కొట్టడంపై వెంకటగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ . తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం ఆయన స్థానిక శివాలయము వీధి నందు ఉన్న సచివాలయం కార్యాలయంను ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో కేవలం ఇద్దరు సిబ్బంది మాత్రమే ఉండటం, మిగతా వారంతా ఎలాంటి సమాచారం లేకుండా విధులకు గైర్హాజరు కావడంపై ఎమ్మెల్యే మండిపడ్డారు.వెంటనే అటెండెన్స్ (హాజరు) రిజిస్టర్లను స్వయంగా పరిశీలించారు. విధులకు హాజరుకాని సిబ్బందిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, వారికి మెమోలు జారీ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ మరియు కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకునేలా చూస్తామని స్పష్టం చేశారు. "ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు అధికారులు, ప్రజాప్రతినిధులు ఎవరైనా సరే ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రజలకు అందుబాటులో ఉండి తీరాలి. ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తే సహించేది లేదు. పనితీరు మార్చుకోకపోతే కఠిన చర్యలు తప్పవు" అని ఎమ్మెల్యే హెచ్చరించారు. పారిశుధ్య నిర్వహణ, ఇతర ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వారిపై కూడా ఆయన అసహనం వ్యక్తం చేశారు.

## సర్పంచులకు ఘన సన్మానం -- ఎంపీపీ ప్రతిమ సుశీల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో



ప్రజాభూమి ప్రతినిధి (సత్యవేడు) కేవీబీపురం

తిరుపతి జిల్లా సత్యవేడు మండలంలో సర్పంచుల పదవీకాలం ఏప్రిల్ 3తో ముగియనున్న నేపథ్యంలో సోమవారం ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో సర్పంచులకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. మండల పరిధిలోని 28 గ్రామపంచాయతీల సర్పంచులను శాలువాలు కప్పి, పూలమాలలు వేసి సత్కరించారు. ఈ కార్యక్రమాన్ని సత్యవేడు ఎంపీపీ ప్రతిమ సుశీల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ ప్రతిమ సుశీల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాభివృద్ధి మరియు ప్రజా సమస్యల పరిష్కారంలో సర్పంచుల పాత్ర ఎంతో కీలకమని తెలిపారు. గ్రామ ప్రజల చేత నేరుగా ఎన్నికై సేవలందించే అత్యంత గౌరవనీయమైన పదవి సర్పంచులదేనని అన్నారు. పార్టీలకు అతీతంగా ప్రజలు ఎన్నుకునే ప్రజాప్రతినిధి సర్పంచే అని పేర్కొన్నారు. అందువల్ల సర్పంచులకు ప్రత్యేక అధికారాలు మరియు బాధ్యతలు ఉంటాయని ఆమె వివరించారు. అనంతరం జడ్పీటీసీ విజయలక్ష్మి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడంలో సర్పంచులు ఎనలేని కృషి చేశారని అన్నారు. ముఖ్యంగా సీసీ రోడ్లు, వీధి దీపాలు, డ్రైనేజీ వ్యవస్థల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టి అనేక నిర్మాణాలు చేపట్టారని చెప్పారు. గ్రామపంచాయతీలో ప్రభుత్వ కార్యక్రమాలు నిర్వహించాలన్నా సర్పంచ్ అనుమతి ఎంతో ముఖ్యమని, అంత ప్రాధాన్యత కలిగిన బాధ్యతగల పదవి సర్పంచులదేనని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, అధికారులు, సర్పంచులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షా కేంద్రాలపై ఖాకి,నిగాలో పరివేక్షణ




ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.

తిరుపతి జిల్లా రేణిగుంట పట్టణంలోని ఆరు సెంటర్లలో పదో తరగతి పరీక్షలు సోమవారం ప్రారంభం కావడంతో రేణిగుంట అర్బన్ పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేశారు. సీఐ జయచంద్ర ఆధ్వర్యంలో స్ట్రాంగ్ రూమ్ ల వద్ద ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా పరీక్ష,కేంద్రాల పరిసర ప్రాంతాలలో జిరాక్స్ సెంటర్లను మూసి వేయించారు.సీసీటీవీ కెమెరాల ద్వారా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. పరీక్ష కేంద్రాల వద్ద అర్ధగంట ముందుగానే రావాలని తెలిపారు.విద్యార్థులు ఎవరైనా పరీక్ష కేంద్రాల వద్దకు లిఫ్ట్ అడిగితే వారికి సహాయం చేయవలసిందిగా తెలిపారు.నిమిషం ఆలస్యమైన పరీక్ష కేంద్రాల లోపలికి అనుమతించమని నిబంధనలను అమలు చేశారు. ఈ కార్యక్రమంలో రేణిగుంట డిఎస్పి శ్రీనివాసరావు,అర్బన్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## తిరుపతి నుంచే రైల్వే డివిజనల్ కార్యకలాపాలు నిర్వహించాలి

### --లోక్సభ జీరో అవర్లో ఎంపీ గురుమూర్తి డిమాండ్

ప్రజాభూమి ప్రతినిధి: తిరుపతి

తిరుపతి రైల్వే స్టేషన్కు సంబంధించిన రైల్వే విభాగ కార్యకలాపాలు ప్రస్తుతం గుంతకల్ నుంచి నిర్వహిస్తున్న నేపథ్యంలో, ప్రయాణికుల అధిక రద్దీ కారణంగా వాటిని కొంతవరకు



తిరుపతి నుంచే నిర్వహించాల్సిన అవసరం ఉందని తిరుపతి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మద్దిల గురుమూర్తి లోక్సభ జీరో అవర్లో ప్రస్తావించారు. తిరుపతి దేశంలోని ప్రధాన పుణ్యక్షేత్రాల్లో ఒకటిగా ఉండటంతో పాటు ప్రముఖ విద్యా, వైద్య కేంద్రంగా కూడా నిలిచిందని ఆయన తెలిపారు. తిరుమలకు ఏడాది పొడవునా లక్షలాది మంది భక్తులు వస్తుండటంతో పాటు విశ్వవిద్యాలయాలు, వైద్య విద్యాసంస్థలు ఉండటం వల్ల విద్యార్థుల ప్రయాణాలు కూడా నిరంతరం కొనసాగతాయని సభ దృష్టికి తీసుకెళ్లారు. తిరుపతి రైల్వే స్టేషన్ మరియు తిరుపతి--రేణిగుంట రైల్వే మార్గం ద్వారా రోజుకు సుమారు లక్షన్నర మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్నారని, దీంతో రైల్వే కార్యకలాపాలు మరియు ప్రయాణికుల నిర్వహణపై అధిక ఒత్తిడి ఏర్పడుతోందని పేర్కొన్నారు. సాధారణంగా రైల్వే పరిపాలనా విధానాల ప్రకారం ప్రయాణికుల రద్దీ అధికంగా ఉండే ప్రధాన స్టేషన్ నుంచే విభాగీయ కార్యకలాపాలు నిర్వహించడం ఆనవాయితీ అని అన్నారు. అంతేకాకుండా తిరుపతి స్టేషన్ నుంచి ప్రయాణించే ప్రయాణికుల ద్వారా వచ్చే ఆదాయం కూడా పలు డివిజన్ కేంద్రాల కంటే ఎక్కువగా ఉందని గుర్తు చేశారు. కేంద్ర మంత్రులు, పార్లమెంటరీ కమిటీ సభ్యులు వంటి ప్రముఖుల తరచు పర్యటనలు కూడా తిరుపతికి జరుగుతున్న నేపథ్యంలో ఇక్కడ ప్రత్యక్షంగా రైల్వే విభాగ పర్యవేక్షణ ఉండటం అవసరమని చెప్పారు. అందువల్ల కనీసం వారానికి మూడు రోజులు అయినా రైల్వే విభాగ కార్యకలాపాలను తిరుపతి నుంచే నిర్వహించేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఎంపీ గురుమూర్తి కోరారు.

## రైతులు బాగుంటే... రాష్ట్రం బాగుంటుంది

### - ఎమ్మెల్యే పులివర్తి నాని




ప్రజా భూమి ప్రతినిధి,
తిరుపతి రూరల్

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూడా రైతు కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తే ఆయనకు రైతు కష్టాలు ప్రతి ఒక్కటి తెలుసు అని రైతు బాగుంటే రాష్ట్రం బాగుంటుందని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారులి సోమవారం తిరుపతి రూరల్ మండలం పంచాయతీ కుంట్రపాక గ్రామంలో రైతన్నా మీకోసం కార్యక్రమం నిర్వహించారూ.ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే పులివర్తి నాని కి ఘన స్వాగతం పలికిన కూటమి నాయకులు కార్యకర్తలు ప్రజలు..అన్నదాత సుఖీభవ కార్యక్రమం పై గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పంపిన సందేశాన్ని రైతులకు వినిపించిన అధికారులు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రైతు కుటుంబంలో ఆనందం కోసమే కూటమి ప్రభుత్వ ఆరాటం అన్నారు తిరుపతి రూరల్ మండలంలో 2911 మంది రైతులకు కోటి 64 లక్షల రూపాయలు మూడో విడత విడుదలచేసింది.లిలిఅన్నదాత సుఖీభవ పథకం రైతులకు అందుతున్న తీరుపై స్వయంగా గ్రామంలోని రైతుల ఇండ్లకు వెళ్లి అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల సమయంలో మీ గ్రామానికి వచ్చినప్పుడు కూటమి నాయకత్వంలో ఇచ్చిన హామీలతో పాటుగా మీ గ్రామానికి ఇచ్చిన హామీలను కూడా నెరవేర్చమన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

## రాబోయే 2029ఎన్నికల్లో అవకాశం వస్తే ఎమ్మెల్యేగా అభ్యర్థిగా మీ ముందుకు వస్తా ప్రతిమా సుశీల్ కుమార్ రెడ్డి వెల్లడి



ప్రజా భూమి ప్రతినిధి సత్యవేడు.

రాబోయే 2029 ఎన్నికల్లో సత్యవేడు జనరల్ అయ్యే పక్షంలో ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు తాను సిద్ధంగా ఉన్నానని ఎన్నో ఏళ్లుగా నా మనసులో ఉన్న ఈ కోరిక కూడా మీ ఆశీస్సులతో నెరవేరుస్తారని ఆశిస్తున్నానంటూ ఎంపీపీ ప్రతిమ సుశీల్ కుమార్ రెడ్డి సోమవారం నాడు ఎంపీడీవో కార్యాలయం లో సర్పంచుల సన్మాన సభ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీపీ ప్రతిమ సుశీల్ కుమార్ రెడ్డి నిండు సమావేశంలో అన్నారు. అకస్మాత్తుగా ఎంపీపీ ప్రతిమారెడ్డి ఎమ్మెల్యే అభ్యర్థిగా తాను సిద్ధంగా ఉన్నట్టు ప్రకటించడంతో వైసిపి, టిడిపి, జనసేన పార్టీ వర్గాల్లో సత్యవేడు మండలంలో తీవ్ర చర్చనీయం కొనసాగుతోంది.


## రామ్ జీ వద్దు.. గాంధీ ముద్దు




ప్రజా భూమి ప్రతినిధి
-శ్రీకాళహస్తి టౌన్

రామ్ జీని సవరించి మాహాత్మా గాంధీ పేరుతోటే ఉపాధి హామీ పథకం కొనసాగిం చాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు అన్నారు. సోమవారం స్థానిక సుందరయ్య భవన్లో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బాలకృష్ణ అధ్యక్షతన ఆ సంఘం తిరుపతి జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన దడాల సుబ్బారావు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసేందుకు మోదీ ప్రభుత్వం కుట్ర పన్నుతోందని విమర్శించారు. పథకానికి మతం రంగు పూసి గాంధీ స్థానంలో కొత్తగా విబిజి రాంజీ పేరుగా మార్చిందని ఆరోపించారు. ఏడాదికి వందరోజులు పని దినాలు కనిపిస్తున్నట్లు వ్యవసాయ కూలీలకు నమ్మబలికి బడ్జెట్లో నిధులు తగ్గించి, కూలీలకు ద్రోహం చేశారని విమర్శించారు. పాత పథకంలో సంవత్సరానికి ఇచ్చే నిధులలో 90 శాతం కేంద్ర ప్రభుత్వం, కేవలం 10 శాతమే రాష్ట్ర ప్రభుత్వాలు భరిస్తున్నాయని తెలిపారు. అయితే దాన్ని 60:40గా మార్చి కేంద్రం పథకం నుంచి తప్పుకోవాలని చూస్తోందనీ, తద్వారా రాష్ట్రాలను అదే బాట పట్టించాలని యోచిస్తోందంటూ మండిపడ్డారు. ఉపాధి పథకాన్ని రక్షించుకునేందుకు వ్యవసాయ కూలీలంతా తిరగబడాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా ఏప్రిల్ నెల 29, 30 తేదీలలో సత్యవేడులో జిల్లా మహాసభలు, మే నెల 6, 7 ,8 తేదీలలో అమలాపురంలో రాష్ట్ర మహాసభలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వందవాసి నాగరాజు, అధ్యక్ష ,కార్యదర్శులు బాలకృష్ణ, దాసరి జనార్దన్, అంగేరి పుల్లయ్య, గురవమ్మ, రమణయ్య, రాజగోపాల్, శంకరయ్య, ముని శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## పేద ముస్లిం కుటుంబాలకు మున్సిపల్ చైర్మన్ రంజాన్ తోఫా పంపిణీ



ప్రజాభూమి,పులివెందుల టౌన్

పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని స్థానిక మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ ముస్లిం సోదరులకు అండగా నిలిచారు.స్థానిక జామియా మసీద్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పేద ముస్లిం కుటుంబాలకు ఆయన సొంత నిధులతో 'రంజాన్ తోఫా' (నిత్యవసర సరుకులు) పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ముస్లిం నాయకులు నూరుల్లా మాట్లాడుతూ చైర్మన్ వరప్రసాద్ గత ఆరు ఏళ్లుగా ప్రతి ఏటా రంజాన్ మాసంలో తన సొంత ఖర్చుల తో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని కొనియా డారు.పేద ముస్లిం కుటుంబాలు పండుగను సంతోషంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో ఆయన చేస్తున్న ఈ కృషి అభినందనీయమని పేర్కొన్నా రు.రంజాన్ తోఫా పంపిణీ చేయడానికి విచ్చేసిన చైర్మన్ వరప్రసాద్కు ముస్లిం పెద్దలు సంప్రదాయ బద్ధంగా స్వాగతం పలికారు. జామీఇమాం దుశ్శా లువాతో ఆయనను ఘనంగా సత్కరించారు. అనంతరం మౌలానా ముహమ్మద్ ఆరిషా నేతృ త్వంలో ముస్లిం సోదరులు ఆయన క్షేమం కోసం ప్రత్యేక ప్రార్థనలు (దువా)చేశారు.ఈ కార్యక్రమంలో ముస్లిం నాయకులు నూరుల్లా, కౌన్సిలర్లు ఖాదర్ బాషా, పార్నపల్లి కిషోర్,మస్తాన్,షఫీ వైఎస్ఆర్సిపి కార్యకర్తలు,పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## 104 వాహనాల జిల్లా కమిటీ సమావేశం

### - డి ఎం హెచ్ ఓ డాక్టర్ కె నాగరాజు



ప్రజా భూమి, కడప సిటీ :

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్య లయంలో డి ఎం హెచ్ ఓ డాక్టర్ కే నాగరాజు తమ ఛాంబర్ లో 104 వాహనముల కు సంబంధించిన జిల్లా కమిటీ సమావేశము జరిగినది.ఈ స మావేశంలో.వై. యస్. ఆర్. క డప జిల్లాలో, పరిమితి దాటి నిరుపయోగంగా ఉన్న 17 పాత 104 వాహనముల కు ఈ నెల 25-03-2026వ తేదీ నఉదయం11 గంటలకువేలం వేయుటకు కమిటీ తీర్మానం చేయడం జరిగినది. గుర్తింపు పొందిన వేలం పాటదారులు హెచ్.టి.టి. పి.ఎస్. కొనుగో లు .ఏపీ .గవర్నమెంట్ .ఇన్ .వెబ్సైటు లో కనీస రుసుము చెల్లించివేలంలోపాల్గొనవచ్చునని, కమిటీ చైర్ పర్సన్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్.నాగరాజు తెలియ చేశ రు.ఈ కమిటీ సమావేశంలో డీమ్ హెచ్ ఓ కార్యాలయం అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ విజ య భాస్కర్,డీపీఎశీ డాక్టర్ ప్రవీణ్ కుమార్,మోటార్ వే హికల్ ఇన్స్పెక్టర్ ఇస్మాయిల్ ఖాన్,చీఫ్ మెకానికల్ ఇంజనీ ర్ ఏపీ ఎస్ ఆర్ టి సి ధీలేశ్వర రావు, అసిస్టెంట్ ట్రాన్స్ పోర్ట్ ఆఫీసర్ జివి. రఘునాధ వర్మ, సర్వీస్ ఇంజనీర్ మురళీకృష్ణ పాల్గొనడం జరిగినది.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 352 అర్జీలు

### ప్రజా సమస్యల పరిష్కార వేదిక ( పి జి ఆర్ ఎస్ ) కు వచ్చిన అర్జీదారుల సమస్యలపై సకాలంలో పరిష్కారం చూపాలి -: జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్





ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి కలెక్టరేట్

ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) కార్యక్రమంలో వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) లో జిల్లా కలెక్టర్ అర్జీదారులకు గౌరవప్రదంగా కుర్చీ ఏర్పాటుతో, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులకు త్రాగునీటి సౌకర్యం, మెడికల్ క్యాంప్, గ్రామాల నుండి వచ్చు అర్జీ దారులకు టి సరఫరా తదితర సౌకర్యాలను కల్పించి వారి సమస్యలను సావధానంగా వింటూ అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా పీ జి ఆర్ ఎస్ లో వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదని తెలిపారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఎ ఓపెనింగ్ లేకుండా అర్జిదారుడు సంతృప్తి చెందేలా అర్జీలకు పరిష్కారం చూపాలన్నారు. పీ జి ఆర్ ఎస్ లో వచ్చు అర్జీలపై నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్.గోవిందరావు, జిల్లా రెవెన్యూ అధికారి నరసింహులు స్పెషల్ డిప్యూటీ కల్లెక్టర్లు శివ శంకర్ నాయక్, రోజ్మాండ్ లతో కలసి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులను స్వీకరించి, ఆన్లైన్ నమోదుతో సిబ్బంది రసీదులు అందించారు.

శాఖల వారీగా అర్జీల వివరాలు.-రెవెన్యూ-232,పంచాయతీరాజ్-16, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్-11, గ్రామీణ పేదరిక నిర్మూలన సొసైటీ -19, హోమ్ -16, సర్వే శాఖ-6, డిసేబుల్ వెల్ఫేర్ -1, స్కూల్ ఎడ్యుకేషన్ -2, బి.సి కార్పొరేషన్ - 1, వాటర్ రిసోర్సెస్ -3, ఎండోమెంట్ -1, హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్టైల్స్ -1, ఏపీ ఎస్పీడీసీఎల్ -6, ఫ్యామిలీ వెల్ఫర్ - 4, స్కిమ్స్ - 1, సెకండరీ హెల్త్ - 1, హౌసింగ్ -2, ఎన్ హెచ్ ఏ ఐ -2, సివిల్ సప్లైస్ -5, రోడ్స్ అండ్ బిల్డింగ్స్ -1, రూరల్ డెవలప్మెంట్ -1, సమగ్ర శిక్ష అభియాన్ -2, అనిమల్ హస్బెండరీ -1, సోషల్ వెల్ఫేర్ -3, ఎల్డీఎం -1, టూరిజం -1, టీటీడీ -1, రూరల్ వాటర్ సప్లై ఇంజనీరింగ్ -3, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ -2, ఏపీఎస్ఆర్టీసీ -2, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ -1, ఫారెస్ట్ - 1, అగ్రికల్చర్ -1 వెరసి మొత్తం 352 అర్జీలు రావడం జరిగిందని, సంబంధిత అధికారులు అందరు సదరు అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి వేగవంతంగా పరిష్కరించాలని స్పందనకు హాజరయిన వివిధ శాఖలకు సంబందించిన జిల్లా అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

## ఆంధ్ర రాష్ట్ర అవతరణకు అమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన పోరాటానికి తెలుగు వాడిగా గర్విస్తున్నా

### అమరావతిలో 58 అడుగుల అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహావిష్కరణ చేసిన ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, మానవ వనరుల శాఖ మంత్రులు- జిల్లా కలెక్టర్ డా. ఎస్.వెంకటేశ్వర్

### తెలుగు వారి కోసం ఎనలేని కృషి చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు -ఆంధ్ర రాష్ట్ర అవతరణతో తెలుగు వారు గర్వంగా జీవిస్తున్నారు -:స్థానిక ఎం ఎల్ ఏ ఆరణి శ్రీనివాసులు






ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి కలెక్టరేట్.

ఆంధ్ర రాష్ట్ర అవతరణకు అమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన పోరాటానికి తెలుగు వాడిగా గర్విస్తున్నానని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ పేర్కొన్నారు. అమరజీవి పొట్టి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా రాష్ట్ర రాజధాని అమరవతిలో 58 అడుగుల పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ ల తో కలసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా ప్రజలందరూ వర్చువల్ విధానంలో వీక్షించే విధంగా అవకాశం కల్పించారు. కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టరేట్ లోని విసి హాల్ నందు ఏర్పాటు చేసిన పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు స్థానిక ఎంఎల్ఏ ఆరణి శ్రీనివాసులు, జాయింట్ కలెక్టర్. ఆర్.గోవిందరావు, డిఆర్ఓ జి. నరసింహులు, హస్త కళల చైర్ పర్సన్ పసుపులేటి హరి ప్రసాద్, గ్రీన్ అండ్ బ్యూటిఫికేషన్ చైర్ పర్సన్ సుగుణమ్మ, యాదవ కార్పొరేషన్ ఛైర్మన్ నరసింహ యాదవ్, మాజీ మంత్రి పనబాక లక్ష్మి, వన్నెకుల క్షత్రియ ఛైర్మన్ సి.ఆర్ రాజన్, మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ, ఆర్యవైశ్య నాయకులు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ముందుగా రుయా ఆసుపత్రి వద్ద ఏర్పాటు చేసిన పొట్టి శ్రీరాములు విగ్రహానికి జిల్లా కలెక్టర్ పూల మాల వేసి అంజలి ఘటించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర అవతరణ నిమిత్తం అమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన త్యాగ నిరాతిని గుర్తించేలా రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, మానవ వనరుల శాఖ మంత్రుల చేతుల మీదుగా రాష్ట్ర రాజధాని అమరావతిలో 58 అడుగుల అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహావిష్కరణ జరగడం తెలుగు వారికి గర్వకారణమన్నారు. పొట్టి శ్రీరాములు నిరావాడికంగా చేసిన 58 రోజుల ఆమరణ నిరాహారదీక్ష కారణంగానే భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అవతరించిందన్నారు. తెలుగు మాట్లాడే ప్రజలందరికీ ఒక రాష్ట్రం, గుర్తింపు, సాంప్రదాయ, కట్టుబాట్లు ఉండేలానే ఉద్దేశ్యంతో భారత దేశానికి స్వాతంత్ర్యం అవతరించిన అనంతరం పొట్టి శ్రీరాములు మరణానంతరం అప్పటి ప్రధానమంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ ఆధ్వర్యంలో కర్నూల్ రాజధానిగా ఆంధ్ర రాష్ట్ర అవతరణ జరిగిందని, అనంతరం తెలంగాణగా పిలవబడే హైదరాబాద్ లోని తెలుగు మాట్లాడే వారిని కలుపుకుని 1956 నవంబర్ 01న హైదరాబాద్ రాజధానిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అవతరించిందన్నారు. వీటితో పాటు తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రాలు భాషా ప్రయుక్తంగా ఏర్పడ్డాయన్నారు. అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని ప్రతి జిల్లాలో ప్రజలు వీక్షించేలా ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. గాంధేయవదిగా ఉంటూ మహాత్మా గాంధీజీ చేపట్టిన ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాల్లో చురుకుగా పాల్గొని ఆయన ఆశీస్సులు, మన్ననలు పొందారన్నారు. పొట్టి శ్రీరాములు చేసిన త్యాగనిరతికి తెలుగు వాడిగా గర్వపడుతున్నానని కలెక్టర్ పేర్కొన్నారు.

తిరుపతి ఎంఎల్ఏ మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు నిరాహారదీక్ష ఫలితంగా ఆంధ్ర రాష్ట్రం అవతరించిందని, పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా అమరావతిలో 58 అడుగుల విగ్రహం ఏర్పాటు చేసుకున్నామని, అలాగే తిరుపతి పట్టణంలోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలతో సత్కరించుకున్నామన్నారు. తెలుగు వారు పడుతున్న కష్టాలను చూసి చలించి 58 రోజుల నిరవదిక నిరాహార దీక్ష చేశారన్నారు. తెలుగు వారి కోసం ఎనలేని కృషి చేసిన ఆయన త్యాగాన్ని మరువలేమన్నారు. ఆంధ్ర రాష్ట్ర అవతరణతో తెలుగు వారు గర్వంగా జీవిస్తున్నామన్నారు. ఆర్య వైశ్యుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

## సుబ్బయ్యగుంటలో అన్నదాత సుఖీభవ. కార్యక్రమంలో ఎమ్మెల్యే



ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.

సుబ్బయ్యగుంట గ్రామంలో రైతన్న మీకోసం వారోత్సవాల్లో పాల్గొన్న శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి . అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకానికి సంబంధించి సూపర్ సిక్స్ లో భాగంగా ఒక సంవత్సరానికి 20వేల రూపాయలు రైతు కుటుంబానికి విజయవంతంగా మూడు దఫాలలో జమ చేసి ఇంటింటికి వెళ్లి సీఎం గారి సందేశం , వ్యవసాయంలో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రేణిగుంట మండలంలో 3296 రైతు కుటుంబాలకు గాను 9.5 కోట్ల రూపాయలని ప్రభుత్వం రైతు ఖాతాలలో జమ చేసిందని తెలియజేశారు. 11200 యూరియా బస్తాలను రైతుల ఇంటి ముంగిట రైతుసేవ కేంద్రాలలో వ్యవసాయ శాఖ వారు పంపిణీ చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చెంచయ్యనాయుడు మండల నాయకులు, చెర్లోపల్లి సుబ్రహ్మణ్యంరెడ్డి, ముని చంద్రారెడ్డి, చిన్నారెడ్డి, మునస్వామినాయుడు , సింగల్,విండో చైర్మన్ భాస్కర్ రెడ్డి, డి. పుష్పనాదన్, వెంకటమునిరెడ్డి నాదముని రెడ్డి , నిరంజన్, రామస్వామి, ఈశ్వర్ రెడ్డి, సీతారామరెడ్డి, గజేంద్రయ్య, సుమన్,మహిళానాయకురాలు మేరీ,ఎమ్మార్వో ,ఎంపీడీవో, వెటర్నరీ ఎడి, మిగతా సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ సిటిని ప్రపంచ స్థాయి పారిశ్రామిక నగరంగా తీర్చిదిద్దిన ఎండి డా. రవీంద్ర సన్నారెడ్డి




ప్రజా భూమి ప్రతినిధి వరదయ్యపాలెం

దక్షిణ భారతదేశంలో ప్రముఖ పారిశ్రామిక నగరంగా ఎదిగిన శ్రీ సిటీ అభివృద్ధికి ప్రధాన శక్తిగా నిలిచింది శ్రీ సిటీ మేనేజింగ్ డైరెక్టర్ రవీంద్ర సన్నారెడ్డి నాయకత్వం. ఒకప్పుడు వెలవెలబోయిన భూములను ప్రపంచ స్థాయి పారిశ్రామిక కేంద్రంగా మార్చి వేలాది ఉద్యోగాలకు మార్గం సుగమం చేశారు. శ్రీ సిటీ ను సమగ్ర వ్యాపార నగరంగా అభివృద్ధి చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. శ్రీసిటీ ప్రస్తుతం దేశంలోనే ప్రముఖ స్పెషల్ ఎకనామిక్ జోన్లలో ఒకటిగా ఎదిగి అంతర్జాతీయ కంపెనీలను ఆకర్షిస్తోంది. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, పారిశ్రామిక పార్కులు, నివాస ప్రాంతాలు, విద్యా సంస్థలు, లాజిస్టిక్స్ సదుపాయాలతో ఈ వ్యాపార నగరం వేగంగా అభివృద్ధి చెందుతోంది. ఈ ప్రాంతంలో ఇప్పటికే వేలాది మందికి ఉపాధి లభిస్తోంది. పలు అంతర్జాతీయ కంపెనీలు పెట్టుబడులు పెట్టడంతో శ్రీ సిటీ దేశంలో ఎయిర్ కండిషనర్ తయారీ కేంద్రంగా కూడా గుర్తింపు పొందుతోంది. ఇక్కడ ఉన్న పరిశ్రమలు దేశీయ ఉత్పత్తి మరియు ఎగుమతులకు పెద్ద ఎత్తున సహకరిస్తున్నాయి. ఇటీవల పరిశ్రమల అభివృద్ధికి చేసిన సేవలను గుర్తించి, నేషనల్ కౌన్సిల్ ఆన్ వాజ్ఞం ఒ ఇండస్ట్రియల్ జోన్స్కు 2026--27 కాలానికి చైర్మన్గా రవీంద్ర సన్నారెడ్డి నియమితులయ్యారు. దేశంలో పారిశ్రామిక పెట్టుబడులను పెంచడం, ఎగుమతులను ప్రోత్సహించడం ఆయన లక్ష్యంగా పేర్కొన్నారు. శ్రీసిటీ అభివృద్ధి ద్వారా తిరుపతి జిల్లా మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పారిశ్రామికంగా కొత్త గుర్తింపు తెచ్చిన నాయకుడిగా డా . రవీంద్ర సన్నారెడ్డి పేరు నిలిచింది. పారిశ్రామిక పెట్టుబడులు, ఉద్యోగావకాశాలు పెంపు ద్వారా రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి ఆయన చేస్తున్న సేవలు విశేషంగా ప్రశంసలు అందుకుంటున్నాయి.

## బోధన సామగ్రి వినియోగంతో విద్యార్థుల్లో మెరుగైన నైపుణ్యాలు

### - ఏం ఈ ఓ, ఏ ముని సుబ్రహ్మణ్యం

ప్రజా భూమి ప్రతినిధి, బుచ్చినాయుడు కండ్రిగ





తిరుపతి జిల్లా బి.ఎన్ కండ్రిగ మండలంలోని కుక్కంబాకం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సోమవారం మండల విద్యాశాఖ అధికారి ముని సుబ్రహ్మణ్యం సందర్శించారు. ఈ సందర్భంగా పునాది స్థాయి చదువు-లెక్కల కార్యక్రమం కింద విద్యార్థుల సామర్థ్యాలను అంచనా వేసి వారి ప్రతిభను పరీక్షించారు. విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు చక్కగా సమాధానాలు చెప్పి తమ ప్రతిభను ప్రదర్శించారు. పాఠశాలలో మొత్తం 29 మంది విద్యార్థులు ఉండగా అందులో ఇద్దరు ప్రత్యేక అవసరాల విద్యార్థులు ఉన్నారు. మిగిలిన 27 మంది విద్యార్థుల్లో 1వ తరగతిలో 9 మంది ఉండగా అందులో 7 మంది ఆకాశ స్థాయిలో, ఒకరు పర్వత స్థాయిలో, ఒకరు ప్రవాహ స్థాయిలో ఉన్నారు. 2వ తరగతిలో 4 మంది విద్యార్థుల్లో 3 మంది ఆకాశ స్థాయిలో, ఒకరు పర్వత స్థాయిలో ఉన్నారు. 3వ తరగతిలోని 4 మంది విద్యార్థులు అందరూ ఆకాశ స్థాయిలో ఉన్నారు. 4వ తరగతిలో 5 మంది విద్యార్థుల్లో 4 మంది ఆకాశ స్థాయిలో, ఒకరు పర్వత స్థాయిలో ఉన్నారు. 5వ తరగతిలోని 5 మంది విద్యార్థులందరూ ఆకాశ స్థాయిలో ఉన్నారు. మొత్తం 27 మంది విద్యార్థుల్లో 24 మంది ఆకాశ స్థాయిలో మంచి సామర్థ్యాలు సాధించారని మండల విద్యాశాఖ అధికారి తెలిపారు. ప్రభుత్వం అందించిన బోధన-అభ్యాస సామగ్రి కిట్లు అయిన జాదూ పీతారా, తరగతి ప్రకారం బోధన, పునాది స్థాయి చదువు-లెక్కల కార్యక్రమాలను సక్రమంగా వినియోగించి విద్యార్థుల్లో మంచి నైపుణ్యాలు పెంపొందించేందుకు కృషి చేసిన ప్రధానోపాధ్యాయులు కోదండరావు, ఉపాధ్యాయుడు ఉదయ్ కుమార్లను ఆయన అభినందించారు. అనంతరం విద్యార్థులతో కలిసి డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనాన్ని రుచి చూసి, భోజనం నాణ్యతను పరిశీలించారు.

## మహనీయుడు అమరదేవి శ్రీపొట్టి శ్రీరాములు జయంతి



ప్రజాభూమి ప్రతినిధి
:శ్రీకాళహస్తి టౌన్

తెలుగు జాతి ఆత్మగౌరవ ప్రతీక, ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం తన ప్రాణాలనే త్యాగం చేసిన మహనీయుడు అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భం గా ఈరోజు శ్రీకాళహస్తి మున్సిపల్ కార్యాల యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించిన స్థానిక ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి .ఈ కార్యక్రమంలో ఆర్డీవో , మున్సిపల్ కమిషనర్ మరియు మన కూటమి నాయకులు పాల్గొని ఆ మహనీయుని త్యాగనిరతిని స్మరించుకున్నాము. ఈ సందర్భంగా ఒక కీలక నిర్ణయం తీసుకున్నాము.. వచ్చే ఏడాది పొట్టి శ్రీరాములు జయంతి నాటికి మన శ్రీకాళహస్తిలో ఆయన విగ్రహాన్ని ప్రతిష్ఠిస్తామని ఈ రోజు సగర్వంగా ప్రకటిస్తున్నాను. తెలుగు వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయే ఆయన ఆశయాల సాధనలో మనమందరం భాగస్వాములవుదాం. ఈ కార్యక్రమం కమిషనర్.మున్సిపల్ శాఖ అధికారులు టిడిపి నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు

ప్రజాభూమి

జనరల్ 11

మంగళవారం 17 మార్చి 2025

# ధర్మవరం అభివృద్ధికి ప్రణాళికాబద్ధ చర్యలు: మంత్రి సత్యకుమార్ యాదవ్

## ఎన్నికలు రాజకీయాలకే... మిగతా సమయం ప్రజల అభివృద్ధికే -- మంత్రి సత్య కుమార్ యాదవ్

## సాగు, తాగునీటి సమస్యల పరిష్కారమే లక్ష్యం -- మంత్రి సత్య కుమార్ యాదవ్



ప్రజాభూమి, ధర్మవరం

ధర్మవరం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిల్ సమావేశం సజావుగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లకు చివరి సమావేశం అయినందున ధర్మవరం ఎమ్మెల్యే, ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ముఖ్యఅతిథిగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ కాచెర్ల లక్ష్మి మంత్రి కు స్వాగతం పలికారు. అనంతరం వారు మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ధర్మవరానికి చేసిన అభివృద్ధి పనులను వివరిస్తూ, అవకాశం ఇచ్చిన మంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు. తదుపరి మంత్రి సత్య కుమార్ యాదవ్ పట్టణ అభివృద్ధి, మౌలిక సదుపాయాల విస్తరణ, భవిష్యత్ ప్రణాళికలపై కౌన్సిల్ సభ్యులతో సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.... రాయలసీమ ప్రాంతంలో, ముఖ్యంగా ధర్మవరం ప్రాంతంలో ఎన్నో సంవత్సరాలుగా కొనసాగుతున్న సాగు మరియు తాగునీటి సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుందని తెలిపారు. ప్రజలకు అనునిత్యం నీటి సరఫరా చేస్తామని వారు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న స్మార్ట్ సిటీస్ మిషన్ మరియు అమృత్ మిషన్ పథకాల ద్వారా మున్సిపాలిటీల అభివృద్ధికి సుమారు 4,000 కోట్ల నిధులు కేటాయించబడినట్లు తెలిపారు. ఈ నిధులతో పట్టణాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని వివరించారు. పట్టణ శివారు ప్రాంతాల్లో గతంలో సరైన రహదారులు లేకపోవడం, విద్యుత్ స్తంభాల కొరత వంటి సమస్యలు తీవ్రంగా ఉండేవని పేర్కొన్నారు. అయితే ప్రస్తుతం కొత్త రహదారులు నిర్మించడం, విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయడం వంటి అభివృద్ధి పనులను మున్సిపల్ కౌన్సిల్ ద్వారా విజయవంతంగా పూర్తి చేశామని తెలిపారు. పట్టణంలో పెరుగుతున్న విద్యుత్ వినియోగాన్ని దృష్టిలో ఉంచుకుని విద్యుత్ వ్యవస్థను బలోపేతం చేయడానికి సుమారు 110 కోట్లతో ప్రత్యేక ప్రాజెక్టును చేపట్టామని మంత్రి తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సేతు బంధన్ స్కీమ్ పథకం కింద మంజూరు చేసిన ఫ్లైఓవర్ నిర్మాణ పనులను వేగవంతం చేస్తున్నామని తెలిపారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న భూసేకరణ పరిహారాన్ని దశల వారీగా పంపిణీ చేయడం ద్వారా కోర్టు వివాదాలను పరిష్కరించామని చెప్పారు. ధర్మవరం పట్టణానికి దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్‌ను తీసుకువచ్చామని మంత్రి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్లు శంషాద్ బేగం, జయరాం రెడ్డి, కౌన్సిలర్లు మాసపల్లి సాయికుమార్, చందమూరు నారాయణరెడ్డి, గోరకాటి పురుషోత్తం రెడ్డి, బ్రహ్మయ్య, చింత ఎల్లయ్య, గజ్జల శివ, పెనుజూరు నాగరాజు, వక్కల రమణయ్య, కేతా లోకేష్, మేడాపురం వెంకటేష్, తొండమాల రమాదేవి, ఉమాదేవి, డోలా ఓబులమ్మ, పురపాలక సంఘం అధికారులు పాల్గొన్నారు.

# ప్రతి పంచాయతీకి శ్రీకాళహస్తీశ్వర స్వామి ప్రచార రథం

## -- దేవస్థానం చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్



ప్రజా భూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి టౌన్

శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ప్రచార రథాన్ని నియోజకవర్గంలోని అన్ని గ్రామ పంచాయతీలకు పంపించేలా చర్యలు తీసుకుంటున్నామని దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్ తెలిపారు. నియోజకవర్గంలోని మొత్తం 135 గ్రామ పంచాయతీల్లో ఈ ప్రచార రథం తిరుగుతూ ఆలయ ప్రాశస్త్యాన్ని ప్రజలకు తెలియజేస్తుందని ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రచార రథం ద్వారా ఆలయంలో జరుగుతున్న వివిధ పూజలు, సేవలు, ఉత్సవాల వివరాలను భక్తులకు తెలియజేయడంతో పాటు దేవస్థానం కల్పిస్తున్న సదుపాయాల గురించి కూడా అవగాహన కల్పిస్తామని చెప్పారు. అలాగే పూజా టిక్కెట్ల వివరాలు, భక్తులకు అందిస్తున్న సౌకర్యాలపై కూడా సమాచారం అందించబడుతుందని తెలిపారు. ఇప్పటికే కొత్త ఈఓ బీకే వెంకటేశులు దేవస్థానం అద్దె గదుల్లో బస చేసే భక్తులకు అన్నప్రసాదం అందించేలా తీసుకున్న చర్యలు అభినందనీయమని చైర్మన్ పేర్కొన్నారు. అలాగే భక్తుల సౌకర్యార్థం ఉచిత బస్సులను ఇకపై ఆర్టీసీ బస్టాండ్ నుంచి దేవస్థానం వరకు నడిపేలా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. చైర్మన్ ఛాంబర్‌లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంపై వస్తున్న విమర్శలను కూడా ఆయన ఖండించారు. సీసీ కెమెరాలు తన హయాంలో కొత్తగా ఏర్పాటు చేసినవి కాదని, గతంలో కూడా చైర్మన్‌లు ఏర్పాటు చేసుకున్నారని గుర్తుచేశారు. సీసీ కెమెరాల ఏర్పాటు వల్ల ఆలయంలో జరిగే అవినీతి, అక్రమాలను అడ్డుకోవడం సులభమవుతుందని అన్నారు. కొందరు అక్రమార్కులు ఈ చర్యను జీర్ణించుకోలేక అనవసర ఆరోపణలు చేస్తూ బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ స్వామి వారి సేవలో భక్తులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామని చైర్మన్ స్పష్టం చేశారు. ట్రస్ట్ బోర్డు సమావేశంలో నిర్ణయం తీసుకుని ప్రచార రథాన్ని నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి ఒక్కో రోజు ఒక గ్రామం చొప్పున పంపేలా అనుమతి తీసుకుంటామని ఆయన తెలిపారు.

# అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం మరువలేనిది - జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

## అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా కలెక్టరేట్లో ఘన నివాళి



ప్రజా భూమి బ్యూరో మదనపల్లి

ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు త్యాగం మరువలేనిదని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పేర్కొన్నారు. అమరజీవి పొట్టి శ్రీరాములు 125 వ జయంతి సందర్భంగా సోమవారం మదనపల్లి జిల్లా కలెక్టరేట్ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లోని పి.జి.ఆర్.ఎస్ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ తో పాటు ఇంచార్జ్ జిల్లా జాయింట్ కలెక్టర్ మధుసూదన్ రావు,వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి ఇంచార్జ్ తేజస్విని,ఆర్యవైశ్య సంఘ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు. ముందుగా అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన చేసి పూలమాల వేసి జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ తో పాటుఇంచార్జ్ జిల్లా జాయింట్ కలెక్టర్ మసూదన్ రావు,ఆర్యవైశ్య సంఘ ప్రతినిధులు, నాయకులు తదితరులు ఘన నివాళులు అర్పించారు. ఇందులో భాగంగా రాజధాని అమరావతిలో శాఖమూరు పార్కు వద్ద ఏర్పాటు చేసిన 58 అడుగుల అమరజీవి పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహాన్ని గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆవిష్కరించగా, కార్యక్రమన్ని లైవ్ ద్వారా వర్చువల్ విధానంలో వీక్షించారు. పొట్టి శ్రీరాములు 125వ జయంతిని పురస్కరించుకుని రూ.150 కోట్ల అంచనా వ్యయంతో ఈ ప్రాజెక్టు తలపెట్టగా, 6.80 ఎకరాల స్థలంలో మొదటి దశ పనులు పూర్తి అయ్యాయి. పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్ కేవలం 6 నెలల్లోనే రికార్డు స్థాయిలో పనులు చేపట్టి 58 అడుగుల భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేసింది. విగ్రహాన్ని గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మాట్లాడుతూ... ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం తన ప్రాణాలను త్యాగం చేసిన మహనీయుడు పొట్టి శ్రీరాములు త్యాగస్ఫూర్తి ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని ఆయన పేర్కొన్నారు. అమర జీవి పొట్టి శ్రీరాములు ఒక గొప్ప త్యాగ మూర్తి, భాషా ప్రయుక్త రాష్ట్రాల కోసం పోరాటం చేసిన ఆద్యుడని కొనియాడారు. ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు 58 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలర్పించి, అమరజీవి యైన మహాపురుషుడని, ఆయన త్యాగ ఫలితమే, కర్నూలు రాజధానిగా ఆంధ్ర రాష్ట్రం 1953 అక్టోబర్ 1 న ఏర్పడిందన్నారు. అనంతరం, తెలంగాణ ప్రాంతంలో తెలుగు మాట్లాడే జిల్లాలను కలిపి 1956 నవంబర్ 1న ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిందన్నారు. మహాత్మా గాంధీ బోధించిన సత్యము, అహింస, హరిజనోద్ధరణ తదితర ఆశయాల కోసం జీవితాంతం కృషిచేసిన మహనీయుడన్నారు. ఇటువంటి మహనీయుల జీవితం నుండి స్ఫూర్తి పొంది యువత సన్మార్గంలో, దేశ భక్తితో మెలగాలని కోరారు. అమరజీవి పొట్టి శ్రీరాములు 125 వ జయంతి సందర్భంగా పి జి ఆర్ ఎస్ హాల్ నందు ఏర్పాటు చేసిన ఛాయాచిత్రాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.అంతకుముందుగా మదనపల్లి పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి ఇంచార్జ్ జిల్లా జాయింట్ కలెక్టర్ మధుసూదన్ రావు, మున్సిపల్ కమిషనర్ ప్రమీల, మదనపల్లి తాసిల్దార్ కిషోర్ కుమార్ రెడ్డి,ఆర్యవైశ్య సంఘాల ప్రతినిధులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఇంచార్జ్ జిల్లా జాయింట్ కలెక్టర్ మధుసూదన్ రావు మాట్లాడుతూ.. అప్పట్లో ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం వరుసగా 58 రోజుల పాటు నిరాహార దీక్ష చేసి, చివరికి జాతి కోసం ప్రాణాలర్పించిన మహనీయులు అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. దేశంలోని భాషా ప్రయుక్త రాష్ట్రాలకు స్ఫూర్తిగా నిలిచిన ఆయన మన తెలుగువారని చెప్పుకోవడం గర్వకారణం అన్నారు. అంతటి మహోన్నత, స్వాతంత్ర్య సమరయోధులు శ్రీ అమరజీవి త్యాగాన్ని ఈ రోజు తెలుగువారందరూ స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. యువత మహనీయుల త్యాగస్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మదనపల్లి తాసిల్దార్ కిషోర్ కుమార్ రెడ్డి ,మదనపల్లి మున్సిపల్ కమిషనర్ ప్రమీల, జిల్లా అధికారులు,కలెక్టరేట్ వివిధ సెక్షన్ ల సూపరింటెండెంట్ లు కలెక్టరేట్ సిబ్బంది, వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి ఇంచార్జ్ తేజస్విని ,మదనపల్లి ఆర్ ఐ,ఆర్యవైశ్య ప్రెసిడెంట్ బి.జె. పాండు, ఆర్యవైశ్య యూత్ ప్రెసిడెంట్ ఏలంపల్లె ప్రశాంత్,వాసవి ట్రస్ట్ మకం ప్రకాష్,నరసీపురం దివాకర్, దేవతా సతీష్, డాక్టర్ పి.వి.ఆర్ గుప్తా, డాక్టర్ ప్రసాద్ గుప్తా, వి. వి కృష్ణారావు,గార్ల చంద్ర మౌళి,పి.సరళ,కుసుమ కుమారి తదితర ఆర్యవైశ్య సంఘ నాయకులు, విద్యార్థినిలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నిర్వహించిన రైతన్న మీకోసం వారోత్సవాలు



ప్రజాభూమి, పుట్లూరు

గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి సూచనల మేరకు రైతన్న మీకోసం వారోత్సవాలు సోమవారం ఘనంగా నిర్వహించారు ఈ నెల 16వ తేదీ నుండి 25వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని ఏవో కాత్యాయని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి వ్యవసాయ మరియు అనుబంధ శాఖల అధికారులు గ్రామ స్థాయిలో పాల్గొంటారు. ఇందులో భాగంగా అధికారులు ప్రతి ఇంటికి వెళ్లి గౌరవ ముఖ్యమంత్రి గారి 5 సూత్రాలను (పంచ సూత్రాలు) 1.నీటి భద్రత 2.డిమాండ్ ఆధారిత పంటలు 3.అగ్రిటెక్ 4.ఫుడ్ ప్రాసెసింగ్ 5.ప్రభుత్వం నుంచి మద్దతు రైతులకు వివరించడం జరుగుతుంది. అంతే కాకుండా రాబోయే ఖరీఫ్ సీజన్ నందు వర్షాభావ సూచనలను ముందస్తుగా ఇవ్వడం వలన రైతులు పంటల సాగు విషయంలో తీసుకొనవలసిన జాగ్రత్తలను మరియు డ్రాట్ ప్రూఫింగ్ మోడల్ ( డిఆర్పియం), పీఎండిఎస్ పద్ధతులను పాటించడం వలన కలిగే ఉపయోగాలు మరియు ఆవశ్యకతను గూర్చి రైతులకు వివరించడం జరుగుతుంది. ఈ కార్యక్రమం నందు పి ఎ సి ఎస్ ప్రెసిడెంట్ గోవర్ధన్ రాజు, ఏ ఈ ఓనాగిరెడ్డి, వీహెచ్ఏ రవితేజ మరియు రైతులు పాల్గొనడం జరిగినది.

# అమరజీవి ప్రాణత్యాగం చిరస్మరణీయం

## - చరిత్రశాఖ అధ్యాపకుడు డా.బాలకొండ గంగాధర్



ప్రజాభూమి, వేంపల్లె

తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర సాధనకు అమరజీవి పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగం చిరస్మరణీయం అని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల చరిత్రశాఖ అధ్యాపకుడు డా.బాలకొండ గంగాధర్ అన్నారు. సోమవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రిన్సిపాల్ నాగేంద్ర మాట్లాడుతూ భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఏర్పాటైన మొదటి రాష్ట్రం ఆంధ్ర రాష్ట్రామని, 8 కోట్ల మంది తెలుగు ప్రజల ఆకాంక్ష అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైవియూ ప్రొఫెసర్ డా.ఈశ్వర్ రెడ్డి, అధ్యాపకులు మాధవరావు, రామకృష్ణ, మల్లేశ్వరమ్మ, కిరణ్మయి, షఫివుద్దీన్, ప్రసాద్, నాగలక్ష్మిదేవి, అరవింద్, పిడి తేజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ యువతలో క్రీడా ప్రతిభను వెలికి తీయడమే లక్ష్యం

## - సిఎస్‌డి-సిఎస్ఓ సంస్థ నిర్వాహకులు ఆర్.ఎస్. చంద్రశేఖర్ ...




ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.

గ్రామీణ యువతలో క్రీడా ప్రతిభను సాధించడమే సెంటర్ ఫర్ సస్టైనబుల్ డెవలప్మెంట్ (సి ఎస్ డి ) సంస్థ నిర్వాహకులు ఆర్ యస్ చంద్రశేఖర్ అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడా పోటీలను నిర్వహించడం ద్వారా యువతలో క్రీడను గుర్తించడం పాత సంస్కృతి సాంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందజేయడానికి అసోసియేషన్ నిరంతరం పనిచేస్తుందన్నారు. మై భారత్ , కేంద్ర యువజన వ్యవహారాలు , క్రీడల మంత్రిత్వ శాఖ సహకారంతో గ్రామీణ యువతకు క్రీడా అవకాశాలను కల్పించడానికి , సంప్రదాయ క్రీడలను ప్రోత్సహించడానికి వివిధ ప్రాంతాలలోహొబ్లాక్ స్థాయి క్రీడా పోటీలనుహొనిర్వహిస్తున్న నేపథ్యంలో కబడ్డీ, వాలీబాల్, బ్యాడ్మింటన్, చెస్ వంటి బృందం వ్యక్తిగత ఆటలతో శారీరక దృఢత్వాన్ని, క్రీడా స్ఫూర్తిని పెంపొందిస్తాయి హొగ్రామీణ యువతలో క్రీడా సంస్కృతిని, సామర్థ్యాన్ని ఆరోగ్యకరమైన పోటీని పెంపొందించడం. యువత అభివృద్ధిపై విస్తృత చర్యను ప్రేరేపించడానికి ఆరోగ్యం, ఫిట్‌నెస్ , క్రీడలు ప్రాధాన్యతా రంగాలు. యువతలో ఫిట్‌నెస్ , క్రీడల సంస్కృతిని పెంపొందించడం ,జాతీయ అంతర్జాతీయ ఖ్యాతిని సాధించడం అనే లక్ష్యాన్ని సాధించడానికి, ఈ కార్యక్రమం బ్లాక్ స్పోర్ట్స్ ఈవెంట్‌లను నిర్వహిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. దీనిలో భాగంగా సోమవారం నాయుడుపేట మండలం కారుమంచి వారి కండ్రిగ ప్రాథమిక పాఠశాల మైదానంలో ఆయా గ్రామాల నుంచి క్రీడలు నిర్వహించి ప్రతిబిన వారికి బహుమతులతో పాటు సర్టిఫికెట్లను అందజేశారు. ఆ గ్రామం లో అదేవిధంగా పొదుపు మహిళలను గుర్తించి వారికి లెమన్ అండ్ స్పూన్ మ్యూజికల్ చైర్స్ ఆటలు నిర్వహించి మొదటి బహుమతి రెండవ బహుమతిని సిఎస్‌డి-సిఎస్ఓ సంస్థ నిర్వాహకులు ఆర్.ఎస్. చంద్రశేఖర్ సమర్పించినారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆ గ్రామ సర్పంచి తోపాని వెంకటరమణయ్య ఎక్స్ ఎంపీటీసీ ఎన్వి కృష్ణయ్య పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. లక్ష్మీదేవి కానిస్టేబుల్ తోపృని రమేష్ తోపృనికృష్ణయ్య ఎన్జీవో టీచరు పి కేశవరెడ్డి టి. రవికుమార్; మరియు గ్రామస్తులు తదితరులు ఉత్సాహంగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసినారు.

# ఇళ్లకు ఉచితంగా పొజిషన్ సర్టిఫికెట్లు పంపిణీ



ప్రజాభూమి, హిందూపురం టౌన్

మున్సిపల్ పరిధిలోని 11వ వార్డు ప్రజలకు రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో సోమవారం మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శులు డాక్టర్ సురేంద్ర, శ్రీనివాసరావు, బాలాజీ, కౌన్సిలర్ అంజలి రమేష్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమేష్ రెడ్డి పొజిషన్ సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పేదల ప్రభుత్వం,బడుగు బలహీన వర్గాల ప్రభుత్వం ఎన్డీఏ ప్రభుత్వమని మరోసారి నిరూపించడం జరిగిందన్నారు. ప్రజల కోసం ఉగాది, రంజాన్ పండుగలకు ముందే 11, 12వ వార్డు ప్రజలకు ఉచిత పొజిషన్ సర్టిఫికెట్ కానుకలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎన్నో ఏళ్లుగా ఇల్లు ఉండి సరైన ఆధారాలు లేక వార్డు ప్రజలు అనేక సతమతపడుతూ ఇబ్బందిగా గురవుతున్న తరుణంలో ఆ సమస్యలను పరిష్కరించి ఉచితంగా పొజిషన్ సర్టిఫికెట్ అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత అసెంబ్లీ కన్వీనర్, పూలకుంట సర్పంచ్ మంజునాథ్, 12వ వార్డు కౌన్సిలర్ రహమత్ బీ, తెలుగు మహిళ అసెంబ్లీ కార్యదర్శి అరుణమ్మ, దస్తగిరి, గంగరత్న, బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి రవి, శ్రీనివాస్, సునీల్, గజేంద్ర, సీనియర్ నాయకులు డాలేశ్వర్, జనార్ధన్, బసవరాజు, మంజు,ఆర్పీలు నాగలక్ష్మి, అలివేలు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి సత్య కుమార్ హామీతో రిలే నిరాహార దీక్షలు విరమింపజేసిన డాక్టర్ వివేక్ యాదవ్



ప్రజాభూమి ధర్మవరం

దేవాలయాల పరిరక్షణకు స్వతంత్ర హిందూ సనాతన బోర్డు ఏర్పాటు చేయాలని జయక్రిష్ణ ట్రస్టు అధ్యక్షుడు డా.వివేక్ యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ధర్మవరం ఎమ్మార్వో కార్యాలయం వద్ద ఆయన చేపట్టిన రిలే నిరాహార దీక్ష సోమవారంతో 18 రోజులకు చేరుకుంది. వివేక్ యాదవ్ మాట్లాడుతూ.. హిందువుల కు జరుగుతున్న అన్యాయాలను వివరిస్తూ పది డిమాండ్లను మంత్రికి వినతి పత్రం ద్వారా అందజేయడం జరిగిందని తెలిపారు. మా డిమాండ్లను సత్య కుమార్ యాదవ్ పరిశీలించి మొదటి 8 డిమాండ్లను తప్పనిసరిగా పరిష్కరిస్తానని తొందరలో వాటిని అమలుపరుస్తానన్న హామీ ఇచ్చారు. తదుపరి డాక్టర్ వివేక్ కు నిమ్మరసం ఇచ్చి దీక్షను మంత్రి విరమింప చేశారు. మంత్రి మాట్లాడుతూ.. దీక్షను మంత్రి విరమింప చేశారు. మంత్రి మాట్లాడుతూ మీ డిమాండ్లపై చర్చించి తగు చర్యలు చేపట్టడానికి మీ ద్వారా ప్రత్యేక సమావేశాన్ని నిర్వహిస్తామని యావన్మంది హిందువు బంధువులను కలిసి సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేస్తానని వారు మరోసారి భరోసా ఇస్తూ హామీ ఇచ్చారు. తదుపరి డాక్టర్ వివేక్ తో పాటు దీక్షలో కూర్చున్న వారందరూ కూడా మంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# మున్సిపల్ పాలకవర్గానికి ఘన సన్మానం



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పురపాలక సంఘ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ దంపతులతో పాటు ఆ పార్టీ కౌన్సిలర్లకు సోమవారం పట్టణంలోని మిర్చి హోటల్లో బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శులు శ్రీనివాసరావు, డాక్టర్ సురేంద్ర, వీరయ్య, బాలాజీలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పురపాలక సంఘంలో టిడిపి అధికారంలోకి వచ్చి అనతి కాలంలో ఊహించని విధంగా కేంద్ర ప్రభుత్వంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రత్యేక నిధులను తీసుకొని వచ్చి అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందన్నారు. వాటితో పాటు అహుడా నుంచి నిధులను తీసుకొని వచ్చి గుడ్డం కోనేరు ఇతర అభివృద్ధి పనులను చేపట్టామన్నారు. మున్సిపల్ చైర్మన్ కు కౌన్సిలర్లు పూర్తిస్థాయిలో సహకరించడంతోనే అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. వచ్చే ఎన్నికల్లో సైతం ఇదే ఊపుతో పనిచేసి మున్సిపాలిటీలో టిడిపి జెండాను ఎగరవేసి పట్టణాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన పురపాలక సంఘంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. దానికోసం ఇప్పటినుంచి తాజా మాజీ కౌన్సిలర్లతోపాటు వారు ఇన్చార్జిలతో సమన్వయం చేసుకొని వార్డుల్లో పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, మున్సిపల్ మాజీ చైర్మన్ అనిల్ కుమార్, టిడిపి నాయకులు నాగరాజు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# పిజిఆర్ఎస్ సమస్యలను సకాలంలో పరిష్కరించాలి

## అధికారులను ఆదేశించిన కలెక్టర్ నిశాంత్ కుమార్



మదనపల్లె, ప్రజా భూమి ప్రతినిధి,

జిల్లా కలెక్టరేట్ లోని పీజీఆర్ఎస్ కు వచ్చే సమస్యలను సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ నిషాంత్ కువార్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్, ఇంచార్జ్ జేసి మధుసూదన్ రావు, సబ్ కలెక్టర్ చల్లాకళ్యాణి, ఏడి సర్వే భరత్ కుమార్, జి ఎస్ డబ్ల్యూ ఎస్ లక్ష్మీపతి, డ్వామా పిడి వెంకటరత్నం లు అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలను పెండింగ్ ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పిజిఆర్ఎస్ అర్జీలకు సంబంధించి ఉన్నతాధికారులతో సమీక్ష చేస్తున్నారన్నారు. జిల్లా అధికారులు అర్జీలను సకాలంలో పరిష్కరించాలని, ఆయా శాఖల పరిధిలో పిజిఆర్ఎస్ గ్రీవెన్స్ పై ఆడిట్ నిర్వహించాలన్నారు. అర్జీదారులతో నేరుగా మాట్లాడాలని, పెండింగ్ ఆడిట్ పూర్తి చేయాలన్నారు. జిల్లా అధికారులు వారి పరిధిలో ఎలాంటి పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు అర్జీలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. డివిజన్, నియోజకవర్గ, మండల స్థాయి ప్రత్యేక అధికారులు వారికి కేటాయించినమండలాలను, గ్రామాలను పర్యటించి అక్కడి సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాలని తెలిపారు. జిల్లాలోని ఆయా శాఖల అధికారులు వారికి కేటాయించిన లక్ష్యాలను చేరుకునే విధంగా అధికారులు క్రమశిక్షణతో పని చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా ప్రజల నుండి 346 అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించారు.

**ప్రజల నుండి అందిన కొన్ని విజ్ఞప్తులు**

రామసముద్రం మండలం, నారిగానిపల్లి గ్రామ ప్రజలు మా గ్రామంలో ప్రభుత్వ ఆసుపత్రి ఏర్పాటు చేయాలన్నారు. బి.కొత్తకోట, స్థానిక బజారు వీధిలో కాపురం ఉన్న బి. దినకర్ కుమార్ అనారోగ్యం కారణంగా నడవలేని పరిస్థితిలో ఉన్నందున పెన్షన్ మంజూరు చేయాలని కోరారు. గొల్లపల్లికి చెందిన మనోహర్ నిలిపేసిన వికలత్వ పెన్షన్ ను పునరుద్దరించాలని కోరాడు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా, మండల స్థాయి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాభూమి
జనరల్
మంగళవారం, మార్చి 17, 2026




## తెలుగు జాతి ఆత్మగౌరవ ప్రతీక అమరజీవి పొట్టి శ్రీరాములు గోపు సత్యనారాయణ

మచిలీపట్నం (ప్రజాభూమి రూరల్)

కానూరు పంచాయితీ తెలుగు వారి అస్తిత్వం కోసం, ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు ఆశయాలు చిరస్మరణీయమని కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ కొనియాడారు. మచిలీపట్నం నార్త్ మండలం కానూరు స్వర్ణ గ్రామ సచివాలయంలో జరిగిన పొట్టి శ్రీరాములు 125వ జయంతి వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రం కోసం ఆయన చేసిన పోరాటాన్ని, పడ్డ శ్రమ ను భావితరాలకు వివరించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఆయన త్యాగానికి గుర్తుగా అమరావతిలో స్టాట్యూ ఆఫ్ శాక్రిఫైస్ పేరిట 58 అడుగుల విగ్రహాన్ని ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటు చేయడం ప్రతి తెలుగువాడు గర్వించదగ్గ విషయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పంచా యతీ సెక్రటరీ వరప్రసాద్, చెక్క ఏడుకొండలు, బోలిశెట్టి నాని, కొక్కిలిగడ్డ ప్రభుదాస్, పట్టపు శివన్నారాయణ, గణపబత్తుల నాగపాము, అంగన్వాడీ టీచర్లు, హెల్త్ సెక్రటరీలు, ఆశా వర్కర్లు, బుక్ కీపర్స్ మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మట్టి మాఫియా పై ఉక్కు పాదం మోపిన కోడూరు తహసిల్దార్

అవనిగడ్డ/కోడూరు ప్రజాభూమి ప్రతినిధి





కోడూరు మండలంలో ప్రభుత్వ అనుమతులు లేకుండా మట్టి, ఇసుక, బుసక వగైరా అక్రమ రవాణా చేస్తే వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని....ఇసుక మాఫియా అక్రమ దారులను కోడూరు మండల తాసిల్దార్ సౌజన్య కిరణ్మయి హెచ్చరించారు.శనివారం ఎటువంటి అనుమతులు లేకుండా మట్టి తోలుతున్న వాహనాలను..కోడూరు ఎస్సై చాణిక్య తాసిల్దార్ ఆఫీసుకు తరలించారు.

## పొట్టి శ్రీరాములు ప్రాణ త్యాగం మరువలేనిది

### ఘనంగా నియోజకవర్గ స్థాయి పొట్టి శ్రీరాములు జయంతి




అవనిగడ్డ ప్రజాభూమి ప్రతినిధిఅవనిగడ్డ: మహోన్నత తెలుగు జాతికి ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుకు పొట్టి శ్రీరాములు ప్రాణ త్యాగం మరువలేనిదని వక్తలు పేర్కొన్నారు. సోమవారం రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అమరజీవి పొట్టి శ్రీరా ములు 125వ జయంతి వేడుకలు నియోజక వర్గ స్థాయిలో అవనిగడ్డ రెవిన్యూ హాలులో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధులుగా దివి ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వర రావు, ఘంటసాల ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ, నియోజకవర్గ ప్రత్యేక అధికారి పెనుమూడి సాయిబాబు, ఎంపీపీ తుంగల సుమతీదేవి, సర్పంచ్ గొరుముచ్చు ఉమా విచ్చేసి శ్రీరాములు చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఉమ్మడి మద్రాస్ రాష్ట్రం నుంచి ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం శ్రీరాములు చేసిన ఆమరణ నిరాహార దీక్ష మరువలేనిది అన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓలు మరియాదేవి, ఏ.ఏ.ఆనందకుమారి, హెచ్ఓ నల్లగట్ల రమేష్, మత్స్య శాఖ ఏడీ ప్రతిభ, విశ్రాంత ఉద్యోగుల సంఘ నాయకులు, కూటమి నాయకులు, మండల మహిళా సమాఖ్య, గ్రామైక్య సంఘాల ప్రతినిధులు, వెలుగు అధికారులు, బుక్ కీపర్లు, నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా విశ్రాంత ఉద్యోగులను సత్కరించారు. ముందుగా ఫైర్ స్టేషన్ వద్ద పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.




## వివేకానందుని బోధనలు నేటితరం తెలుసుకోవాలి

**-నియోజకవర్గ యువనాయకులు, గ్రామీణ యువజన వికాస సమితి అధ్యక్షులు మండలి వెంకట్రామ్**

**-గాంధీక్షేత్రంలో వ్యాస రచన పోటీలు**



ప్రజాభూమి ప్రతినిధిఅవనిగడ్డ: యువతకు ఉత్తేజం కలిగించే వివేకానందుని బోధనలు నేటితరానికి తెలియచెప్పటమే తమ సంకల్పం అని నియోజకవర్గ యువనాయకులు, గ్రామీణ యువజన వికాస సమితి అధ్యక్షులు మండలి వెంకట్రామ్ తెలిపారు. సోమవారం అవనిగడ్డ గాంధీ క్షేత్రంలో గ్రామీణ యువజన వికాస సమితి ఆధ్వర్యంలో "స్వామి వివేకానంద జీవితం - సందేశం" అంశంపై వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి, దివిసీమ పునర్నిర్మాత స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు శత జయంతి వేడుకలలో భాగంగా నిర్వహించిన ఈ పోటీలలో నియోజకవర్గంలోని ఆరు మండలాల నుంచి ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు 130మంది పాల్గొన్నారు. విశ్రాంత ఉపాధ్యాయులు గుడిసేవ విష్ణుప్ర సాద్, కూనపరెడ్డి చంద్రశేఖర్, కే.సముద్రాలు, అధ్యాపకురాలు డాక్టర్ ఏ.వీరకుమారి న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు.రేపు శితి కంఠానంద రాక:ఈ సందర్భంగా మంగళ వారం ఉదయం నిర్వహించే సభకు ముఖ్య అతిథిగా నియోజకవర్గ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, ముఖ్య వక్తగా విజయవాడ రామకృష్ణ మిషన్ కార్యదర్శి స్వామి శితి కంఠానంద మహారాజ్ విచ్చేయనున్నట్లు వెంకట్రామ్ తెలిపారు.




## పరిశ్రమల ఏర్పాటుకు పూర్తి సహకారం

జిల్లా కలెక్టర్

మచిలీపట్నం, ప్రజాభూమి

జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు ముందుకు వచ్చి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజి కోరారు.




సోమవారం కలెక్టరేట్లోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక సమావేశపు మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా పరిశ్రమల ఎగుమతుల ప్రోత్సాహక మండలి సమావేశం జరిగింది. సమావేశంలో అజెండా అంశాలు, పెండింగ్ దరఖాస్తుల పురోగతి, సమస్యలు తదితర అంశాలపై చర్చించారు. విశాఖపట్నం పెట్టుబడుల సదస్సులో జిల్లాకు సంబంధించిన అవగాహన ఒప్పందం (ఎంఓయు) చేసుకున్న పారిశ్రామిక వేత్తలతో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పారిశ్రామిక వాడలోని సమస్యలను తక్షణమే పరిష్కరించాలని చెబుతూ సింగిల్ విండో పద్ధతిపై పరిశ్రమల ఏర్పాటుకు తక్షణ అనుమతులు, రాయితీలు కల్పించాలన్నారు. అందుకు సంబంధించిన పెండింగ్ దరఖాస్తులన్నీ పరిష్కరించాలని సూచించారు.పారిశ్రామికవాడలో మౌలిక వసతులకు సంబంధించి కాలుష్య నియంత్రణ మండలి, నీటి వసతి, ఏపీఐఐసీ, విద్యుత్, అగ్నిమాపక తదితర శాఖల వద్దకు వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిశీలించి నిబంధనల ప్రకారం వసతులు కల్పించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అర్హులైన వారికి రుణ సదుపాయం, రాయితీల కల్పనపై ప్రత్యేక దృష్టి పెట్టాలని బ్యాంకు అధికారులకు సూచించారు.సమావేశంలో పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ ఆర్ వెంకట్రావు, ఎల్ డి ఎం రవీంద్రారెడ్డి, అనే అగ్నిమాపక శాఖ అధికారి ఏసురత్నం, విద్యుత్ తదితర శాఖల అధికారులు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు తదితరులు పాల్గొన్నారు. జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి, కృష్ణా, మచిలీపట్నం వారిచే జారీ చేయబడింది.

## ప్రభుత్వ ఆశయం పక్కదారి నిరక్షరాస్యుల పరీక్షల్లో యానిమేటర్ల 'చేతివాటం

ప్రజాభూమి,మచిలీపట్నం రూరల్

రక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్ది, సమాజంలో వారిని చైతన్యవంతులను చేయాలన్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉన్నత ఆశయం మచిలీపట్నం రూరల్ పరిధిలో అభాసుపాలవుతోంది. అట్టడుగు వర్గాలకు చదువు నేర్పించాల్సిన చోట, అధికారుల పర్యవేక్షణ లోపం మరియు క్షేత్రస్థాయి సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా విద్యా పథకం నామమాత్రంగా మారుతోంది. అసలేం జరుగుతోంది?ప్రభుత్వ నిబంధనల ప్రకారం, చదువు రాని గ్రూపు సభ్యులకు అంగన్‌వాడీ టీచర్లు మరియు డ్వాక్రా యానిమేటర్ల (VOA) సమన్వయంతో విద్యాబోధన చేయాలి. అనంతరం అంగన్‌వాడీ టీచర్ల సమక్షంలో వీరికి పరీక్షలు నిర్వహించి, వారి సామర్థ్యాన్ని అంచనా వేయాలి. కానీ మచిలీపట్నం రూరల్ పరిధిలో పరిస్థితి ఇందుకు భిన్నంగా ఉంది. యానిమేటర్లే విద్యార్థులు చదువు రాని మహిళ లకు పరీక్షలు నిర్వహించాల్సింది పోయి, యానిమేటర్లే స్వ యంగా కూర్చుని ఎగ్జామ్ పేపర్లు పూర్తి చేస్తున్నారు.మార్కుల సర్దుబాటు వారే పరీక్షలు రాసి, వారే మార్కులు వేసేసుకుంటూ ప్రభు త్వానికి అన్నీ సవ్యంగా ఉన్నాయని నివేదికలు పంపుతున్నారు. దీనివల్ల నిరక్షరాస్యులకు ఒరిగేదేమీ లేకపోగా, కేవలం



కాగితాల మీద మాత్రమే అక్షరాస్యత శాతం పెరుగుతోంది. సిబ్బంది ఆవేదన"అన్నిటికీ మేమేనా?"ఈ అక్ర మాలపై క్షేత్రస్థాయి సిబ్బందిని వివరణ కోరగా, పై అధికారుల నుంచి తీవ్రమైన ఒత్తిడి ఉందని వారు వాపోతున్నారు."మాకు సంబం ధం లేని పనులకు కూడా మమ్మల్ని వాడుకుంటున్నారు. గృహ సర్వేల నుంచి ప్రతి చిన్న పనికీ మమ్మల్నే పురమాయిస్తున్నారు. టార్గెట్లు పూర్తి చేయాలనే ఒత్తిడితోనే ఇలా చేయాల్సి వస్తోంది" అని కొందరు సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించాలిప్రభుత్వ సొమ్మును వృధా చేస్తూ, పేదల విద్యతో చెలగాటమాడుతున్న ఇలాంటి చర్యలపై ఉన్నతాధికారులు తక్షణమే స్పందించాలని స్థానికులు కోరుతు న్నారు. క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, నిజమైన అక్షరాస్యత కార్యక్రమం అమలయ్యేలా చూడాల ని విజ్ఞప్తి చేస్తున్నారు.

## పొట్టి శ్రీరాములు త్యాగం తెలుగుజాతికి శాశ్వత ప్రేరణ

**బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్, పి. వి. ఫణి కుమార్, టిడిపి నగరాధ్యక్షుడు లోగిశెట్టి స్వామి, తెలుగుదేశం పార్టీ కార్పొరేటర్లు, అన్నం ఆనంద్, దింట కుర్తి సుధాకర్, కోస్తా మురళీకృష్ణ**



మచిలీపట్నం ప్రజాభూమి ప్రతినిధి

సోమవారం అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా జిల్లా కోర్టు సెంటర్ సాయిబాబా గుడి వద్ద గల స్వర్గీయ అమరజీవి పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.పట్టుదలకు, కార్య దక్షతకు మారుపేరు అమరజీవి పొట్టి శ్రీరాములు అని అన్నారు. ఉమ్మడి మద్రాసు లో తెలుగువారికి ఎన్నో అవమానాలు జరిగేవని, వాటిని తాళ లేక పొట్టి శ్రీరాములు ప్రత్యేక రాష్ట్రం కోసం 58 రోజులపాటు ఆమరణ దీక్ష చేశారని గుర్తు చేశారు. పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగ ఫలితమే తెలుగు జాతికి ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందన్నారు. పొట్టి శ్రీరాములు పట్టుదలను మహాత్మా గాంధీ మెచ్చుకొనలేకుండా ఉండలేకపోయేవారన్నారు. తెలుగు జాతి కోసం ప్రత్యేక రాష్ట్రం కావాలంటూ ప్రాణాలు అర్పించిన పొట్టి శ్రీరాములు సేవలు భావితరాలకు తెలియాలన్న ఉద్దేశంతో ఆయన వర్ధంతిని ఆత్మార్పణ దినంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారన్నారు.భవిష్యత్తు తరాలకు స్వర్గీయ పొట్టి శ్రీరాములు జీవిత విశేషాలను తెలియజేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.

## హ్యూమానిటీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా రంజాన్ తోఫా పంపిణీ

మచిలీపట్నం ప్రజాభూమి ప్రతినిధి:



8వ డివిజన్ పరిధిలోని లక్ష్మణరావుపురంలో కఠిన ఉపవాస దీక్షలో ఉన్న నిరుపేద ముస్లిం మహిళలకు రంజాన్ పండుగ సందర్భంగా హ్యూమానిటీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. రంజాన్ పండుగను ఆనందంగా జరుపుకోవడానికి అవసరమైన సేమియా, డ్రై ఫ్రూట్స్, నిత్యావసర సరుకులు వంటి పండుగ సామగ్రిని సంస్థ సభ్యులు సేకరించి, 50 మంది నిరుపేద ముస్లిం మహిళలకు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని హ్యూమానిటీ ఫౌండేషన్ అధ్యక్షురాలు ఇంటి వద్ద నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్టార్ విద్యాసంస్థల డైరెక్టర్ మానవతా జిల్లా విద్యానిధి కన్వీనర్ పి. శ్రీరామ్ పాల్గొన్నారు. విశిష్ట అతిథిగా విశ్రాంత ఎక్సైజ్ డిపార్ట్మెంట్ సి.ఐ. సాయి స్వరూప్ హాజరయ్యారు. అలాగే వార్డ్ టీడీపీ ఇంచార్జ్ ముంతా రవీంద్ర, జనసేన ఇంచార్జ్ కర్రి మహేష్ బాబు, మస్జిద్ మౌజన్ అబ్దుల్ అజీమ్ ఈ కార్యక్ర మంలో పాల్గొని సేవా కార్యక్రమాన్ని అభినందించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ హ్యూమానిటీ ఫౌండేషన్ గత కొన్ని సంవత్సరాలుగా సమాజ సేవలో ముందుండి పేదలు, వృద్ధులు అవసరమైన వారికి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నదని తెలిపారు. మానవతా దృక్పథంతో ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం సమాజానికి ఎంతో ఆదర్శమని పేర్కొన్నారు. పండుగ సమయాల్లో పేద కుటుంబాలను ఆదుకోవడం ద్వారా వారికి ఆనందాన్ని పంచడం ఎంతో గొప్ప సేవ అని అభిప్రాయపడ్డారు.స్టార్ విద్యాసంస్థల డైరెక్టర్ పి. శ్రీరామ్ సంస్థ చేస్తున్న సేవలను అభినందిస్తూ రూ.10,000 విరాళంగా అందజేశారు. భవిష్యత్తులో కూడా హ్యూమానిటీ ఫౌండేషన్ చేపట్టే సేవా కార్యక్రమాలకు తాను ఎల్లప్పుడూ సహకరిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో హ్యూమానిటీ ఫౌండేషన్ అధ్యక్షురాలు షైక్ నూర్జహాన్, కార్యదర్శి అజ్మతున్నిసా, ట్రెజరర్ షైక్ నాగూర్ హుస్సేన్, సభ్యులు విన్నకోట సంధ్య, సయ్యద్ సల్మా, అనిల్ కుమార్, ఎం. సతీష్, సుధ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కృష్ణజిల్లా గ్రంథాలయం లో ఘనంగా అమరజీ పొట్టి శ్రీరాములు జయంతి

మచిలీపట్నం ప్రజాభూమి ప్రతినిధి





కృష్ణాజిల్లా మచిలీపట్నం గ్రంథాలయ సంస్థ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో అమరజీవి పొట్టి శ్రీరాములు వారి 125వ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ముందుగా డిప్యూటీ లైబ్రేరియన్ శ్రీ భీరం వెంకటరమణ జ్యోతి ప్రజ్వలన చేసి పాఠకులతో కలసి నివాళులర్పించడం జరిగిందిఅనంతరం వారు మాట్లాడుతూ అమరజీవి,, ఆంధ్రుల ముద్దుబిడ్డ శ్రీ పొట్టి శ్రీరాములు వారి యొక్క ఆమరణ నిరాహార దీక్ష వల్ల ఆంధ్రప్రదేశ్ ఏర్పడిం దని,,అతని త్యాగాన్ని ప్రతి ఒక్కరు కూడా స్మరించుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ ఇంచార్జ్ ఐ. వి. వి. రామారావు మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు వల్లే ఆంధ్రప్రదేశ్ ఏర్పడిందని ఆయన చేసిన నిరాహార దీక్ష వల్లే ఉమ్మడి మద్రాస్ నుంచి ఆంధ్రప్రదేశ్ ఏర్పడిందని గుర్తు చేశారు రిఫరెన్స్ విద్యార్థిని మాట్లాడుతూ అమరజీవి శ్రీరాములు జీవిత విశేషాలను వారు పడ్డ శ్రమ ఫలితం త్యాగం జీవితంలో మరుపురాని ఘట్టాలని, కన్నీటి పర్యంతం అయ్యారు ఈ కార్యక్రమంలో వీ వి ఎన్ బసవేశ్వర రావు, కార్యాలయ గ్రంథాలయ సిబ్బంది మరియు పాఠకులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభించిన సంయుక్త కలెక్టర్ నవీన్

మచిలీపట్నం ప్రజాభూమి

వేసవి ఎండలు తీవ్రతరం అవుతున్న దృష్ట్యా ప్రజలు చలివేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా సంయుక్త కలెక్టర్ ఎం నవీన్ పేర్కొన్నారు. సోమవారం ఉదయం నగరంలోని కలెక్టర్ వారి కార్యాలయ ప్రాంగణంలో జిల్లా యంత్రాంగం తరపున ఏర్పాటు చేసిన చలివేమంచినీటి చలివేంద్రాన్ని సంయుక్త కలెక్టర్ ప్రారంభించారు.వివిధ రకాల పనుల నిమిత్తం కలెక్టరేట్ కు విచ్చేసే ప్రజలకు వేసవి ఎండ కారణంగా దాహార్తిని తీర్చేందుకు వీలుగా జిల్లా యంత్రాంగం మంచినీటి చలివేంద్రాన్ని ఏర్పాటు చేసింది.సంయుక్త కలెక్టర్ చలివేంద్రంలోని మంచినీటిని స్వయంగా సేవించడంతో పాటు డీసీఎంఎస్ అధ్యక్షులు బండి రామకృష్ణకు కూడా మంచినీరు అందించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ చంద్రశేఖర రావు, కలెక్టరేట్ ఏవో రాధిక, పలువురు కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.




## మీ సమస్య కు చట్ట పరిధిలో విచారణ జరిపి పరిష్కారం అందిస్తాం

**మీకోసం కార్యక్రమంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించిన అడిషనల్ ఎస్పీ**




మచిలీపట్నం ప్రజాభూమి

ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యపై ధైర్యంగా వచ్చి ఫిర్యాదు చేస్తే, వాటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి పరిష్కారం అందించడానికి జిల్లా పోలీస్ శాఖ ఎల్లవేళలా సిద్ధంగా ఉంటుందని, ఈరోజు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ వి.వి.నాయుడు మీకోసం కార్యక్రమంలో ప్రజల వద్ద నుంచి ఫిర్యాదులు స్వీకరిస్తూ అన్నారు. ఈరోజు జిల్లా నలుమూలల నుండి వివిధ సమస్యలపై వచ్చిన ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి, ఫిర్యాదుదారులతో ముఖాముఖి మాట్లాడి వారి సమస్య తీవ్రత ఆధారంగా సంబంధిత అధికారులతో మాట్లాడి ఫిర్యాదులను బదిలీ చేసి పరిష్కారం చూపాల్సిందిగా ఆదేశించారు.ఈరోజు మీకోసం కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులలో.ఉన్న కొంత ఆస్తిని అమ్మి, వచ్చిన మొత్తంలో సొంత మామయ్యా తన వ్యక్తిగత అవసర నిమిత్తం 3,00,000/- కావాలని అడగడంతో, అయినవారే కదా అని ఇచ్చానని, ఇప్పుడు తిరిగి చెల్లించమంటే శారీరక దాడికి పాల్పడుతున్నారని కోడూరు నుండి కమలమ్మ అనే మహిళ ఫిర్యాదు.డిగ్రీ వరకు చదివి ఉద్యోగం రాకపోవడంతో ఖాళీగా ఉంటున్న సమయంలో, ఫోన్ ద్వారా పరిచయమైన ఒక వ్యక్తి మిలటరీలో ఉద్యోగం ఇప్పిస్తామని నమ్మబలికి తన వద్ద నుండి 1,00,000/- రూపాయలు వసూలు చేశాడని, నెలలు గడుస్తున్న ఉద్యోగం గూర్చి కబురు లేకపోవడంతో ఉద్యోగం బుచ్చి అడగడంతో బెదిరింపులకు బాధపడుతున్నాడని న్యాయం చేయమని పెనమలూరు నుండి వెంకట్ అనే వ్యక్తి ఫిర్యాదు.వయసు మళ్లీన స్థితిలో కొడుకు, కోడలు అండగా ఉండి బాగోగులు చూసుకుంటారని అనుకుంటే, అత్యాశకు పోయి కోడలు ఆస్తిని తన పేర రాయాలని, లేకుంటే ఇంటి నుండి మెడ పట్టుకొని గెంటి వేస్తానని ఇబ్బంది పెట్టడమే కాక, కనీసం తినడానికి భోజనం కూడా పెట్టకుండా ఇబ్బంది పెడుతుందని న్యాయం చేయమని మచిలీపట్నం నుండి సూరమ్మ అనే వృద్ధురాలు ఫిర్యాదు చేసింది.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు

**జయంతిని పురస్కరించుకొని పొట్టి శ్రీరాములు చిత్రపటానికి నివాళులర్పించిన పోలీస్ అధికారులు**





మచిలీపట్నం ప్రజాభూమి

అమరజీవి పొట్టి శ్రీరాములు జీవితం నేటి తరానికి ఆదర్శప్రాయం కావాలని ఆయన చేసిన త్యాగాలను ఎల్లప్పుడూ స్మరించుకోవాలని ఈరోజు జిల్లా పోలీసు కార్యాలయంలో అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అడిషనల్ ఎస్పీ వి.వి. నాయుడు, ఏఆర్ అడిషనల్ ఎస్పీ సత్యనారాయణ, ఇతర పోలీసు అధికారులు.ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ చరిత్ర పుటలలో సువర్ణ అక్షరాలతో తన పేరును సుస్థిరం చేసుకున్న పొట్టి శ్రీరాములు త్యాగం తెలుగు ప్రజల గుండెల్లో పదిలము అన్నారు. సమాజం కోసం, జన్మించిన వారిలో పొట్టి శ్రీరాములు అగ్రగణ్యుడు అని అన్నారు. పొట్టి శ్రీరాములు అందరివాడుగా ఉభయ తెలుగు రాష్ట్రాల్లో పేరు సంపాదించిన మహోన్నత వ్యక్తి అని,తెలుగు వారి గుండె చప్పుడు పొట్టి శ్రీరాములు అన్నారుఏఆర్ అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ సత్యాగ్రహం తో ఆంధ్రుల కోసం తన ప్రాణాన్ని త్యాగం చేసిన పొట్టి శ్రీరాములు త్యాగనిరతిని ప్రతి తెలుగు వారు గుర్తు పెట్టుకోవాలని అన్నారు. సమాజం కోసం, ప్రజల కోసం చేసే మంచి చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పి వెంకటేశ్వరరావ, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ సత్య కిషోర్, పరిసర ఇన్స్పెక్టర్లు రవికిరణ్, రవికుమార్, ఇతర పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## బందరు పళ్ళ వర్తక సంఘం ఆధ్వర్యంలో శ్రీ సీత రామ కళ్యాణ వసంత నవరాత్రులు శ్రీకారం

మచిలీపట్నం ప్రజాభూమి

శ్రీసీత రామ కళ్యాణ వసంత నవరాత్రులు పురస్కరించుకోని. బందరు పళ్ళ వర్తక సంఘం వారి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహించే శ్రీ సీత రామ కళ్యాణ వసంత నవరాత్రులు పూజ కార్యక్రమాలను ఆదివారం ఉదయం 11:30 సముహూర్తం తో పూజలు నిర్వహించి పనులను ప్రారంభించారు ఈ సందర్బంగా నిర్వాహకులు మాట్లాడుతు ప్రతి ఏట జరిగే శ్రీ సీత రామ కళ్యాణ వసంత నవరాత్రులు కృష్ణ జిల్లా బందరు కోనేరు సెంటర్ లో బందరు పళ్ళ వర్తక సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతు వస్తుంది అలాగే ఈ సంవత్సరం కూడా ఆ శ్రీరాముని కృపా తో జయప్రదం గా జరగాలని కోరుకుంటున్నాము అని తెలిపారుఈ కార్యక్రమం లో అధ్యక్షులు బాసా వాసు. ప్రధాన కార్యదర్శి. బసవయ్య. ఉపాధ్యక్షులు. దాసరి దుర్గ. ఎస్. కె. ముస్తఫా. ట్రెజరర్. ఎస్. మల్లి. కార్యవర్గ సభ్యులు. వ్యాపారస్తులు. మరియు పుర. ప్రముఖులు. తదితరులు పాల్గొన్నారు.



Printed by Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at and published at DOOR NO. 19-4-378, S T V NAGAR, NEAR OLD TVS SHOW ROOM, OPPOSITE TIRUPATHI (URBAN) editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .PRGINo. "APTEL/25/A2316,Phone No. Cell : 9502116677

## పొట్టి శ్రీరాములు ఆత్మ త్యాగం వెలకట్టలేనిది : పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

ప్రజాభూమి - బుట్టాయగూడెం

రాష్ట్రం కోసం పొట్టి శ్రీరాములు చేసిన ఆత్మ త్యాగం వెలకట్ట లేనిదని, రాష్ట్ర ప్రజలకు ఆయన చిరస్మరణీయుడని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు. కె.ఆర్.పురం ఐటీడీఏలో సోమవారం పొట్టి శ్రీరాములు125వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పోలవరం శాసనసభ్యుడు చిర్రి బాలరాజు హాజరై, పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు



తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన మహనీయుడని తెలిపారు. ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటుకోసం ఆయన చేసిన నిరాహార దీక్ష దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని అన్నారు. సమాజంలో న్యాయం, సమానత్వం, ప్రజల హక్కుల కోసం ఆయన చేసిన త్యాగం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరిస్తూ సమాజ అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఐటీడీఏ పీవో రాముల నాయక్, జనసేన పార్టీమండల అధ్యక్షుడు మెట్ట బుచ్చిరాజు, బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా నాయకురాలు బొరగం వెంకటలక్ష్మి, గ్రీనరీ అండ్ బ్యూటీఫికేషన్ డైరెక్టర్ పాదం కృష్ణ, ఏఎంసీ వైస్ చైర్మన్ కొండేపాటి రామకృష్ణ, ఐటీడీఏ సిబ్బంది, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## పట్టాదారు పాస్‌పుస్తకాలకు డబ్బులు ఇవ్వొద్దు: మంత్రి పార్థసారథి



ప్రజాభూమి ప్రతినిధి - నూజివీడు:

రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి భూమి పట్టాల పంపిణీపై కొంతమంది డబ్బులు వసూలు చేస్తున్నారన్న వార్తలను తీవ్రంగా ఖండించారు. ముసునూరు మండలంలో భూమి పట్టాలకు సంబంధించి కొందరు డబ్బులు తీసుకుంటున్నారన్న సమాచారం తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. భూమి పట్టాలు ప్రభుత్వ విధానాల ప్రకారం అర్హులైన పేదలకు పూర్తిగా ఉచితంగా అందజేస్తున్నామని స్పష్టం చేశారు. అధికారులు లేదా వారి పేర్లు చెప్పి ఎవరైనా డబ్బులు డిమాండ్ చేస్తే వారిపై కఠిన చట్టపరమైన చర్యలతో పాటు పార్టీ పరమైన చర్యలు కూడా తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే మంత్రి కార్యక్రమాల పేరుతో ప్రజల నుంచి ఎవరూ డబ్బులు వసూలు చేయకూడదని సూచిస్తూ, పేద ప్రజలు బ్రోకర్ల మాటలు నమ్మి డబ్బులు ఇవ్వవద్దని, ఎవరైనా డబ్బులు అడిగితే వెంటనే సంబంధిత అధికారులకు లేదా మంత్రి క్యాంపు కార్యాలయానికి సమాచారం ఇవ్వాలని కోరారు.

# గిరిజన యువతకు నైపుణ్యాభివృద్ధితో ఉపాధి అవకాశాలు

### డ్రైవింగ్ స్కూల్ ప్రారంభించిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

ప్రజాభూమి, బుట్టాయగూడెం.

గిరిజన యువతకు నైపుణ్యాభివృద్ధితో ఉపాధి అవకాశాలను కల్పించడం కూటమి ప్రభుత్వ లక్ష్యంగా పోలవరం శాసన సభ్యులు చిర్రి బాలరాజు తెలిపారు. కోట రామచంద్రపురం సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ, యువత శిక్షణా కేంద్రం ఆధ్వర్యంలో గిరిజన యువతకు నైపుణ్యాభివృద్ధి కల్పించి ఉపాధి అవకాశాలు పెంచే లక్ష్యంతో ఏర్పాటు చేసిన డ్రైవింగ్ స్కూల్‌ను పోలవరం శాసనసభ్యుడు చిర్రి బాలరాజు సోమవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా డ్రైవింగ్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన వాహనాలను పరిశీలించి, శిక్షణ పొందనున్న గిరిజన యువతకు ఎమ్మెల్యే బాలరాజు అవసరమైన సూచనలు చేశారు. గిరిజన ప్రాంతాల్లోని యువతకు సరైన శిక్షణ, మార్గదర్శనం అందితే వారు ఏ రంగంలోనైనా అభివృద్ధి సాధించగలరని అన్నారు. గిరిజన యువత నిరుద్యోగ సమస్యను తగ్గించేందుకు రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ప్రత్యేకంగా నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. యూత్ ట్రైనింగ్ సెంటర్ ద్వారా డ్రైవింగ్ శిక్షణ ఇవ్వడం వల్ల యువతకు భవిష్యత్తులో ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. డ్రైవింగ్ శిక్షణ పూర్తిచేసుకున్న యువత తమకు వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని స్వయం ఉపాధి సాధించాలని ఎమ్మెల్యే సూచించారు. అవసరమైతే వాహనాలు కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం ద్వారా అందుబాటులో ఉన్న పథకాలపై కూడా అధికారులు వారికి అవగాహన కల్పించాలని ఎమ్మెల్యే ఆదేశించారు. గిరిజన యువత ఆర్థికంగా బలపడటమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన అన్నారు. గిరిజన ప్రాంతాల్లో విద్య, ఆరోగ్యం, ఉపాధి రంగాల్లో మరింత అభివృద్ధి సాధించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. యువత తమ ప్రతిభను చాటుకుని సమాజంలో మంచి స్థానం సంపాదించాలని ఆకాంక్షించారు. ఇలాంటి శిక్షణా కార్యక్రమాలు



భవిష్యత్తులో మరింత విస్తరించేందుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పీవో రాముల నాయక్, వైటీసీ మేనేజర్ రాజు, జనసేన మండల అధ్యక్షుడు మెట్ట బుచ్చి రాజు, గ్రీనరీ అండ్ బ్యూటీఫికేషన్ డైరెక్టర్ పాదం కృష్ణ, బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా నాయకురాలు బొరగం వెంకటలక్ష్మి, ఏఎంసీ వైస్ చైర్మన్ రామకృష్ణ, ఆర్టీవో అధికారులు, ఐటీడీఏ అధికారులు, సిబ్బంది, కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు గిరిజన యువత పాల్గొన్నారు.

## పి.అంకంపాలెం అభివృద్ధికి ప్రభుత్వం నిధులు 20 లక్షలు కేటాయింపు



ప్రజాభూమి ప్రతినిధి - జీలుగుమిల్లి

పి అంకంపాలెం గ్రామంలో బరియల్ గ్రౌండ్ వద్ద ఎన్ఆర్ఈజీఎస్ నిధులు 20 లక్షల రూపాయలతో 2షెడ్లు బోరు వేయడం జరుగుతుందని ఎంపీటీసీ నాలి శ్రీను తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక 20 నెలల్లో పి అంకంపాలెం పంచాయతీకి సుమారు కోటి 20 లక్షల రూపాయలు నిధులు ఎంపీ పుట్టా మహేష్ యాదవ్. ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మంజూరు చేశారని తెలిపారు. కూటమి ప్రభుత్వం అంటేనే అభివృద్ధిని ఆయన అన్నారు. గ్రామంలో మౌలిక వసతులు ఏర్పాటుకు మరిన్ని నిధులు తమ గ్రామానికి మంజూరు చేయాలని కోరారు. కూటమి ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధి చెందుతున్నాయని ఆయన తెలిపారు. ప్రజా సంక్షేమ ధ్యేయంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళుతున్నారని ఆయన తెలిపారు. పోలవరం నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తున్న ఎమ్మెల్యే చిర్రి బాలరాజు కి తమ గ్రామం తరపున అభినందనలు తెలియజేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బుద్ధ జగ్గారావు. ఉప సర్పంచ్ పాలగాని నాగరాజు .. మండల బీసీ సెల్ అధ్యక్షుడు తోట బాలు. పి ఆర్ ఏ ఈ రామాంజనేయులు. పంచాయతీ సెక్రటరీ కృష్ణమూర్తి. ఇంజనీరింగ్ అసిస్టెంట్ సురేష్. దగ్గుమిల్లి ఆంజనేయులు. ఏసుబాబు. గ్రామస్తులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్పొరేషన్‌కు రూ.40 లక్షలతో నూతన వాహనాలు ప్రారంభం

ప్రజాభూమి - ఏలూరు

నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్‌తో సుమారు రూ.40 లక్షల వ్యయంతో కొనుగోలు చేసిన నాలుగు నూతన వాహనాలను సోమవారం సాయంత్రం మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు ప్రారంభించారు. మున్సిపల్ కార్యాలయం ఆవరణలో పూజలు నిర్వహించి రిబ్బన్ కట్ చేసి వాహనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య సూచనల మేరకు నగరంలో డ్రైనేజీల్లో మట్టి తొలగింపు కోసం రూ.27 లక్షలతో



జెసిబి, నగర చివర ప్రాంతాలకు మంచినీటి సరఫరా కోసం రూ.3.70 లక్షలతో వాటర్ ట్యాంకర్, పార్కుల నిర్వహణ కోసం రూ.4 లక్షలతో ఆటో, చైన్ జెసిబిని తరలించేందుకు రూ.5 లక్షలతో ట్రాలీ కొనుగోలు చేసినట్లు తెలిపారు. నగరంలో శానిటేషన్ మరియు త్రాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు పేర్కొన్నారు. చెత్తను తడి-పొడి వేరుచేసి మున్సిపల్ సిబ్బందికి ఇవ్వాలని, డ్రైనేజీల్లో చెత్త వేయకుండా పరిశుభ్రత పాటించాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ఏ. భాను ప్రతాప్, అదనపు కమిషనర్ డి. శ్రీనివాసరావు, డిప్యూటీ మేయర్ కర్రీ శ్రీనివాసరావు, కార్పొరేటర్లు మరియు అధికారులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ప్రారంభమైన 'టెన్త్' పరీక్షలు



ప్రజాభూమి - బుట్టాయగూడెం

మండల వ్యాప్తంగా పదో తరగతి పబ్లిక్ పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మండలంలో ఏర్పాటు చేసిన 4 పరీక్షా కేంద్రాల్లో మొదటి రోజు జరిగిన పరీక్షకు సంబంధించి మొత్తం 605 మంది విద్యార్థులు పరీక్ష రాయాల్సి ఉండగా, 584 మంది హాజరయ్యారని, 21 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు ఎంఈఓ తెల్లం బాబురావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షా కేంద్రాల వద్ద విద్యా ర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని బాబురావు పేర్కొన్నారు.

## ఘనంగా అమరజీవి పొట్టి శ్రీరాములు 125 వ జయంతి

ప్రజాభూమి ప్రతినిధి - చింతూరు

తెలుగు ప్రజల కోసం ప్రత్యేక రాష్ట్రాన్ని కాంక్షిస్తూ పొట్టి శ్రీరాములు చేసిన 58 రోజుల అమరణ నిరాహార దీక్షకు నివాళిగా సోమవారం మొహమ్మద్ జమాల్ ఖాన్ టిడిపి మండల అధ్యక్షులు వారి ప్రాంగణంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1952 డిసెంబర్ 15వ తేదీ అర్ధరాత్రి 11 గంటల 22 నిమిషాల సమయంలో 58 రోజుల కఠోర ఉపవాస దీక్ష అనంతరం పొట్టి శ్రీరాములు తుదిశ్వాస విడిచారని అప్పటికి ఆయన శరీరం పూర్తిగా సుస్కించి పోయిందని ఆకలి బాధకు తాళలేక ఆయన ఎన్నోసార్లు ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం నరకం చేసి చూశారని ఆయన త్యాగ ఫలితమే నేడు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం ఏర్పడి సగర్వంగా మనమందరం తల ఎత్తుకొని తిరుగుతున్నామని మద్రాస్ రాష్ట్రంలో కలిసి ఉన్నప్పుడు అనేక రకాల ఇబ్బందులకు గురి అయ్యామని పొట్టి శ్రీరాములు త్యాగ ఫలితమే నేడు ఆంధ్రులుగా గర్విస్తున్నామని ఆయన ఈ సందర్భంగా పొట్టి శ్రీరాములు కొనియాడారు. లక్ష సాధనలో వెనుకంజ వేయకుండా ఆనాటి పాలకులకు ఎదిరించి రాష్ట్రాన్ని సాధించిన ఏకైక వ్యక్తి పొట్టి శ్రీరాములు



ప్రాణాలు సైతం తృణప్రాయంగా ధారపోసారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ టిడిపి అధ్యక్షులు మొహమ్మద్ జహంగీర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యుడు పీ సాల్మన్ రాజు, కట్ట శంకర్, ఎండి రియాజ్, షేక్ షరీఫ్, జ్ఞాన సుందర్ బాబు పాల్గొన్నారు.

## శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో పంచహారతుల సేవ

ప్రజాభూమి ప్రతినిధి - పాలకొల్లు



పాలకొల్లు పట్టణంలో వేం చేసి ఉన్న శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి దేవస్థానము నందు సోమవారం ఏడు మారేడు దళ ములతో ఏడు ప్రదక్షిణ ములలో మాడవీధులలో ప్రదక్షిణాలు చేసిన భక్తుల సంఖ్య సుమారుగా 350 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణాధికారి ముచ్చర్ల శ్రీనివాసరావు, ఆలయ చైర్మన్ మీసాల రామచంద్రరావు, పినిశెట్టి శ్రీనివాస్ ధర్మకర్త, సూపరింటెండెంట్ వాసు ప్రధాన అర్చకులు కిష్టప్ప పాల్గొన్నారు. తదుపరి ఏడు గంటలకు శ్రీ స్వామి వారి ధూప సేవ మరియు ఏడు గంటల 30 నిమిషాలకు శ్రీ స్వామివారి పంచహారతుల సేవ జరిగింది .

## 'నువ్వుంద్రు' కుటుంబ సభ్యులను పరామర్శించిన నాయకులు



ప్రజాభూమి ప్రతినిధి - అమలాపురం

అమలాపురం జానకిపేట వాస్తవ్యులు నవంద్రు రమేష్ తల్లి గారైన ""నవంద్రు సత్యవతి"" ఇటీవల అనారోగ్యంతో మృతి చెందినటు ఇది తెలుసుకున్న కొంతమంది నాయకులు సోమవారం వారి కుటుంబాన్ని పరామర్శించి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ సత్యవతి మృతి వారి కుటుంబానికి తీరనిలోటని ఆమెఆత్మకు శాంతి కలగాలని నాయకులు కుటుంబానికి ఓదార్పు తెలియజేశారు. కలిసిన వారిలో కుడుపూడి భరత్ అమలాపురం మున్సిపల్ కౌన్సిలర్ రమేష్ శాంతిభూషణం బహుజన సమాజ్ పార్టీ అమలాపురం నియోజకవర్గ ఇన్చార్జ్.. పొలమూరి మోహన్ బాబు, జిత్తుకు సత్యనారా యణ కోణాల ప్రకాష్ ముత్తాబత్తుల శ్రీనివాస్ నేరేడుమిల్లి శ్రీనివాస్ జెడిఎస్ రాజు కురాటచంద్రరావు నవ్వుంద్రు లక్ష్మణరావు నవ్వుంద్రు రమేష్ తదితరులు పాల్గొన్నారు,

## పలివెలలో ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి



ప్రజాభూమి ప్రతినిధి - కొత్తపేట

కొత్తపేట మండలం పలివెలలో సోమవారం అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతిని మహాత్మాగాంధీ అధ్యయన సంస్థ, వాసవీ సేవా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి సంస్థల వ్యవస్థాపకులు దుళ్ళ వెంకటేశ్వర్లు, కంకటాల శ్రీ రామమూర్తి తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక ఎంపీపీ పాఠశా లలో వైద్యార్థులకు, పెన్నులు, నోటు పుస్తకాలు, స్వీట్లు అందజేసారు.

## కొత్తపేటలో ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్‌కు ఘన స్వాగతం

ప్రజాభూమి ప్రతినిధి - కొత్తపేట

తెలుగు భాషకు విశేష సేవలందించిన అవనిగడ్డ ఎమ్మెల్యే డాక్టర్ మండలి బుద్ధ ప్రసాద్ కు కొత్తపేటలో ఘన సత్కారం లభించింది. రాజమహేంద్రవరంలోని బొమ్మూరులో ఉన్న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం, విగ్రహ శిల్పి రాజకుమార్ ఉడయార్ ఆహ్వానం మేరకు మండలి బుద్ధ ప్రసాద్ కొత్తపేటలోని



శిల్పశాలను సందర్శించారు. ఈ సందర్భంగా కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆదేశాల మేరకు టిడిపి నాయకులు, శ్రేణులు శిల్పశాలకు చేరుకొని మండలి బుద్ధ ప్రసాద్‌కు పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కొత్తపేట ఏఎంసీ వైస్ చైర్మన్ కంఠంశెట్టి శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ బూసి జయలక్ష్మి భాస్కరరావు, ఉప సర్పంచ్ విల్ల మారుతి ప్రసాద్, రాష్ట్ర గౌడ్ కార్పొరేషన్ డైరెక్టర్ మిద్దె ఆదినారాయణ, టిడిపి నాయకులు చోడపనీడి భాస్కరరావు, ముద్రగడ సుబ్బారావు, శీలం సూర్యచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మైనింగ్ ఆరోపణలు



ప్రజాభూమి ప్రతినిధి - ఆగిరిపల్లి

ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలంలోని చొప్పరిమెట్ల రెవెన్యూ పరిధిలో అక్రమ మైనింగ్ జరుగుతోందొన్న ఆరోపణల నేపథ్యంలో వైఎస్ఆర్‌సీపీ నాయకులు సంఘటన స్థలాన్ని సందర్శించారు. దళిత రైతులకు గతంలో ఇచ్చిన అసైన్మెంట్ భూముల్లో మామిడి చెట్లు తొలగించి గ్రావెల్ తవ్వినట్లు రైతు గుడ్డేటి రమేష్ ఆవేదన వ్యక్తం చేశారు. తాను ఆసుపత్రిలో ఉండగా తనకు చెందిన ఎకరం 96 సెంట్ల భూమిలో సుమారు 60 మామిడి మొక్కలను తొలగించి గ్రావెల్ తవ్వినట్లు తెలిపారు. ఈ ఘటనపై సంబంధిత శాఖలు విచారణ చేపట్టి దళిత రైతుకు న్యాయం చేయాలని వై ఎస్ ఆర్ సి పి నాయకులు జిల్లా అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాఘవరపు సురేష్, పామర్తి నరసింహారావు, ఈలప్రోలు సుబ్బయ్య, గుర్రం శ్రీనివాసరావు, వాకా సఖే రావు, ఎన్ భాస్కర్ ప్రసాద్, టి సుజనకుమారి తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాభూమి ప్రతినిధి - ఉప్పలగుప్తం


ఉప్పలగుప్తం మండలంలో టి.చల్లపల్లి సబ్ స్టేషన్ పరిధిలో న్యూ 11 కె వి ఆర్డిఎస్ఎస్ ఫీడర్ అభివృద్ధి పనులు జరుగు తున్నాయి మండలంలోని టి.చల్లపల్లి, గోపవరం, సరిపల్లి, ఎస్.యానం, వాసాలతిప్ప, నక్కరామే శ్వరం, గ్రామాలకు మం గళవారం మధ్యానం 2: గంటల నుండి మధ్యాహ్నం 5: గం టల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడునని విద్యుత్ అం తరాయానికి వినియోగదారులు సహకరించవలసిందిగా అమ లాపురం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె. రాంబాబు ఒక ప్రకటన కోరారు.

# కొత్తపేటలో పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్

### పదో తరగతి పరీక్షలు పారదర్శకంగా నిర్వహించాలి

ప్రజాభూమి ప్రతినిధి - కొత్తపేట

పదో తరగతి పబ్లిక్ పరీక్షలు విద్యార్థుల ఉన్నత చదువులకు, భవిష్యత్తుకు అత్యంత కీలకమైనవని, వీటిని పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలని అంబేద్కర్ కోనసీమ కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం కొత్తపేటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పదో తరగతి పరీక్షా కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పరీక్షల నిర్వహణకు చేసిన ఏర్పాట్లను నిశితంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ



పరీక్షల సమయంలో విద్యార్థులు ఎటువంటి ఒత్తిడికి లోనవకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచించారు. పరీక్షల పట్ల భయం విడిచి ఆత్మవిశ్వాసంతో హాజరుకావాలని కోరారు. ప్రశ్నపత్రం అందిన వెంటనే తొందరపడకుండా మొదటి 15 నిమిషాలు పూర్తిగా చదివి సమాధానాలు రాయాలని సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సెక్షన్ 144 అమలులో ఉంటుందని, సీసీటీవీ కెమెరాల నిఘా కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వేసవి దృష్ట్యా విద్యార్థులకు తాగునీరు, సరిపడా వెలుతురు, ఫ్యాన్లు, ప్రాథమిక వైద్య సదుపాయాలు అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు. నిబంధనల ప్రకారం నిర్ణీత సమయం తర్వాత ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్షా కేంద్రంలోకి అనుమతించబోరని స్పష్టం చేశారు. పరీక్షలకు వెళ్లే ముందు హాల్ టికెట్ మరియు అవసరమైన స్టేషనరీని సరిచూసుకోవాలని సూచించారు. సరైన ఆహారం, తగిన నిద్ర తీసుకోవడం ద్వారా ఏకాగ్రత పెరుగుతుందని విద్యార్థులకు తెలిపారు. పరీక్షలు ప్రశాంతంగా, క్రమబద్ధంగా నిర్వహించేందుకు అధికారులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. సెల్‌ఫోన్లు లేదా ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు పరీక్షా కేంద్రాలకు తీసుకురావద్దని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాంబాబు, ప్రధానోపాధ్యాయురాలు ఉషారాణి పాల్గొన్నారు.

# పోలవరం నిర్వాసితుల సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి

ప్రజాభూమి, ప్రతినిధి - వి.ఆర్.పురం.
మండలంలోని రామవరం, బీసీ కాలనీ గ్రామస్తులు లైన పోలవరం నిర్వాసిత ప్రజలు వారి సమస్యల పై రంపచోడవరం నియోజకవర్గం శాసనసభ్యురాలు మిరియాల శిరీషదేవి నీ కలిసి ఆమే దృష్టికి తీసుకొని వెళ్లారు. మండలంలోని రామవరం గ్రామంలో 104 ఇండ్లు, విఆర్ పురం గ్రామం బీసీ కాలనీలోని 209 ఇండ్లకు, నోటిఫికేషన్ కొరకు గౌరవ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ అభిషేక్ ని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్ ఇటీవల కాలంలో కలిసి మండల సమస్యలపై వినతి పత్రం ఇవ్వడం జరిగింది. తదుపరి వారి నుంచి ఈ సమస్యపై సర్వే నిర్వహించి వారికి న్యాయం చేస్తామని లిఖితపూర్వకంగా లెటర్ ఇవ్వడం జరిగింది. దీనిని శాసనసభ్యురాలు దృష్టికి తీసుకువెళ్లి, కలెక్టర్ తో మాట్లాడించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రామవరం గ్రామస్తులు మరియు బీసీ కాలనీ గ్రామస్తులు పాల్గొన్నారు.



## ఉగాది కానుకగా రైతన్నలకు అన్నదాత సుఖీభవ



ప్రజాభూమి - వి.ఆర్.పురం
ఉగాది కానుకగా అన్నదాత సుఖీభవ పథకం మూడో విడత నిధులను ప్రభుత్వం విడుదల చేసింది. పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ కలిపి, అర్హులైన రైతుల బ్యాంక్ ఖాతాల్లోకి నేరుగా కూటమి ప్రభుత్వం సొమ్ములను జమ చేశారనీ, టీడీపీ మండల అధ్యక్షుడు బొర్రా నరేష్ కుమార్ అన్నారు. మండలంలోని రేఖపల్లి పంచాయతీ ఉమ్మిడివరం గ్రామంలో అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో సోమవారం పాల్గొన్న మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్ రైతులతో మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అన్నదాతలకు అండగా మూడో దప మొత్తం 20000 రూపాయలు అన్నదాతల ఎకౌంట్లో జమ చేసి అన్నదాతకు అండగా నిలిచిన కూటమి ప్రభుత్వం ఇది మన ప్రభుత్వం మంచి ప్రభుత్వమని రైతులకు వివరించారు. పిఎం కిసాన్ కింద మూడు దపాలుగా 6000 రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్నటువంటి అన్నదాత సుఖీభవ పథకం క్రింద 14 వేల రూపాయలు మొత్తం 20 వేల రూపాయలు బడుగు బలహీన వర్గాల రైతులకు ఇచ్చిన ఘనత ఈ కూటమి ప్రభుత్వాన్ని దేనిని ముమ్మాటికి మాది మంచి ప్రభుత్వమేనని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బీరక సూర్య ప్రకాశ్రావు. బిజెపి నాయకులు భాను అగ్రికల్చర్ అధికారులు రైతులు తదితరు పాల్గొన్నారు.

## పరీక్షల్లో మాస్ కాపీయింగ్‌కి పాల్పడితే డిబారే



ప్రజాభూమి - వి.ఆర్.పురం.
పరీక్షలు రాసేటప్పుడు విద్యార్థులు మాస్ కాపీయింగ్‌కి పాల్పడితే డిబార్ అవుతారని, విద్యార్థులు తమ కెరియర్ను పాడు చేసుకోవద్దని, విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలని ఎస్సై సంతోష్ కుమార్ విద్యార్థులకు సూచించారు. సోమవారం ఎస్సై సంతోష్ కుమార్ పరీక్ష రాయటానికి వెళ్లే విద్యార్థులతో ఒక్క నిమిషం జడ్పీ హైస్కూల్ ఆవరణలో మాట్లాడారు. విద్యార్థులు పరీక్ష కేంద్రాల్లోకి ఫోనులు గాని స్లిప్పులు గాని బ్లూటూత్ వంటి ఎలక్ట్రానిక్ పరికరాలు గాని ఎటువంటివి లోనికి తీసుకు రావద్దని ఇన్విజిలేటర్లు వచ్చినప్పుడు ఎవరైనా దొరికితే డిబార్ అవుతారని, అటువంటివి ఎవరైనా తీసుకొని వచ్చి ఉంటే ఇక్కడే పడవేయాలని, పరీక్షల్లో మార్కులు తక్కువ వస్తే సప్లమెంటరీ రాసుకొని పాస్ అవ్వచ్చని విద్యార్థులు ప్రశాంతంగా ప్రతి పరీక్షలు రాయాలని ఆయన సూచించారు.

## విఆర్ పురంలో ప్రశాంతంగా పది పరీక్షలు



ప్రజాభూమి - వి.ఆర్.పురం
మండలంలోని రెండు సెంటర్లలో సోమవారం ప్రారంభమైన పదోవ తరగతి పరీక్షలు మొదటిరోజు ప్రశాంతంగా జరిగాయి. మండల కేంద్రంలోని విఆర్ పురం జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మొత్తం తెలుగు పరీక్షకు 133 మంది విద్యార్థులకు గాను 132 మంది విద్యార్థులు పరీక్షకు హాజరై ఒక విద్యార్థి గైరూహాజరు అయ్యారు. అలాగే సున్నంవారి గూడెం ఆశ్రమ పాఠశాలలో మొత్తం 130 మంది విద్యార్థులకు తెలుగు పరీక్షకు 130 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కావడం జరిగింది. మొత్తం మీద మండలంలోని రెండు పరీక్షా కేంద్రాలలో మొత్తం మీద 263 మంది విద్యార్థులకు గాను 262 మంది హాజరై ఒకరు గైరు హాజరు అయినట్లు ఎంఈఓ లక్ష్మీ నారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. జరిగిన పరీక్షలు అధికారులపర్యవేక్షణలో, పోలీసుబందోబస్తు మధ్యప్రశాంతంగా జరిగాయి.

# రావులపాలెంలో ఘనంగా కాన్షిరాం జయంతి వేడుకలు



ప్రజాభూమి ప్రతినిధి - కొత్తపేట
బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకుడు మాన్యవర్ కాన్షిరాం 92వ జయంతి వేడుకలు రావులపాలెం ఇందిరా కాలనీలోని అంబేద్కర్ పార్క్‌లో ఘనంగా నిర్వహించారు. జోన్--2 పరిధిలోని డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ, కాకినాడ, తూర్పు గోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు జిల్లాల సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ జయంతి కార్యక్రమానికి డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా బహుజన్ సమాజ్ పార్టీ అధ్యక్షులు బి. జాన్ మోసే అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా ఉత్తరప్రదేశ్ నుండి సెంట్రల్ కోఆర్డినేటర్ సురేష్ ఆర్య, రాష్ట్ర అధ్యక్షులు బి. గౌతమ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సురేష్ ఆర్య మాట్లాడుతూ, డా. బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చేందుకు మాన్యవర్ కాన్షిరాం తన జీవితాన్ని అంకితం చేశారని తెలిపారు. అంబేద్కర్ కోరుకున్నట్లు బహుజనులు పాలకులుగా ఎదగాలని ఆయన సంకల్పించారని అన్నారు. ఉత్తరప్రదేశ్‌లో మాయావతిని నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా నిలబెట్టి అంబేద్కర్ ఆశయాలను అమలు చేశారని కొనియాడారు. రాష్ట్ర అధ్యక్షులు బి. గౌతమ్ కుమార్ మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్‌లో కూడా బహుజన్ సమాజ్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. డిప్యూటీ స్పీకర్ స్థానంలో ఉన్న రఘురామకృష్ణంరాజు తన నియోజకవర్గంలో బాబాసాహెబ్ అంబేద్కర్ ఫ్లెక్సీని చింపడం ఆందోళన కలిగించిందని పేర్కొన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అంబేద్కర్ ఆశయాల ప్రకారం అధికారం సాధించే దిశగా ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోఆర్డినేటర్ జి. సంపదరావ్, రాష్ట్ర కార్యదర్శులు జి. చిత్రసేన్, కె. సత్యం, ఇ. అశోక్, ఎం. రత్నరాజు, బి. లక్ష్మణరావు, తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షులు పి. విజయ్, కాకినాడ జిల్లా అధ్యక్షులు ఎం. సుబ్బుబాయ్, పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులు ఇ. ఎలియ రాజు, ఏలూరు జిల్లా అధ్యక్షులు ఎస్. భరత్ పాల్గొన్నారు. అలాగే డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఇంచార్జ్‌లు కుసుమ వెంకటేశ్వరరావు, వాకపల్లి భీమా రావు, ఉపాధ్యక్షులు జిత్తుక సత్యనారాయణ, ప్రధానకార్యదర్శి, ఊడుమూడి ఎం. పీ.టి.సి ప్రియదర్శిని, కార్యదర్శి కోణాల ప్రకాష్, ట్రెజరర్ కాండ్రేగుల గంగరాజు, కొత్తపేట అధ్యక్షులు గుర్రపు కొత్తియ్యతో పాటు వివిధ నియోజకవర్గాల అధ్యక్షులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అన్నదాత సుఖీభవ నిధులపై రైతులతో మాట్లాడిన నాయకులు



ప్రజాభూమి ప్రతినిధి - కొత్తపేట
రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "అన్నదాత సుఖీభవ" కార్యక్రమంలో భాగంగా రైతులకు మంజూరైన మూడో విడత నిధులపై అవగాహన కల్పించే కార్యక్రమం కొత్తపేట గ్రామంలో నిర్వహించారు. కొత్తపేట నియోజకవర్గ శాసనసభ్యులు బండారు సత్యానందరావు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కంఠంశెట్టి శీనివారావు ఆధ్వర్యంలో రైతుల ఇళ్లకు వెళ్లి వారిని కలుసుకుని అన్నదాత సుఖీభవ పథకం కింద మూడో విడతగా రూ.6,000 నిధులు వారి ఖాతాల్లో జమయ్యాయా లేదా అనే విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. పథకం ప్రయోజనాలు రైతులకు పూర్తిగా అందుతున్నాయా అనే దానిపై కూడా వివరాలు సేకరించారు. అలాగే ప్రస్తుతం కోతకు వచ్చిన వరి పంటను రైతులు కోసి సమీప రైతు సేవా కేంద్రాలకు ధాన్యం విక్రయిస్తే, రాష్ట్ర ప్రభుత్వం 48 గంటలలోపే రైతుల బ్యాంకు ఖాతాల్లో నగదు జమ చేసే విధానం అమలు చేస్తున్నట్లు నాయకులు రైతులకు వివరించారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి తీసుకొస్తున్న కొత్త ఆలోచనలు, పథకాల విజయానికి అన్నదాతలు అందరూ సహకరించాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షుడు కంఠంశెట్టి సత్యప్రసాద్, తెలుగుదేశం పార్టీ మండల రైతు అధ్యక్షుడు చోడపనీడు భాస్కరరావు, చిన్నగోడపాలుకు చెందిన రైతు సేవా కేంద్ర సిబ్బంది, పార్టీ కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## ఆత్రేయపురం మండలంలో ఎస్ఎస్‌సి పరీక్షలకు నూరు శాతం హాజరు



ప్రజాభూమి ప్రతినిధి - కొత్తపేట
ఆత్రేయపురం మండలంలో సోమవారం ప్రారంభమైన ఎస్-ఎస్‌సి (10వ తరగతి) పబ్లిక్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగాయి. మొదటి రోజు నిర్వహించిన పరీక్షలకు విద్యార్థులు నూరు శాతం హాజరైనట్లు మండల విద్యాశాఖాధికారులు పి.వి. ప్రసాదరావు, ఏ. సత్యనారాయణ తెలిపారు. మండల పరిధిలోని పరీక్షా కేంద్రాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పరీక్షలు సాఫీగా నిర్వహించామని వారు పేర్కొన్నారు. మొత్తం 609 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని, అందులో 303 మంది బాలురు, 306 మంది బాలికలు ఉన్నారని వివరించారు. పరీక్షా కేంద్రాల్లో అవసరమైన సౌకర్యాలు కల్పించి, విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాయడానికి చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. అధికారులు పరీక్షా కేంద్రాలను పర్యవేక్షిస్తూ పరీక్షల నిర్వహణను సమీక్షించినట్లు వెల్లడించారు. అదేవిధంగా రాబోయే రోజుల్లో కూడా పరీక్షలు సజావుగా జరిగేలా అన్ని ఏర్పాట్లు చేసినట్లు మండల విద్యాశాఖాధికారులు తెలిపారు.

## వాడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఘనంగా అధ్యాయణోత్సవాలు ప్రారంభం



ప్రజాభూమి ప్రతినిధి - కొత్తపేట
వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం లో అధ్యాయణోత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. కోనసీమ తిరుమలగా ప్రసిద్ధి చెందిన ఈ ఆలయంలో భక్తుల నడుమ వైభవంగా ఉత్సవాలు కొనసాగుతున్నాయి. దేవస్థానం ఛైర్మన్ ముదునూరి వెంకటరాజు, కార్యనిర్వహణాధికారి, డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు ఆధ్వర్యంలో ఉదయం ఆలయంలో తీర్థ బిందె నదీ జలాల సేకరణ కార్యక్రమంతో ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి సహితంగా లక్ష్మీ హోమం నిర్వహించారు. నిత్య సేవా కాలంలో వైష్ణవ స్వాములు దివ్యప్రబంధ పారాయణం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సాయంత్రం స్వామివారి గ్రామోత్సవం సందర్భంగా పల్లకీ సేవను ఘనంగా నిర్వహించారు. ఆలయ మాడవీధుల్లో స్వామివారి ఊరేగింపు భక్తులను ఆకట్టుకుంది. అధ్యాయణోత్సవాల రెండో రోజు సోమవారం కూడా ఆలయంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు వైభవంగా కొనసాగాయి. నిత్యసేవా కాలంలో వైష్ణవ స్వాములు దివ్యప్రబంధ పారాయణం నిర్వహించగా, వేద పండితులు వేద పారాయణం చేశారు. అనంతరం సాయంత్రం స్వామివారి పల్లకీ సేవతో పాటు గరుడ వాహన సేవను మాడవీధుల్లో కన్నుల పండువగా నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో స్థానిక భక్తులు, పరిసర ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి దర్శనం చేసుకున్నారు. ఆలయ పరిసరాలు భక్తుల రద్దీతో కళకళలాడాయి.

# తొలిరోజు పది పరీక్షలు ప్రశాంతం

- ముగ్గురు గైర్హాజరు 573 మంది హాజరు
- పరీక్షా కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు



ప్రజాభూమి ప్రతినిధి - కాజులూరు
విద్యార్థి దశలో కీలకమైన పదవ తరగతి పరీక్షలు కాజులూరు మండలంలో సోమవారం తొలిరోజు ప్రశాంతంగా ప్రారంభ మయ్యాయి.పదవ తరగతి పబ్లిక్ పరీక్షలో భాగంగా తొలి రోజు తెలుగు పరీక్ష జరిగింది.కాజులూరు మండల పరిధిలో 576 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉంది. కాగా ముగ్గురు గైర్హాజరై 573 మంది హాజరైనట్లు మండలం విద్యా శాఖ అధికారి డేవిడ్ తెలిపారు. కుయ్యేరు సెంటర్ నందు 138 కి నూరుశాతం హాజరు కాగా కాజులూరు సెంటర్ నందు 267 మందికి ఒకరు, గొల్లపాలెం సెంటర్ నందు 171 మంది విద్యార్థులకు ఇద్దరు గైర్హాజరు కావడంతో 169 మంది విద్యార్థులు హాజరయ్యారని ఎంఈవో డేవిడ్ తెలిపారు. ముందుగా గొల్లపాలెం పోలీస్ స్టేషన్ లో భద్రపరిచిన ప్రశ్న పత్రాలను ఎస్ హెచ్ ఓ సమక్షంలో ఆయా కేంద్రాలకు తరలించారు. అరగంట ముందే విద్యార్థులు పరీక్షా కేంద్రాల వద్దకు చేరుకున్నారు.మండలపరిదిలో గొల్లపాలెం , కాజులూరు, కుయ్యేరు ముడు సెంటర్లు ఏర్పాటు చేశారు.ఆయా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించడంతోపాటు విద్యార్థులకు అవసరమైన మంచినీరు వసతిని ఏర్పాటు చేశారు.

**గొల్లపాలెం సెంటర్ కు స్పెషల్ స్క్వాడ్.**
రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న పదవ తరగతి పరీక్షా కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రత తో పాటు 144 సెక్షన్ అమల్లో ఉంది. ఇది ఇలా ఉండగా కాజులూరు మండలంలో గొల్లపాలెం సెంటర్కు తొలిరోజే జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు భద్రతతో పాటు నిఘాలో భాగంగా స్పెషల్ స్క్వాడ్ రావడంతో పరీక్షా కేంద్రం వద్ద కొంతసేపు ఏం జరగనుందో అని టెన్షన్ ...టెన్షన్... వాతావరణం నెలకొంది. ఏది ఏమైనా కాజులూరు మండలంలో తొలిరోజు తెలుగు పరీక్ష ఆయా సెంటర్లో ప్రశాంతంగా ముగిసింది.

## విద్యా బాలా మందిర్‌లో పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా నివాళులు



ప్రజాభూమి ప్రతినిధి - కొత్తపేట
డాక్టర్.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం విద్యా బాల మందిర్ హైస్కూలులో అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా సోమవారం ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ రామోజు అనురాధ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఆమె మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన మహానుభావుడు పొట్టి శ్రీరాములు అని అన్నారు. మద్రాసులో తెలుగు ప్రజలకు జరుగుతున్న అన్యాయాన్ని సహించలేక ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం 58 రోజుల పాటు ఆమరణ నిరాహార దీక్ష చేసి 1952 డిసెంబర్ 15న అమరుడైనట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నూకపేయి శివరత్నం, ఉపాధ్యాయులు సుధాకర్, శ్రీనివాస్ తదితరులు, విద్యార్థులు పాల్గొని పొట్టి శ్రీరాములు గారికి నివాళులు అర్పించారు.

# ప్రేమ పేరుతో వంచన.. మనస్థాపంతో యువతి ఆత్మహత్య యత్నం





ప్రజాభూమి ప్రతినిధి - రామచంద్రపురం
ప్రేమ పేరుతో వంచనకు గురైన నియోజకవర్గానికి చెందిన ఒక యువతి మనస్థాపం చెంది పురుగులు సేవించి రామచంద్రపురం ఏరియాలో ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది.దీంతో విషయం తెలిసిన పలువురు నేతలు యువతిని ఆసుపత్రిలో పరామర్శించి ఆకుటుంబానికి న్యాయం చేస్తామని హామి ఇచ్చారు.రామచంద్రపుం నియోజకవర్గం కే గంగవరం ఎస్సీ కాలనీకి చెందిన కొల్లు గాయత్రిని అదే గ్రామానికి చెందిన గెద్దాడ శేష్ కుమార్ ప్రేమ పేనరుతో వంచించి మోసం చేసినందుకు మనస్థాపంతో పురుగుల మందు తాగడంతో గాయత్రి అపస్మారక స్థితిలోకి చేరుకోవడంతో రామచంద్రపురం ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రి సిబ్బంది, సూపర్డెంట్ డాక్టర్ ప్రవీణ్ కుమార్ స్పందించి సకాలంలో వైద్యం అందించడంతో ప్రాణాపాయం నుండి గాయత్రి బయటపడి కోలుకుంటుంది.విషయం తెలిసిన రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ స్పందించి విజయవాడ నుండి ఫోన్లో ఆసుపత్రికి సిబ్బందితో మాట్లాడి సకాలంలో వైద్య సహాయం అందించే విధంగా చేయడంతో పాటుగా కొల్లు గాయత్రి, తల్లితండ్రులతో మాట్లాడి నేరస్తుడు ఎంతటి వారైనా సహించేది లేదని మీకు న్యాయం జరిగే వరకు మీ వెంటే ఉంటానని ప్రభుత్వం మీకు అండగా ఉంటుందని తెలియజేసి వారి తండ్రి అయిన సత్యం ఫౌండేషన్ అధినేత వాసంశెట్టి సత్యం ని రామచంద్రపురం ఏరియా ఆసుపత్రికి తక్షణమే పంపించి గాయత్రితోను వారి యొక్క కుటుంబ సభ్యులతోనూ మాట్లాడించారు. దీంతో సత్యం కూడా అవసరమైతే మెరుగైన వైద్యం కొరకు కార్పొరేట్ ఆసుపత్రికి తరలిస్తే దానికి అయ్యే ఖర్చు మొత్తం వాసంశెట్టి ఫౌండేషన్ భరిస్తుందని మీరు కంగారు పడవద్దని న్యాయం జరిగే వరకు మీకు మా సపోర్ట్ ఉంటుందని హామి ఇచ్చారు జనసేన పార్టీ ఇంచార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్ కూడా ఏరియా ఆసుపత్రికి విచ్చేసి కొల్లు గాయత్రిని పరామర్శించి అమ్మాయిని మోసగించిన గెద్దాడ శేషు కుమార్ కు శిక్ష పడే వరకు తమ సపోర్ట్ ఉంటుందని తెలియజేయడం తెలిపారు. ఇప్పటికే ఈ కేసును డిఎస్పీ ఆధ్వర్యంలో దర్యాప్తు చేస్తున్నారు. రెండురోజుల్లో కేసుకు సంబంధించిన నిందిందితులను అరెస్టు చేయనున్నట్లు కే .గంగవరం ఎస్సై సోమేంద్ర పేర్కొన్నారు.ఏరియా ఆసుపత్రికి వచ్చి గాయత్రికి మనో ధైర్యం చెప్పి వెళ్లారు,ఈ కార్యక్రమంలో దళిత నాయకులు ప్రజాసేన అధ్యక్షుడు కాటే సుబ్రహ్మణ్యం, కే గంగవరం మండల జనసేన పార్టీ అధ్యక్షులు చిర్రా రాజ్ కుమార్, తరపట్ల ఆనందరావు, జనసేన పార్టీ నాయకులు గుబ్బల శ్రీను, పైడిమల్ల ఆనంద్, కొల్లు కృష్ణమూర్తి తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

**ఏరియా ఆసుపత్రిలో పలువురు నేతలు పరామర్శ**

## విద్యా బాలా మందిర్‌లో పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా నివాళులు



ప్రజాభూమి ప్రతినిధి - కొత్తపేట
డాక్టర్.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం విద్యా బాల మందిర్ హైస్కూలులో అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా సోమవారం ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ రామోజు అనురాధ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఆమె మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన మహానుభావుడు పొట్టి శ్రీరాములు అని అన్నారు. ప్రధానోపాధ్యాయులు నూకపేయి శివరత్నం, ఉపాధ్యాయులు సుధాకర్, శ్రీనివాస్ తదితరులు, విద్యార్థులు పాల్గొని పొట్టి శ్రీరాములుకి నివాళులు అర్పించారు.

# ప్రజాభూమి



## రైతులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం



**రైతు బాగున్నపుడే రాష్ట్రంలోని ప్రతి ఒక్కరూ బాగుంటారు**

**సంప్రదాయ పంటలతోపాటు లాభాదాయ పంటలపై రైతులు దృష్టి సారించాలి**

**అనకాపల్లి మండలం వెంకుపాలెం గ్రామంలో 'రైతన్నా మీకోసం' కార్యక్రమంలో పాల్గొన్నా మంత్రి కొల్లు రవీంద్ర**

**ప్రజాభూమి ప్రతినిధి,అనకాపల్లి (వెంకుపాలెం )**

రాష్ట్రంలో వ్యవసాయ రంగ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. అనకాపల్లి మండలం వెంకుపాలెం గ్రామం రైతు సేవా కేంద్రం వద్ద సోమవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన'రైతన్న మీకోసం' కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ తో కలిసి మంత్రి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతులకు చేసిన మేలును వివరించడం లక్ష్యంగా గన్నవరంలో 'రైతన్న మీకోసం' కార్యక్రమం ప్రారంభించారు. రాష్ట్రంలో సుమారు 46.83 లక్షల మందికి అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేశాం. తొలి విడతలో రూ.7000 చొప్పున రూ.3174 కోట్లు, రెండో విడతలో రూ.3,135 కోట్లు మూడో విడతలో రూ.6000 చొప్పున రూ.2600 కోట్లు చొప్పున సుమారు రూ.9000 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశామన్నారు. అనకాపల్లి జిల్లాలో రూ.132 కోట్లు జమ చేయడం జరిగిందన్నారు. ఎపుడూ లేని విధంగా రైతు సంక్షేమం కోసం రూ.53 వేల కోట్లతో బడ్జెట్ ప్రవేశపెట్టాం అన్నారు. ప్రస్తుతం పంటల దిగుబడి కోసం రసాయనాల వినియోగం తీవ్రంగా చేస్తున్నారు. ఇది అత్యంత ప్రమాదకరం. రసాయన వినియోగం పెంచితే భవిష్యత్ అగమ్యగోచరం అవుతుంది. పంజాబ్ లో ఏం జరిగిందో ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి. క్యాన్సర్ వ్యాధితో రైతులు ప్రాణాలతో పోరాటం చేస్తున్నారు. ప్రతి రోజు క్యాన్సర్ బాధితులతో ఒక రైలు డిల్లీ వెళ్లాల్సిన దుస్తితి దాపురించింది. అందుకే ప్రకృతి వ్యవసాయానికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోంది. తద్వారా దిగుబడులు పెంచుకునే వెసులుబాటు కల్పిస్తున్నాం. మొన్నటి వరకు వ్యవసాయం అంటే గోదావరి జిల్లాలు మాత్రమే గుర్తొచ్చేవి. కానీ నేడు అనంతపురం హార్టికల్చర్ ద్వారా గోదావరి జిల్లాలకు పోటీగా నిలుస్తోంది. స్ప్రింక్లర్స్, డ్రిప్ ఇరిగేషన్ కు ప్రభుత్వం అందించే ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకోవాలి. 2027 నాటికి పోలవరం పూర్తి చేసే లక్ష్యంతో పని చేస్తున్నాం. లెఫ్ట్ కెనాల్ ద్వారా అనకాపల్లి జిల్లాకు పుష్కలంగా సాగు నీరు అందించే అవకాశం ఉంది. బిల్ గేట్స్ ఏపీ పర్యటనలో వ్యవసాయ అవసరాలకు సాంకేతిక సహకారం అందించేందుకు ముందుకొచ్చారు. పంటలను అమ్ముకోవడం కాకుండా ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు ముందుకు రావాలని మంత్రి కొల్లు రవీంద్ర పిలుపునిచ్చారు.జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ మాట్లాడుతూ వ్యవసాయం, అనుబంద రంగాల శాఖల సిబ్బంది రైతుల ఇళ్లకు వెళ్లి ఆధునిక వ్యవసాయ పద్ధతులతో తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి సాధనతో ' రైతులకు అవగాహన కలిగించడం రైతన్న మీకోసం.' కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. రైతు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తున్నదన్నారు. జిల్లాలో ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్నామన్నారు. మరింత విస్తీర్ణంలో ప్రకృతి సాగుచేసేలా రైతులలో అవగాహన పెంచాలని వ్యవసాయాధికారులు కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో పొలంపిలుస్తోంది, పొలంబడి కార్యక్రమాలు నిర్వహించి సాగులో ఉత్తమ యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కలిగిస్తున్నామన్నారు. రైతులకు ఎరువులు, విత్తనాలు సబ్సిడీపై అందించడమే కాక 'అన్నదాత సుఖీభవ' పథకం కింద రెండు విడతలలో 2,42,536 మంది రైతులకు 134.27 కోట్ల రూపాయలు ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం అందించిందన్నారు. సాగులో యాంత్రీకరణను ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నదని, జిల్లాలో 60 డ్రోన్లను రైతులకు అందించడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సూచించిన నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, వ్యవసాయంలో సాంకేతికత, ఆహార శుద్ధి, ప్రభుత్వ మద్దతు. పాడి రైతులకు అండ వంటి పంచ సూత్రాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల సంక్షేమానికి తీసుకుంటున్న చర్యలు, వాటిని ప్రతీ రైతు వినియోగించుకునే విధానాలపై రైతుల ఇంటివద్దకు వెళ్లి ప్రతీ రైతుకు వ్యవసాయ, అనుబంధాల రంగాల సిబ్బంది 15 రోజులపాటు తెలియజేశారన్నారు. ఈ కార్యక్రమంలో పంచ సూత్రాలైన నీటి భద్రత, డిమాండ్ ఆదారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెస్సింగ్, ప్రభుత్వం నుంచి పూర్తి మద్దతు గురించి అవగాహన కల్పించడం జరుగుతుందని, కావున రైతు సోదరులు ఈ కార్యక్రమము ను సద్వినియోగం చేసుకోవాలనిఈ కార్యక్రమం లో జిల్లా వ్యవసాయ అధికారి ఆశా దేవి, వివిధ రాష్ట్ర కార్పొరేషన్ల చైర్మన్లు బత్తుల తాతీయ్య బాబు, పీలా గోవిందా సత్యన్నారాయణ, మళ్ల సురేంద్ర బాబు డి సి ఎం ఎస్ చైర్మన్ కోట్ని బాలాజీ, మాజీ ఎమ్మెల్సీ బుద్ధా నాగ జగదీష్, వ్యవసాయం, అనుబంధ రంగాల శాఖల అధికారులు, సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 17 నుండి ఏప్రిల్ 17 వరకు శ్రీ నూకంబిక అమ్మవారి వార్షిక జాతర మహోత్సవాలు

**సామాన్య భక్తులతో పాటు వీఐపీ, వీవీఐపీల దర్శనాలకై ఏర్పాట్లు పూర్తి**

**లి స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణలి**

**ప్రజాభూమి ప్రతినిధి,అనకాపల్లి**



శ్రీ నూకంబిక అమ్మవారి వార్షిక జాతర మహోత్సవాలు మార్చి 17 నుండి ఏప్రిల్ 17 వరకు జరగనున్నందున పటిష్టమైనఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ తెలిపారు. రాష్ట్ర పండగ గుర్తింపు పొందిన గవరపాలెంలో వెలసిన ఉత్తరాంధ్ర ఇలవేల్పు నూకంబిక అమ్మవారి వార్షిక జాతర మహోత్సవాల ఏర్పాట్లను గురించి సోమవారం ఉదయం ఆలయ ప్రాంగణంలో దేవస్థానం చైర్మన్ పీలా నాగ శ్రీను (గొల్ల బాబు), ఆలయ కార్య నిర్వహణ అధికారి యాళ్ల శ్రీధర్ తో కలసి వివిధ జిల్లా అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ శ్రీ నూకాంబిక అమ్మవారి జాతర, కొత్త అమావాస్య, ఉగాది మహోత్సవాలకు భారీ స్థాయిలో ఏర్పాట్లు పూర్తి చేసామని తెలియజేశారు. సామాన్య భక్తులతో పాటు వీఐపీ, వీవీఐపీల దర్శనాలకై ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. క్యూలైన్ల ఏర్పాట్లు, చలవ పందిళ్లు ఏర్పాటు చేశామన్నారు. ఈ ఏడాది అధిక ఉష్ణోగ్రతలు దృష్టి ఉంచుకొని క్యూలైన్ లో ఉండే భక్తులకు త్రాగునీరు, మజ్జిగ ప్యాకెట్లు, చిన్నపిల్లలకు పాలు సరఫరా చేయడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. పోలీసు బందోబస్తు ఏర్పాటు, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు వాహనాలకు పార్కింగ్ సదుపాయం, భక్తులకు అసౌకర్యం కలగకుండా సరిపడా క్యూలైన్లు, మంచినీటి సదుపాయం, వైద్య శిబిరాలు ఏర్పాటు, నిరంతర విద్యుత్ సరఫరా, పారిశుధ్య చర్యలు తదితర అంశాలపై అధికారులతో సమీక్షించామని తెలిపారు.దేవస్థానం చైర్మన్ పీలా నాగ శ్రీను (గొల్ల బాబు) మాట్లాడుతూ ఈనెల 17, నుండి వచ్చేనెల 17 వరకు నెల రోజుల పాటు అమ్మవారి ఉత్సవాలు ఘనంగా జరుగుతాయని, జాతర, కొత్త అమావాస్య కు ఆలయానికి వచ్చే భక్తులకు ఇటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు పూర్తి చేస్తామని తెలియజేశారు.ఈ ఏడాది భారీ విద్యుత్ అలంకరణ, స్టేజ్ ప్రోగ్రామ్, వేష వేషాలు తదితర కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేశామని అన్నారు. ఎటువంటి సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ భారీ బందోబస్తు ఏర్పాటు చేశారని, అదే విధంగా మెడికల్, ఫైర్, జీవీఎంసీ, విద్యుత్ శాఖ అధికారులు కూడా అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారని అని తెలియజేశారు.నూకాంబిక అమ్మవారి జాతర సందర్భంగా ఆర్టీసీ అనకాపల్లి డిపో ద్వారా రద్దీకి అనుగుణంగా బస్సులు నడుపుతున్నట్లుగా తెలియజేశారు విశాఖపట్నం నుండి 5 బస్సులు, చోడవరం/మాడుగుల నుండి 3 బస్సులు, సబ్బవరం/విజయనగరం నుండి- 3, నర్సీపట్నం నుండి- 2, పాయకరావుపేట నుండి - 2, దేవరపల్లి నుండి- 1, అచ్యుతాపురం నుండి - 2 ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లుగా తెలియజేశారు. ఈ సమావేశంలో ఎండోమెంట్ డిప్యూటీ కమిషనర్ ఎన్ సుజాత, ఆలయ ఈవో శ్రీధర్, పోలీస్, జీవీఎంసీ, ఫైర్ సర్వీస్, విద్యుత్ శాఖ, డిఎం అండ్ హెచ్ ఓ, విభాగాల జిల్లా స్థాయి అధికారులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ద్రాక్షారామంలో బిజేపి శ్రేణులు పశిక్షణ మహాయాన్.



**పలువురు బిజెపి నేతలు హాజరు.**

**రామచంద్రపురం, ప్రజా భూమి ప్రతినిధి.**

రామచంద్రపురం మండలం ద్రాక్షారామ గ్రామంలో రెండవ రోజు మండల బిజెపి అధ్యక్షుడు ఆకేటి శ్రీకృష్ణ అధ్యక్షతన మండల బిజెపి నాయకులు ఆధ్వర్యంలో వాసవీ కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండపం లో పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్ 2026 కార్యక్రమం నిర్వహించారు.ప్రతీ మూడు సంవత్సరములకు ఒక్కసారి జరిగే ఈ ప్రశిక్షణ కార్యక్రమంలో ఏడు కాలాంశాలపై వక్తలు ప్రసంగించి స్థానిక బిజెపి కార్యకర్తలకు నాయకులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బిజెపి జిల్లా అధ్యక్షుడు అడబాల సత్యనారాయణ భరత మాత,బిజెపి వ్యవస్థాపకుల చిత్ర పటాలకు పూలమాల వేసి,జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.జిల్లా కార్యవర్గ సభ్యులు వాడ్రేవు వెంకటరావు ఇంటి వద్ద స్థానిక బిజెపి నాయకులు ఏర్పాటు చేసిన పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించి,కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన భారతీయ జనతా పార్టీ జెండా దిమ్మ పై పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు అనకాపల్లి బిజెపి ఇంచార్జి కర్రి చిట్టిబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి సలాది వీరబాబు, బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చ కార్యదర్శి, హసన్ బాద సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు, జిల్లా ఐటి కన్వీనర్ బి.వి.ఆర్.చౌదరి జిల్లా కార్యవర్గ సభ్యులు వాడ్రేవు వెంకటరావు,హరిబాబు, మండల ప్రధాన కార్యదర్శి పుల్లెల రామమూర్తి, దక్షిణ మూర్తి నియోజక వర్గ మండల బిజెపి అధ్యక్షులు,ఇంచార్జీలు, బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.విచ్చేసిన బిజెపి వక్తలకను, నేతలను కిసాన్ మోర్చ రాష్ట్ర కార్యదర్శి సతీష్ రావు ఘనంగా సత్కరించారు.,ఆర్ ఎస్ ఎస్ నాయకులు బి.వి.బిఎల్. నారాయణ చేతుల మీదుగా బిజెపి నాయకులు పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో లింగంపర్తిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుక..

**ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం**



కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలం లింగంపర్తి గ్రామంలో ప్రత్తిపాడు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ పద్మావతి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకని సోమవారం ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా పౌష్టికాహారం విలువలపై న్యూట్రీషియన్ ఫుడ్ తయారీపై అవగాహన కల్పించారు.ఆహార పదార్థాలు పౌష్టికాహారం తయారు చేయడంలో మహిళలతో పాటు పురుషులుకు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. మహిళలు తో పాటు పురుషులు ఆహార పదార్థాలు తయారీలోపోటీపడ్డారు. న్యూట్రిషన్ ఫుడ్ తయారీలో పురుషులు తమ సత్తా చాటుకున్నారు. విజేతలకు సీడీపిఓ పద్మావతి చేతుల మీదగా బహుమతులు. అందజేశారు.ఈ సందర్భంగా సిడిపిఓ పద్మావతి మాట్లాడుతూ బాల్య వివాహ నిర్మూలన దిశగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని సూచించారు అంగన్వాడీ సెంటర్లో అందించే న్యూట్రీషియన్ పౌష్టికాహారం వల్ల కలిగే ప్రయోజనాలు వివరించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సూర్య కుమారి, పలువురు ప్రముఖులు, అంగన్వాడి టీచర్స్ వర్కర్స్ పలువురు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## టెన్త్ టాపర్లకు జనసేన యువనేత నాగేంద్ర భరోసా.



**మెరిట్ విద్యార్థులకు స్కాలర్ షిప్ ప్రకటన.**

**నాగేంద్ర ప్రకటనతో విద్యార్థుల్లో నూతన ఉత్సాహం.**

**కాజులూరు, ప్రజాభూమి ప్రతినిధి.**

జనసేన యువనేత, డిఎన్ఎఫ్ వ్యవస్థాపకులు బంధనపూడి గ్రామ సర్పంచ్ దేగల తిరుమల సత్యనారాయణ తనయుడు దేగం నాగేంద్ర పదో తరగతి విద్యార్థులకు పరీక్షల జరుగుతున్న తరుణంలో తొలిరోజే ఒక ఆఫర్ ను ప్రకటించారు. ఈ మేరకు సోమవారం కాజులూరు మండలం గొల్లపాలెం సెంటర్ వద్ద ఆయన తణుకువాడ, ఐతపూడి హైస్కూల్ కు చెందిన విద్యార్థిని విద్యార్థులకు ఆరు ఆటోల ద్వారా పరీక్షా కేంద్రాల వద్దకు తీసుకువచ్చి ,ఇళ్ళకుచేర్చే విధంగా రవాణా సౌకర్యాన్ని కల్పించారు.ఇందులోబాగంగా ఆయన సోమవారం హైస్కూల్ వద్ద విద్యార్థులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా తమ డిఎన్ఎఫ్ సంస్థ నుండి మెరిట్ విద్యార్థులకు స్కాలర్షిప్ ను ఇవ్వనున్నట్లు విద్యార్థుల సమక్షంలోనే ప్రకటించారు . దీంతో విద్యార్థుల్లో మరింత నూతన ఉత్సాహం కలిగి పరీక్షలు ధైర్యంతో వ్రాసేందుకు ఉపయోగపడే విధంగా నాగేంద్ర భరోసా కల్పించడాన్ని పలువురు అభినందిస్తున్నారు.దీంతో విద్యార్థులు మరింత ఉత్సాహంతో సోమవారం పరీక్షలకు ఉత్సాహం ఉల్లాసంగా బయలుదేరి వెళ్లారు. విద్యార్థులతోపాటు వారి తల్లిదండ్రులు సైతం పరీక్షా కేంద్రాలకు తరలిరావడం అక్కడ నాగేంద్ర ప్రకటనకు వారు సైతం సంతృప్తిని వ్యక్తం చేసి నాగేంద్ర విద్యార్థుల పట్ల చూపుతున్న సామాజిక సేవకు అభినందనలు తెలియజేశారు. సామాజిక సేవలో నేను సైతం అంటూ ఇప్పటికే పలు విధాలుగా ఆపన్నులను ఆదుకుంటున్న నాగేంద్ర ఈసారి విద్యార్థులను దృష్టిలో పెట్టుకునే యువతను ప్రోత్సహించడాన్ని ముఖ్యంగా నేటితరం విద్యార్థులను ఉత్తేజ పరిచే విధమైన స్కాలర్షిప్ ప్రకటనతో నియోజకవర్గంలో ప్రజల నుండి ప్రశంసలు అందుకుంటున్నారు.

## పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా విద్యాశాఖాధికారి

**మచిలీపట్నం (ప్రజాభూమి) కృష్ణాజిల్లా**




విద్యాశాఖాధికారి (ఐజూా) యు.వి. సుబ్బారావు సోమవారం మచిలీపట్నం పట్టణంలోని పలు పదవ తరగతి పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించారు. పరీక్షల నిర్వహణ తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు.జిల్లా విద్యాశాఖాధికారి మొత్తం 7 ఎస్.ఎస్.సి పరీక్షా కేంద్రాలను సందర్శించారు. వాటిలో సీపీఎం (జూవీ) హైస్కూల్, చిలకలపూడి. నిర్మల హైస్కూల్.హైని హైస్కూల్.శ్రీ బాలాజీ విద్యాలయం.ఎం.ఈ.కె (వీజుఖ) బాలాభాను హైస్కూల్.వీటితో పాటు నిర్మల హైస్కూల్ మరియు శ్రీ బాలాజీ విద్యాలయంలలో నిర్వహిస్తున్న ఓపెన్ స్కూల్ పరీక్షా కేంద్రాలను కూడా ఆయన ప్రత్యేకంగా పరిశీలించారు.సౌకర్యాల పరిశీలన: పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు కల్పిస్తున్న కనీస సౌకర్యాలైన తాగునీరు, వెలుతురు, మరియు కూర్చునే ఏర్పాట్లను ఆయన స్వయంగా తనిఖీ చేశారు.పరీక్షలు అత్యంత పారదర్శకంగా, ఎటువంటి అక్రమాలకు తావులేకుండా నిర్వహించాలని ఇన్విజిలేటర్లకు మరియు కేంద్ర నిర్వాహకులకు ఆదేశాలు జారీ చేశారు.పరీక్షల నిర్వహణలో నిబంధనలు అతిక్రమించకుండా, విద్యార్థులకు ప్రశాంతమైన వాతావరణం కల్పించాలని అధికారులను కోరారు.పరీక్షలు సజావుగా సాగుతున్నాయని, విద్యార్థులు ఎటువంటి ఆందోళన చెందకుండా పరీక్షలు రాయాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

## ప్రాణ ప్రతిష్టకు సిద్ధమవుతున్న ప్రత్తిపాడు నరేంద్ర గిరి....

**కొండపై దాతల సహకారంతో నిర్మాణమవుతున్న తూలగిరి క్షేత్రం...**

**ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు**



ప్రత్తిపాడు నరేంద్ర గిరి కొండపై దాతల సహకారంతో నిర్మాణం పూర్తవుతున్న తూలగిరి క్షేత్రం (శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవాలయం) ఈనెల 25వ తేది బుధవారం ఉదయం 9.45 నిముషాలకు శ్రీ చిన్న జీయర్ స్వామి వారి చేతుల మీదుగా వేదమంత్రాల సాక్షిగా ఆలయం ప్రారంభోత్సవం జరుగుతుందని ఆలయ కమిటీ ఒక ప్రకటనలో సోమవారం తెలిపారు. అదే రోజు మధ్యాహ్నం 11 గంటల నుండి దర్శనార్థం వచ్చిన భక్తులకు భారీ అన్న సమారాధన కార్యక్రమం కూడా నిర్వహిస్తూ ప్రతిష్టను పురస్కరించుకుని ఈ నెల 20 నుండి 27 వరకు జరగనున్న ప్రతిష్టామూర్తుల గ్రామోత్సవం,విశేష పూజలు,అభిషేకాలు,హోమాలు, పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ పేర్కొంది. ఈ సందర్భంగా క్షేత్ర నిర్మాణపు పనులను పర్యవేక్షిస్తున్న ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు,శ్రీ చిన జీయర్ స్వామి వారి బృందం ప్రత్తిపాడు మరియు పరిసర గ్రామాల ప్రజలు ఈ ప్రాణ ప్రతిష్ట మహోత్సవానికి హాజరై రాములోరి కృపకు పాత్రులు అవ్వాలని ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు కోరారు.

## ఘనంగా అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి

**ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం.**



ఏలేశ్వరం నగర పంచాయతీ కార్యాలయం చెంత ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద సోమవారం ఉభయ గోదావరి జిల్లా ఆర్యవైశ్య సంఘం వైస్ ప్రెసిడెంట్ గొల్లపూడి త్రిమూర్తులు,ఏలేశ్వరం మండలం ఆర్యవైశ్య అధ్యక్షుడు సి.హెచ్. సి చైర్మన్ వాగు రాజేష్ ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు 125 జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి సీనియర్ నాయకులు కౌన్సిలర్ అలమండ చలమయ్య, యువ నాయకులు బోదిరెడ్డి గోపి,మూది నారాయణస్వామి హాజరయ్యారు.ముందుగా వారు విగ్రహానికి పాలాభిషేకం చేసి,పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు ఆంధ్ర రాష్ట్రానికి చేసిన సేవలు మరుగులేనివని,58 రోజుల అమర నిరాహార దీక్ష చేసి ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రాన్ని తీసుకొచ్చిన మహోన్నత వ్యక్తి అని,తెలుగుజాతి గర్వించదగ్గ వ్యక్తి అని కొనియాడారు.అలాగే కూటమి ప్రభుత్వం అమరావతిలో పొట్టి శ్రీరాములు 58 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు.పెనుగొండ ఊరు పేరును వాసవి పెనుగొండ గా మార్చిన ఘనత కూటమి ప్రభుత్వానిది అన్నారు. ఈ కార్యక్రమం లో టిడిపి నాయకులు ఎండగుండి నాగబాబు,మామిడి లలిత, రుచి రమేష్,కోణాల వెంకటరమణ,రాయుడు చిన్న, ఆర్యవైశ్యలు వాగు గున్నంరాజు,మట్టే సుబ్బారావు, శరణ్య శ్రీను, ప్రగల్లపాటి పెదబాబు, ఎల్లంపల్లి దత్తుడు, రాతికింద సతీష్,వి. కామేష్,ఏ శ్రీను,ఊర నానాజీ,వాగు బద్రిష్,పి.కామేష్, మణికంఠ,పి. సురేష్,వాగు రమేష్, నరసింహ,బలరాం, వినోద్,హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.


## కార్మిక శాఖ మంత్రి ఇలాకాలో కార్మికుల కష్టాలు

**ఏడు నెలలుగా జీతాలు లేక కార్మికులు ఎదురుచూపులు.**

**పస్తులతో అల్లాడుతున్న కుటుంబాలు**

**గ్రీవెన్స్ లో కాకినాడ కలెక్టర్ కు పిర్యాదు.**

**కాజులూరు, ప్రజాభూమి ప్రతినిధి.**



కాకినాడ జిల్లా కాజులూరు మండలం గొల్లపాలెం గ్రామంలో గల భారీ రక్షిత మంచినీటి పథకంలో పనిచేస్తున్న కార్మికులు ఏడు నెలలుగా జీతాలు లేక కష్టాలతో ఎప్పుడు ఇస్తారాని ఎదురుచూపులు చూస్తున్నారు . దీంతో సహనం కోల్పోయి సోమవారం గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేసి తమకు న్యాయం చేయాలని కోరుతున్నారు.రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ప్రాతినిధ్య వహిస్తున్న రామచంద్రపురం నియోజకవర్గంలో కార్మికులు జీతాలు లేక అలమటించిపోతున్నారు . గొల్లపాలెం ఆర్ డబ్ల్యు ఎస్ స్కీం నందు సుమారు పదిమంది కార్మికులు పనిచేస్తున్నారు .కాజులూరు మండలం లో గొల్లపాలెం ఆర్ డబ్ల్యు ఎస్ స్కీం ద్వారా సుమారు 18 గ్రామాలకు ఇరవై ఒక్క ఆవాసాలకు త్రాగునీరు అందిస్తున్నారు .కార్మికులు అందరికి జీతాలు అందక కన్నీటి పర్యంతం అవుతున్నారు విశాఖపట్నం కు చెందిన ఆశ్రిత కన్స్ట్రక్షన్ కు గత సంవత్సరం జూన్ 10వ తేదీ 2025న టెండర్ ద్వారా సుమారు 60 లక్షల రూపాయలకు టెండర్ దక్కించుకున్నారు. ఈనెల 31వ తేదీతో కాంట్రాక్టు ముగియనుంది కానీ కాంట్రాక్టర్ కార్మికులకు సమయానికి జీతాలు ఇవ్వడం లేదు ఈ విషయంపై ఆర్డబ్ల్యూఎస్ అధికారులకు నాయకులకు పలుమార్లు కార్మికులు తమ గోడు వెళ్ళబుచ్చుకున్నారు అయినప్పటికీ జీతాలు మాత్రం అంద లేదని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పెరిగిన ధరలతో కుటుంబ పోషణ కష్టంగా ఉందని అప్పులు చేసుకుని జీవించవలసి వస్తుందని కార్మికుల వాపోయారు .దీనిపై ఆర్డబ్ల్యూఎస్ వాటర్ ట్యాంకు నందు ఎలక్ట్రీషన్ గా పనిచేస్తున్న ఏడిద సత్య వీర వెంకట నాగేశ్వరరావు( కన్నా) సోమవారం కాకినాడ జిల్లా కలెక్టర్ వకార్యాలయం నందు జరిగే గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా కన్నా మాట్లాడుతూ తాను గత 20 సంవత్సరముల నుండి ఆర్డబ్ల్యూఎస్ వాటర్ ట్యాంక్ వద్ద ఎలక్ట్రీషన్ గా విధులు నిర్వహిస్తున్నారని అన్నారు తను ఐటిఐ ఎలక్ట్రీషన్ గా అప్రెంటీస్ పూర్తి చేసి ఉన్నానన్నారు గతంలో తనకు 17,500 జీతం ఇచ్చేవారని ప్రస్తుతం ఉన్న కాంట్రాక్టర్ తనకు 15000 జీతం ఇస్తున్నాడన్నారు . తనకు ఇచ్చిన 15000 జీతం కాంట్రాక్టర్ ని అడిగినందుకు తిరిగి తీసివేసుకున్నాడని అన్నారు కార్మిక యాక్ట్ ప్రకారంగా తనకు 24 వేల రూపాయలు వేతనం చెల్లించాలని కార్మిక చట్టాలు అమలు జరగడం లేదని ఆయన ఆవేదం వ్యక్తం చేశారు ఇప్పటికైనా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రివర్యులు వాసంశెట్టి సుభాష్ తమ సమస్యను పరిష్కరించి జీతాలు ఇప్పించి తమ కుటుంబాలను పస్తుల బాధ నుండి రక్షించాలని ఆయన ఈసంధర్భంగా కోరారు.

## ఏలేశ్వరం ఎంపీపీ గొల్లపల్లి ఆధ్వర్యంలో పెద్దనాపల్లిలో రైతన్న మీకోసం...

**ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం**



ఏలేశ్వరం మండలం పెద్దనాపల్లి గ్రామంలో మండల పరిషద్ అధ్యక్షుల గొల్లపల్లి నరసింహమూర్తి( బుజ్జి) వారి ఆధ్వర్యంలో సోమవారం రైతన్న మీకోసం వారోత్సవాలు కార్యక్రమం నిర్వహించారు .ఈ కార్యక్రమంలో పెద్దనాపల్లి గ్రామంలో ప్రతి రైతు ఇంటికి ఎం. పి.పి గొల్లపల్లి బుజ్జి తిరుగుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా అమలు చేస్తున్నటువంటి పథకాలు గురించి క్లుప్తంగా వివరించారు.ఈ కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారి ఏ.వి. రాజేష్ మాట్లాడుతూ రైతన్న మీకోసం వారోత్సవాలు యొక్క నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వం నుంచి పూర్తి మద్దతు లాంటి ముఖ్యమైన అంశాలతో కూడినటువంటి కరపత్రాలను పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు సుంకర సత్తిబాబు , ప్రత్తిపాడు ఏఎంసి డైరెక్టర్ శెట్టి చిన్నా , శెట్టి సూరిబాబు, పెద్దనాపల్లి అగ్రికల్చర్ అసిస్టెంట్ కె.సాయి గణేష్, రైతు సోదరులు పాల్గొన్నారు.

## మా సమస్యలను పరిష్కరించండి

**ప్రజాభూమి, ప్రతినిధి, వి.ఆర్.పురం.**



మండలంలోని రామవరం, బీసీ కాలనీ గ్రామస్తులు లైన పోలవరం నిర్వాసిత ప్రజలు వారి సమస్యల పై రంపచోడవరం నియోజకవర్గం శాసనసభ్యురాలు మిరియాల శిరీషదేవి నీ కలిసి ఆమే దృష్టికి తీసుకొని వెళ్లారు. మండలంలోని రామవరం గ్రామంలో 104 ఇండ్లు, విఆర్ పురం గ్రామం బీసీ కాలనీలోని 209 ఇండ్లకు, నోటిఫికేషన్ కొరకు గౌరవ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ అభిషేక్ ని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్ ఇటీవల కాలంలో కలిసి మండల సమస్యలపై వినతి పత్రం ఇవ్వడం జరిగింది. తదుపరి వారి నుంచి ఈ సమస్యపై సర్వే నిర్వహించి వారికి న్యాయం చేస్తామని లిఖితపూర్వకంగా లెటర్ ఇవ్వడం జరిగింది. దీనిని శాసనసభ్యురాలు దృష్టికి తీసుకువెళ్లి, కలెక్టర్ తో మాట్లాడించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రామవరం గ్రామస్తులు మరియు బీసీ కాలనీ గ్రామస్తులు పాల్గొన్నారు.